
వరుసగా 8వ విడత..
జగనన్న తోడు..
చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం..
3,95,000 చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ. 417.94 కోట్ల కొత్త రుణాలు, 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ తో కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడే బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




జగనన్న తోడు..
చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం..
నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు..



epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342, పేజీలు : 12 వెల : 6.50



ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరువ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా వారికి అండగా నిలబడుతూ, వారి ఇంట ముందుగానే పండగ సంతోషాలు వెల్లివిరిసేలా..

వరుసగా 8వ విడత..

# జగనన్న తోడు..

..చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం

పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి రూ.10,000, అంతకు పైగా రుణాలు..! 3,95,000 మంది చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ. 417.94 కోట్ల కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ తో కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడే బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్లమీద వారిని నిలబెడుతూ.. ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 రుణం సున్నా వడ్డీకే అందిస్తూ, రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించినవారికి ఆ రూ.10,000 కు అదనంగా ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం..

నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

నేడు అందిస్తున్న వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ. 13.64 కోట్లతో కలిపి సకాలంలో రుణాలు చెల్లించిన 15.87 లక్షల లబ్ధిదారులకు ఇప్పటివరకు మన ప్రభుత్వం తిరిగి చెల్లించిన వడ్డీ రూ. 88.33 కోట్లు..

సకాలంలో రుణాలు చెల్లించిన మీ తరపున వడ్డీని భరించనున్న జగనన్న ప్రభుత్వం.. లబ్ధిదారులు బ్యాంకులకు కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి ఆరు నెలలకోసారి నేరుగా ఆ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తిరిగి చెల్లిస్తున్న జగనన్న ప్రభుత్వం..






## వీరందరికీ "జగనన్న తోడు.."

- 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్నవారు..
- తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు అమ్ముకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు..
- సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునేవారు..
- గంపలు, బుట్టలతో వస్తువులు అమ్మేవారు.. చేనేత మరియు సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులు..

## చిరువ్యాపారులను ఆదుకోవడంలో దేశానికే ఆదర్శంగా ఏపీ..

- "జగనన్న తోడు" ద్వారా పూర్తి వడ్డీ రాయితీ (7.32% నుండి 15.85% వరకు) కల్పించిన జగనన్న ప్రభుత్వం..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" ద్వారా 58,65,827 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 16,73,576 మందికి "జగనన్న తోడు" ద్వారా వడ్డీ లేని రుణాలు..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద ఇప్పటివరకు చిరు వ్యాపారులకు ఇచ్చిన రుణాలు రూ.10,220.47 కోట్లు అయితే మన రాష్ట్రంలో "జగనన్న తోడు" ద్వారా అందించిన రుణాలే అక్షరాల రూ.3,373.73 కోట్లు..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద చిరు వ్యాపారులకు రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 138.49 కోట్లుగా ఉంటే "జగనన్న తోడు" ద్వారా రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 88.33 కోట్లు..






డా. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు.

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "జగనన్న తోడు" క్రింద లబ్ధిని 11 జనవరి, 2024న ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం న్యూఢిల్లీలోని మాస్ కమ్యూనికేషన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ స్నాతకోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

# ప్రశాంతంగా ఎన్నికల ఏర్పాట్లు

పాటు అంశాలపై సిఇఒ రాజీవ్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమీక్షను నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ బూత్‌లు, ఇతర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేసారు. ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలను వివరించారు.డిసెంబరు 9వరకు వచ్చిన వేర్వేరు దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. డిసెంబరు 9వ తేది తరువాత వచ్చిన 17,976 దరఖాస్తులను కూడా ఒకటి,రెండురోజుల్లో పరిష్కరిస్తామని వివరించారు.మృతి చెందిన ఓటర్లు,నకిలీ ఓట్లును తొలిగించామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 14,48లక్షల ఓటర్ల పేర్లను గుర్తించామన్నారు.అందులో 5,64 లక్షల పేర్లను అనర్హులుగా గుర్తించి తొలిగించామన్నారు.ఫాం-7ను గంపగుత్తగా దాఖలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటునా ్నమన్నారు. కాకినాడ, పర్చూరు, గుంటూరు పశ్చిమ వంటి అసెంబ్లీ సెగ్మెంట్లులో ఫాం-7 దుర్వినియోగంపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు.

ఉరవకొండ, ప్రొద్దుటూరు నియోజకవర్గాల ఈఆర్‌వోలు, పర్చూరు ఏఈఆర్‌వో, ఒక సీఐ, ముగ్గురు ఎస్‌ఐలను సస్పెండ్ చేసామని చెప్పారు. 50మంది బీఎల్‌వోలపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలు ఇచ్చామన్నారు.50మంది బీఎల్‌వోలపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలుఇచ్చామన్నారు.ఎన్నికల సంఘం సూచనలను మేరకు జరుగుతున్న బదిలీలను పర్యవేక్షిస్తున్నట్లు సిఇసికి వివరించారు. అనంతరం ఎన్నికల కోడ్ అమలు సమయం నుంచి ఎన్నికల నిర్వహణ వరకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సిఇసి అధికారులకు పలుసూచనలు చేసారు.



బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో చెక్‌రిపబ్లిక్ ప్రధాని పీటర్ ఫియాలాతో భేటీ అయిన ప్రధాని మోడీ

## 22న అయోధ్య శ్రీరామ ప్రతిష్ఠకు
# 7 వేల మంది ప్రముఖులు

**లక్నో, జనవరి 10:** అయోధ్యలో దివ్యమైన రామ మందిరం జనవరి 22న ప్రారంభోత్సవం జరుగనున్న విషయం తెలిసిందే. ఇక ఈ మహత్తర కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే యుపి సర్కార్‌కీలక నిర్ణయం తీసుకున్నారు. అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగే జనవరి 22న ఉత్తరప్రదేశ్‌లోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఇక ఆ రోజుయుపి వ్యాప్తంగా మద్యం షాప్‌లు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమం దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు జనవరి 22న సెలవు ప్రకటిస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా మద్యం అమ్మకాలు ఉండవని స్పష్టం చేశారు. ఇక జనవరి 22వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ భవనాలను అలంకరించాలని బాణసంచా కాల్చి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇక రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించి సన్నాహాలను సమీక్షించడానికి అయోధ్యలో పర్యటించిన యోగి ఆదిత్యనాథ్ అయోధ్యలో పరిశుభ్రత కోసం కుంభ్‌మోడల్‌ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి 14వ తేదీన అయోధ్యలో పరిశుభ్రత ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు.

అయోధ్య రామమందిరంలో శ్రీరాముడు కొలువుదీరనున్న వేళ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం గురించి అధికారులకు సూచనలు చేశారు. వివిఐపిల విశ్రాంతి స్థలాలను ముందుగానే నిర్ణయించాలని ఈ ఉత్సవాలు సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. జనవరి 22న అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సిఎం యోగి ఆదితయనాథ్ సహా 7 వేల మంది ప్రముఖులు హాజరు కానున్నారు. ఇందులో రాజకీయ నాయకులు, బాలీవుడ్ హీరోహీరోయిన్లు, క్రీడాకారులు, బిజినెస్‌మెన్‌లు ఉన్నారు. ఇప్పటికే వారందరికి ఆహ్వాన పత్రికలు అందాయి.

# ఇది టిడిపి-జనసేన సునామీ

హామీ ఇచ్చారు. జిల్లాలో మూడు సీట్లు మార్చారని, మరో 80 మందిని మారుస్తానని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలు మార్చి తప్పు వాళ్ల మీదకు నెట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. శాసనసభ్యులు తప్పులు చేసేందుకు కారణం జగనేనన్నారు. తప్పులు చేసే నాయకులు నీపక్కనే ఉన్నారని, కాకినాడ, కొత్తపేట, అమలాపురంలో నాయకులు ఎందుకు మార్చడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో అక్రమాల రాజాగా మంత్రి దాడిశెట్టి రాజా పేరుగాంచారన్నారు. చెక్‌పోస్టులు అక్రమ వసూళ్లు, వ్యాపారస్థుల నుండి అడ్డగోలుగా సంపాదనతో గాంధీనగర్లో 132 ఎకరాలు, రౌతులపూడి మండలం ఎస్ఎస్ పట్నంలో 72 ఎకరాలు, వ్యతిరేకంగా వార్తలు రాశారని భావిస్తూ ఆంధ్రజ్యోతి విలేఖరులను అంతమొందించారని, అవినీతి రాజాపై సాక్షాలతో సహా ప్రజల్లో చర్చ జరుగుతుందని ఇవి కనపడటం లేదని ప్రశ్నించారు. జగన్ బినామీగా ద్వారంపూడి పనిచేస్తున్నారన్నారు, స్థాయికి మించి విమర్శించడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో తిన్నదంతా కక్కిస్తానని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతీ కార్యకర్త "రా కదలిరా" అంటూ ముందుకు సాగాలని ఉత్సాహాన్ని నింపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వరుపులు సత్యప్రభ, కందుల దుర్గేష్, వర్మ, యనమల దివ్య, యనమల కృష్ణుడు, ముదునూరి మురళీ కృష్ణంరాజుఏ, వరుపుల తమ్మయ్య బాబు, సుంకర పావని, వనమాడి కొండబాబు, యనమల శివరామకృష్ణ, శివ, అశేష సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# షిండేదే శివసేన

లేమని కూడా స్పష్టంచేసారు. పార్టీ రాజ్యాంగంలో కూడా అధ్యక్షుడుగా ఉద్ధవ్‌థాకరేకు ఏక్‌నాథ్‌షిండేను తొలగించే అధికారాలు లేవని పార్టీరాజ్యాంగప్రతిలో కూడా ఎక్కడా పొందుపరచలేదని అన్నారు. అంతేకాకుండా థాకరే కూడా రాజ్యాంగప్రతిని ఎన్నికల కమిషన్‌కు ఇవ్వలేదన్నారు. గత ఏడాది జూన్‌నుంచి పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ వాటిని డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు. శివసేన వైరి వర్గాలు ఏక్‌నాథ్‌షిండే బిజెపితో కలిసి మహారాష్ట్రలోప్రభుత్వం ఏర్పాటుచేసారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్‌షిండేను గద్దెదించి షిండే పదవిలోకి వచ్చారు. ఎన్నికలకమిషన్‌నుంచి వచ్చిన రాజ్యాంగ ప్రతులను అనుసరించి తన నిర్ణయాలను ప్రకటించినట్లు స్పీకర్ వెల్లడించారు. ఇరువర్గాల వాదనలు సుదీర్ఘంగా విన్న తర్వాత షిండేవర్గమే అసలైన శివసేనగా గుర్తించినట్లు వెల్లడించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 605

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 605 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,19,819కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,82,770మంది కోలుకోగా 3643మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,406కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,73,906కి చేరగా,80,24,444మంది వరకు కోలుకున్నారు. 1,48,571 మంది ప్రాణాలు కోల్పోయారు.

# తాత్కాలిక విరమణ

లింకన్ (ఐఎఫ్‌టీయు ప్రెసిడెంట్) జి ప్రసాద్ (ఏపి సిఐటియు ప్రెసిడెంట్) కె ఉమామహేశ్వర రావు (ఏపి సిఐటియు ప్రధాన కార్యదర్శి) జి రఘురామరిజు (టియన్‌టియుసి రాష్ట్ర ప్రెసిడెంట్) శ్యామ్ (టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి) మధుబాబు (ఏపి యంఈడబ్ల్యూయు రాష్ట్ర ప్రెసిడెంట్)అంజినీయులు తదితరులు పాల్గొన్నారు.

# రహస్య ఒప్పందం

ప్రజలకు వివరిస్తామన్నారు.అంతకు ముందు మాణిక్యం ఠాగూర్,రుద్రరాజు, సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, కేంద్రమాజీ మంత్రులు జెడీ శీలం,పల్లంరాజు,మాజీ ఎంపీ తులసిరెడ్డిలతో కలిసి రాహుల్‌గాంధీ న్యాయ్‌జోడో యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, నగరకాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మాణిక్యం ఠాగూర్ ఎపి కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం లభించింది.

## గగనతలంలో విమానం డోర్ ఊడిన ఘటనలో
# తప్పు మాదేనన్న బోయింగ్

**వాషింగ్టన్, జనవరి 10:** 16వేల అడుగుల ఎత్తులో ఉండగా అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం డోర్ ఊడిన ఘటన తీవ్ర కలకలం సృష్టించిన విషయం విదితమే. దీనిపై వైమానిక రంగ దిగ్గజం బోయింగ్ సంస్థ సిఇఒ డేవ్ చల్హౌన్ స్పందించారు. ఆ ఘటనకు బాధ్యత వహిస్తామని వెల్లడించారు. ఇటీవల అమెరికాలోని పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియోకు బయలుదేరిన అలస్కాకు చెందిన బోయింగ్ విమానం టేకాఫ్ అయిన వెంటనే డోర్ ఊడిపడిపోయింది. దాంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాద సమయంలో విమానంలో 171 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. దీనిపై సిఇఒ సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. 'మన తప్పును అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకునేందుకు పూర్తిస్థాయి పారదర్శకత కోసం నియంత్రణ సంస్థలతో కలిసి పనిచేయనున్నాం' అని వెల్లడించారు.

# రాజకీయాల్లో ఉండను, క్రికెట్‌లో కొనసాగుతాను అంబటి రాయుడు

**విజయవాడ.జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ పిలుపు మేరకు తాను ఆయనను కలిసింది నిజమేనని సామాజిక మాధ్యమాల వేదిక క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు స్పష్టం చేసారు.తన భావజాలం .పవన్ భావ జాలం ఒక్కే విధంగా ఉన్నాయన్నారు. రాజకీయాలతో పని లేకుండా అందరికి సేవ అందాలన్న లక్ష్యమన్నారు.తన భావజలానికి మద్దతు లభించే అవకాశం లేనందున బయటకు వచా ్చనన్నారు.రాజకీయాలు లోతుగా అధ్యయనం చేయాలన్నారు.తాను క్రికెట్‌లో యాక్టివ్ అవుతానన్నారు.అందుకే రాజకీయాల నుంచి బయటకు వచ్చామన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 344833
2nd Prize Rs.7000/- 13359
3rd Prize Rs.3500/-
09588 21608 23914 24574 26544
75866 76553 77082 79115 92981
4th Prize Rs.200/-
0512 3095 3276 3878 5487 5836 6892
7580 7930 9433
5th Prize Rs.100/-
1063 1848 4225 4445 5805 6827 7767
7972 9572 9875
6th Prize Rs.50/-
0072 2140 4123 5423 6593 8329 9444
0305 2190 4304 5441 6660 8535 9479
0360 2329 4311 5537 6706 8599 9483
0484 2473 4356 5673 6709 8640 9510
0537 2620 4534 5695 6782 8725 9521
0566 2767 4625 5762 6899 8753 9532
0726 2996 4628 5779 7060 8870 9577
0975 3119 4674 5940 7165 8953 9728
1056 3254 4760 6006 7264 8987 9985
1066 3341 4782 6103 7282 9079 9986
1255 3476 4858 6258 7290 9237
1298 3669 4967 6297 7882 9255
1593 3796 5074 6475 7921 9268
1911 3839 5175 6552 8124 9336
2039 3928 5185 6582 8201 9398

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 116784
2nd Prize Rs.7000/- 16950
3rd Prize Rs.3500/-
06399 22887 28234 54102 56260
66621 67818 71902 73121 92779
4th Prize Rs.200/-
1075 1699 2228 2810 3587 4391 5025
5191 9488 9832
5th Prize Rs.100/-
2329 2349 2499 2692 4299 5632 6516
7248 8288 9518
6th Prize Rs.50/-
0021 1067 2706 4513 6166 7732 8864
0165 1098 2998 4700 6290 7928 9018
0279 1299 3051 4705 6298 7960 9022
0289 1455 3477 4900 6609 8004 9250
0311 1503 3617 4984 6814 8121 9270
0333 1620 3634 4991 6904 8153 9349
0415 1638 3651 5286 6922 8267 9478
0500 1662 3719 5359 6928 8319 9590
0567 1730 3763 5713 6990 8376 9865
0632 1782 3802 5740 7035 8439 9990
0660 1852 3860 5741 7260 8469
0664 1936 4107 5806 7331 8522
0703 2218 4276 5813 7429 8680
0741 2342 4433 6080 7468 8682
0786 2683 4437 6095 7721 8727

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:10/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 588692
2nd Prize Rs.7000/- 19148
3rd Prize Rs.3500/-
10385 16185 17186 35330 44123
51056 65741 67258 68550 80702
4th Prize Rs.200/-
0487 1687 1740 2268 3404 3869 4671
5736 5779 9828
5th Prize Rs.100/-
1729 1850 2680 2974 3122 4312 4721
6768 9095 9152
6th Prize Rs.50/-
0292 1966 3581 4852 6801 7999 9301
0407 2260 3766 4928 6878 8007 9446
0526 2604 3768 4971 6983 8215 9518
0530 2860 3784 5444 7163 8236 9709
0703 2885 3788 5521 7197 8324 9746
0901 2915 3831 5627 7467 8605 9839
0957 2937 3883 5756 7539 8694 9852
1388 3025 4016 5863 7576 8702 9889
1441 3041 4183 5869 7585 8794 9954
1555 3077 4504 6058 7708 8976 9956
1722 3184 4571 6162 7718 9015
1747 3202 4731 6164 7763 9022
1754 3325 4769 6171 7787 9037
1805 3381 4776 6484 7815 9088
1904 3445 4835 6629 7846 9123

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 483861
2nd Prize Rs.7000/- 59986
3rd Prize Rs.3500/-
09089 28622 32208 44058 48234
51614 57008 60280 61520 68372
4th Prize Rs.200/-
1739 2079 2957 4650 5698 6215 6552
7121 8674 9727
5th Prize Rs.100/-
0235 1800 2327 5266 5881 7324 7418
9455 9501 9973
6th Prize Rs.50/-
0020 1746 3088 4456 5662 6731 8755
0205 1802 3210 4855 5720 6909 9216
0221 1826 3293 4896 5787 7350 9249
0479 1886 3305 5161 5907 7469 9424
0637 1938 3462 5230 5943 7656 9535
0696 1948 3497 5251 6015 7672 9706
0903 2054 3501 5281 6039 7743 9717
1058 2066 3504 5299 6227 7790 9797
1196 2101 3652 5499 6229 7851 9839
1267 2594 3669 5517 6336 8009 9881
1355 2644 3692 5530 6377 8151
1357 2689 3969 5546 6380 8227
1419 2946 4102 5581 6514 8298
1548 3010 4123 5585 6577 8311
1744 3038 4396 5659 6694 8743

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 275835
2nd Prize Rs.7000/- 26464
3rd Prize Rs.3500/-
02106 05152 28822 30809 50570
52388 53789 70161 86661 95374
4th Prize Rs.200/-
0311 1108 1180 1943 4094 5876 6063
7706 7813 8249
5th Prize Rs.100/-
2107 3339 4391 4438 6217 6675 6902
7564 7949 8458
6th Prize Rs.50/-
0013 1626 2449 3667 4644 6311 8821
0081 1706 2591 3851 4778 6346 8984
0309 1720 2609 3920 5005 6366 8994
0548 1756 2788 3953 5129 6500 9055
0880 1964 2892 3959 5192 6884 9169
0963 1994 2909 4010 5224 6969 9178
1049 2022 2935 4019 5330 7310 9400
1065 2086 3031 4148 5349 7889 9448
1067 2124 3037 4163 5408 8079 9883
1091 2220 3084 4255 5480 8340 9970
1120 2221 3113 4336 5500 8342
1363 2296 3274 4420 5823 8370
1536 2362 3424 4454 5850 8426
1566 2370 3518 4471 6064 8562
1569 2446 3650 4504 6300 8579

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 831733
2nd Prize Rs.7000/- 05262
3rd Prize Rs.3500/-
06385 26203 26470 32709 34458
63202 64681 65800 77213 90284
4th Prize Rs.200/-
0052 0167 1253 1362 1878 2372 3472
4800 5779 9151
5th Prize Rs.100/-
0706 2618 3278 4729 5882 6538 7934
7974 8678 9633
6th Prize Rs.50/-
0062 1501 2498 4325 5231 6905 8720
0242 1585 2542 4386 5237 6940 8972
0341 1594 2549 4565 5315 6979 9030
0403 1716 2572 4648 5344 7357 9081
0410 1881 2607 4659 5354 7530 9097
0547 1900 2663 4661 5686 7687 9477
0580 1906 2698 4672 5836 7826 9552
0583 2003 2993 4685 6276 7850 9602
0616 2079 3241 4799 6659 7882 9872
0647 2155 3555 4874 6676 8045 9959
0850 2180 3575 4905 6690 8048
0961 2181 3888 5058 6758 8311
1073 2286 3996 5162 6793 8474
1302 2425 4004 5193 6811 8609
1494 2452 4316 5197 6860 8682

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 619236
2nd Prize Rs.7000/- 57609
3rd Prize Rs.3500/-
00114 00554 09943 14256 52102
55136 56500 71640 74623 95002
4th Prize Rs.200/-
0525 1740 1969 2005 2658 3483 4865
4956 5067 6265
5th Prize Rs.100/-
0330 2458 2559 3647 4473 5311 6176
7699 7726 8709
6th Prize Rs.50/-
0000 1948 3414 5107 6225 7596 9196
0139 2011 3709 5164 6270 7715 9249
0195 2086 3719 5271 6295 7903 9290
0776 2533 3829 5324 6382 8058 9358
0875 2576 3936 5390 6440 8232 9371
1030 2691 4101 5398 6646 8307 9385
1131 2746 4108 5460 6964 8329 9456
1159 2761 4157 5583 6966 8347 9519
1421 2870 4312 5654 7084 8376 9558
1461 2906 4476 5713 7104 8403 9805
1493 2969 4556 5758 7120 8494
1674 3054 4645 5859 7139 8565
1682 3061 4909 6011 7274 8591
1688 3167 4970 6057 7359 8714
1812 3260 5049 6086 7405 9014

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 742680
2nd Prize Rs.7000/- 87735
3rd Prize Rs.3500/-
12779 20096 35709 56537 56963
60332 71880 75818 81544 82799
4th Prize Rs.200/-
0431 3202 4594 4925 5266 6206 6602
7440 8307 8905
5th Prize Rs.100/-
0063 0329 0687 1224 2901 3945 5889
7334 7584 7860
6th Prize Rs.50/-
0174 2051 3383 4741 6045 7310 9128
0365 2070 3567 4823 6132 7348 9184
0527 2490 3617 4835 6239 7496 9240
0646 2513 3777 4936 6264 7557 9300
0651 2562 3844 4950 6508 7678 9374
0676 2608 3995 4967 6525 7988 9770
0983 2847 4125 5195 6540 8150 9783
1027 2946 4213 5271 6629 8365 9807
1355 3068 4276 5277 6674 8436 9863
1492 3178 4425 5350 6715 8505 9906
1619 3211 4438 5421 6980 8533
1713 3240 4453 5462 6985 8726
1761 3262 4499 5583 7122 8948
1919 3312 4633 5662 7156 8952
1992 3365 4660 5865 7301 9124

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 939638
2nd Prize Rs.7000/- 58814
3rd Prize Rs.3500/-
13853 24197 31528 41522 53360
53578 56847 69137 86147 96676
4th Prize Rs.200/-
0572 1085 1909 2887 4312 4376 5064
7507 8839 8977
5th Prize Rs.100/-
2095 4247 4538 4684 5753 6048 6323
6879 7913 8176
6th Prize Rs.50/-
0329 1474 3296 4019 6145 7598 8714
0334 1476 3339 4549 6164 7802 8855
0347 1595 3372 4759 6374 7867 8947
0393 1678 3424 4777 6426 7917 9096
0554 1739 3455 4948 6450 7943 9115
0639 2132 3613 5089 6559 8036 9119
0646 2238 3627 5173 6611 8188 9656
0658 2406 3630 5467 6646 8260 9780
0662 2551 3650 5520 6756 8328 9837
0700 2877 3815 5577 6842 8457 9946
0710 2996 3864 5582 6882 8483
0712 3076 3871 5702 7025 8579
0773 3092 3886 5891 7321 8639
1034 3149 3907 6033 7365 8668
1305 3172 4017 6047 7473 8693

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 837622
2nd Prize Rs.7000/- 54725
3rd Prize Rs.3500/-
02138 07667 10617 12846 29896
34859 37309 40728 90905 95194
4th Prize Rs.200/-
0491 1813 2092 2433 3102 4108 4777
5906 7532 8077
5th Prize Rs.100/-
0978 3726 4194 4803 6665 7835 8245
8447 9139 9403
6th Prize Rs.50/-
0011 1428 2762 4086 5272 6731 8367
0018 1582 2805 4167 5288 7174 8540
0033 1632 2864 4265 5436 7197 9068
0107 1640 2877 4358 5450 7257 9138
0156 1798 2940 4561 5592 7345 9159
0204 1877 2991 4632 5657 7367 9196
0255 1965 3078 4681 5869 7549 9496
0329 2015 3086 4719 5898 7656 9727
0411 2017 3147 4727 5943 7718 9759
0576 2071 3555 4739 5993 7990 9800
0733 2207 3614 4835 6195 8026
1125 2307 3646 4875 6251 8038
1191 2429 3746 4939 6376 8169
1256 2439 3767 4951 6454 8209
1333 2653 4059 5189 6517 8272

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 965896
2nd Prize Rs.7000/- 76383
3rd Prize Rs.3500/-
19557 21612 32805 43347 54238
65182 65748 76609 87448 98417
4th Prize Rs.200/-
1172 1388 2829 2872 4920 5493 6513
8378 8877 9252
5th Prize Rs.100/-
0506 2409 5121 5507 5727 5794 6006
6064 8056 9242
6th Prize Rs.50/-
0071 1007 2592 4190 5977 7823 9212
0108 1080 2685 4434 6026 7840 9275
0167 1105 2742 4471 6254 7857 9589
0195 1122 2852 4798 6301 7912 9619
0218 1312 3004 5066 6392 7919 9640
0281 1493 3078 5084 6510 7997 9659
0426 1519 3615 5109 6577 8079 9701
0519 1619 3713 5227 6717 8084 9793
0632 1635 3729 5412 6892 8477 9981
0648 1647 3809 5486 6940 8496 9991
0652 1678 3863 5496 6999 8661
0667 1695 3931 5557 7207 8688
0682 1975 3948 5602 7324 8868
0692 2209 4132 5660 7335 9122
0981 2446 4141 5755 7559 9180

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 831431
2nd Prize Rs.7000/- 64153
3rd Prize Rs.3500/-
18989 29554 31846 42341 53179
64860 75790 86253 86868 97349
4th Prize Rs.200/-
0658 1788 2115 3333 3453 4001 4060
5480 7770 8715
5th Prize Rs.100/-
1839 2551 3594 3832 4032 5578 5741
8197 8370 9451
6th Prize Rs.50/-
0037 1674 2859 4162 5494 8220 9610
0050 1692 2920 4301 5514 8239 9657
0354 1713 2986 4518 5580 8402 9726
0361 1785 3054 4617 5623 8523 9740
0557 1836 3097 4655 5971 8563 9770
0558 1852 3111 4742 5981 8565 9832
0647 1915 3138 4763 6464 8592 9853
0846 1984 3291 4799 6959 8904 9910
0902 2150 3867 5130 7160 9017 9911
1010 2153 3906 5156 7628 9112 9947
1035 2458 3919 5314 7703 9146
1102 2461 3947 5356 7717 9262
1134 2496 4018 5401 7731 9336
1368 2523 4088 5427 7784 9375
1636 2857 4121 5446 8131 9439

# కేశినేని రాజీనామా

ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు విమర్శలు గుప్పించారు.2014 నుంచి 2019 వరకు విజయవాడ పట్ల చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదన్నారు. తన హయంలో విజయవాడకు రూపాయి కుడా ఇవ్వలేదన్నారు.ఈ రాష్ట్రానికి చంద్రబాబు పనికి రారన్నారు. తాను కచ్చితంగా చెబుతున్నానని 60శాతం టిడిపి ఖాళీ అవుతుందన్నారు.చంద్రబాబు అనే వ్యక్తి పచ్చిమోసగాడన్నారు.తాను జగన్‌తో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నానన్నారు.తన ఎంపి పదవి రాజీనామా ఆమోదం పొందగానే వైకాంగ్రెస్‌లో చేరతానన్నారు.

**వైకాంగ్రెస్ జాబితా విడుదల వాయిదా**

వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల మార్పులు,చేర్పులతో కూడిన మూడవ జాబితాను వెల్లడిని వైకాంగ్రెస్ వాయిదా వేసింది.వాస్తవానికి ఈ జాబితా ఈ రోజు విడుదల కావాల్సి ఉంది.రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది.లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదలవుతుందని ప్రచారం జరిగింది.అయితే విజయవాడ ఎంపి కేశినేని నాని పార్టీలోకి రానున్నారు.ఆయనతో పాటు ఎవ్వరు వస్తారనే అంశంను వైఎస్సార్సీ అధిష్టానం దృష్టిలోకి తీసుకుంది.నాని కుమార్తె శ్వేత వైకాంగ్రెస్‌లో చేరతారు.కేశినేని నానితో పాటు టీడీపీకి చెందిన ఒక లోక్‌సభ్యుడు,బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యుడు గత రెండురోజులుగా సిఎం జగన్‌కు టచ్‌లోకి వచ్చారంటున్నారు.అది కుడా కాకుండా దాదాపు తుది జాబితాగా మూడువ లిస్ట్ విడుదల చేయనున్నది. ఈ క్రమంలో ఉన్నట్లుండి మాజీ మంత్రులు కొలుసు పార్థసారధి,బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అలకలు పోతున్నారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్ అధిష్టానం మూడో జాబితా విడుదల వాయిదా వేసింది.

# ముందస్తు బెయిలు

కేసులు నమోదు చేసింది.దాంతో ఆయన మూడు కేసుల్లోను వేర్వేరుగా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.ఈ క్రమంలో ఆయా కేసుల్లో వాదోపవాదాలు విన్న ఎపి హైకోర్టు తీర్పులను రిజర్వు చేసింది.నేడు ఈ కేసులను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు చంద్రబాబుకు ముందస్తు బెయిల్‌ను వేర్వేరుగా మంజూరు చేస్తూ తీర్పు చెప్పారు.చంద్రబాబు బెయిల్ పరిధిలోని షరత్తులను కచ్చితంగా పాటించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఆయన దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయకూడదని న్యాయమూర్తి ఆదేశించారు.వారంలోపు ఆయన రూ.లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తు ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు.ఇదే సందర్భంలో పిటిషనర్లుకు 48గంటల ముందు నోటీసు ఇచ్చాకే విచారించాలని న్యాయమూర్తి సిఐడిని ఆదేశించారు.ఇక మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఎఎస్ శ్రీనరేష్‌కు ముందస్తు బెయిల్ హైకోర్టు ముందస్తు బెయిల్ లభించింది.

# సంజీవ్ రాజీనామా

జయరాంకు ఎంపీగా సీటు ఖరారు చేసినట్లు సంకేతాలు అందుతున్నాయి. ప్రస్తుతానికి గుమ్మనూరు పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జిగా ఎంపికయ్యారు. ఇక ఎంపీ సీటు కూడా అయనకేనని పార్టీ చెప్పకనే చెబుతోంది. దీంతో సంజీవ్ కుమార్‌కు అవకాశం లేకుండాపోయింది. తన నిర్ణయంపై డాక్టర్ సంజీవ్ కుమార్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.

జగన్‌ను కలవడానికి ఫోన్ చేస్తే ఎవరూ రిసీవ్ చేసుకోలేదని ఎంపీ సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు పెద్దపీట వేస్తామంటారు కానీ.. అది చేతల్లో ఉండదన్నారు. తన అనుచరులు, మద్దతుదారులు, బంధువర్గంతో చర్చించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు. బుధవారం ఉదయమే వైఎస్సార్సీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని, ఇంకా ఏ పార్టీలో చేరాలనే దానిపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. తన సన్నిహిత వర్గాలతో చర్చించిన తర్వాత భవిష్యత్ గురించి ఆలోచిస్తానని చెప్పారు. మరో 10, 20 ఏళ్ల రాజకీయాల్లో కొనసాగాలని కోరుకుంటున్నానని, తన ఆలోచనలను ప్రజల కోసం ఉపయోగించాలన్నదే తన కోరిక అని డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు.

# పవన్‌తో రాయుడు భేటీ

ఆడుతున్నప్పుడు రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరముందన్నారు.అటువంటి రాయుడు పవన్ కల్యాణ్‌ను కలుసుకోవడంతో రాజకీయంగా సంచలనంగా మారింది.రాయుడు జనసేనలో చేరుతున్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది.వైకాంగ్రెస్‌కు రాయుడు రాజీనామా చేసిన తరువాత టిడిపికి అత్యంత సన్నిహితంగా ఉండే ఓ ప్రచురణ,ప్రసారమాధ్యమ అధినేత రంగంలోకి దిగారంటున్నారు.ఆయన ఒత్తిడి మేరకు పవన్‌కు,అంబటికి ఉమ్మడి బంధువు ద్వారా జనసేన నేత నుంచి పిలుపు వచ్చిందంటున్నారు. అంబటిని తనకు తోడుగా ఉండమని పవన్ కోరినట్లు ప్రచారం జరుగుతుంది.రాజకీయాల్లోకి వెళ్లాలా క్రికెట్ కేరియర్ కొనసాగించాలా అనే అంశంపై అంబటి సందిగ్ధంలో ఉన్నారంటున్నారు.ఆయన పవన్ ఎటువంటి మాట ఇవ్వలేదని పలువురి సమాచారం,వాస్తవానికి అంబటి సుదీర్ఘకాలం నుంచి పవన్‌తో టచ్‌లో ఉన్నారంటున్నారు.మధ్యలోనే ఆయన సిఎం జగన్ వైపు మొగ్గుచూపారంటున్నారు. ఇప్పుడు అంబటి నిర్ణయం మార్చుకుని పవన్‌కు దగ్గరవ్వాలనుకుంటున్నారని జనసేన నేతలంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అమావాస్య సా.5.27,పూర్వాషాఢ సా.5.38
వ.రా.12.51-2.18, దు.ఉ.10.31-11.16
2) మ.2.59-3.44, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం :** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీపరీక్షల్లో విజయం సాధిస్తారు

**కర్కాటకం :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న అవసరాలకు డబ్బు అందుతుంది. ధనలాభం.

**సింహం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**తుల :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం :** ఇతరుల విషయంలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు :** భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు. వాహన యోగం.

**మకరం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి.

**కుంభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** నిరుద్యోగులు శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

గత సొంతంచుకోలు పై మెయిన్స్ సాహిత్య
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342, పేజీలు : 12 వెల : 6.50

బిల్కిస్ బానో కేసు దోషులలో 9 మంది మిస్సింగ్

9లో

కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు




## పారిశుధ్య కార్మికుల సమ్మె
# తాత్కాలిక విరమణ

**విజయవాడ ప్రభాత వార్త ప్రతినిధి జనవరి 10 :** ఏపిలో పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. కార్మిక సంఘాలుతో ప్రభుత్వం బుధవారం నిర్వహించిన చర్చలు విజయవంతమయ్యాయి. పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం మరొకసారి సమావేశం. ఏపీలో పారిశుద్ధ్య కార్మికులు సమ్మెను తాత్కాలకంగా విరమిస్తున్నట్లు వెల్లడించారు. వారితో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చల్లో చర్చల్లో ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రూ. 21వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ5లక్షల నుంచి రూ. 7లక్షలకు వేతనంపెంచుతున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 2019 నుంచి దకఖాస్తు చేసుకొని మృతుల కుటుంబాలు ఇప్పుడు చేసుకున్నా ఎక్స్ గ్రేషియో ఇస్తామన్నారు. ప్రతి సంక్రాంతి పండుగకు ప్రతి కార్మికులకు రూ. 1000 కొత్తబట్టలు ఇస్తామని ప్రకటించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పోరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మె నేపధ్యంలో వారి డిమాండ్లపై మరోసారి చర్చించేందుకుసంబంధిత సంఘాల ప్రతినిధులతో ఈ రోజు రాష్ట్ర సచివాలయంలో సమావేశమైన మంత్రుల బృందం. ఈసమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీ లక్ష్మి, సిడిఎంఎ కోటేశ్వరరావు రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగులు సంఘాల నాయకులు ఆనంద్ రావు(వైయస్ఆర్‌టియూసి రాష్ట్ర ప్రెసిడెంట్), వై వి రమణ (వైయస్ఆర్‌టియూసి ప్రధాన కార్యదర్శి)ఎ రంగనాయకులు (ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు), పి సుబ్బారాయుడు (ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి) అబ్రహం

≫2

# ప్రశాంతంగా ఎన్నికల ఏర్పాట్లు



- 22న ఓటర్ల తుది జాబితా విడుదల ● రాష్ట్రంలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే ఎక్కువ
- 100 యేళ్లు దాటిన ఓటర్లు 1,174 మంది
- మొత్తం ఓటర్లు 4.07 కోట్లు, స్త్రీలు 2.07కోట్లు, పురుషులు 1.93 కోట్లు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సిఇసి) రాజీవ్‌కుమార్ తెలిపారు. ఎపి ఓటర్ల తుది జాబితాను ఈ నెల 22న విడుదల చేస్తామన్నారు. ఎన్నికల నిర్వాహణ, ఓటర్లచేర్పులు, మార్పులకు సంబంధించి రాజకీయ పార్టీలు తమ దృష్టికి తీసుకుని వచ్చిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని పరిశీలిస్తామన్నారు. బుధవారం నోవాటెల్ హోటల్‌లో సిఇసి రాజీవ్‌కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి తమ పర్యటనలో భాగంగా రాజకీయపార్టీల నాయకులతో నిన్న సమీక్షను నిర్వహించామన్నారు. వారి నుంచి నేరుగాను, లిఖిత పూర్వకంగా అనేక అంశాలను తెలుసుకున్నామన్నారు. ఓటర్ల జాబితాల్లో మార్పులపై కొన్ని రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తం చేసారన్నారు. పారామిలిటరీ బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని కొన్ని రాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేశాయన్నారు. ఏపీ, తెలంగాణాలో రెండు చోట్లా కొందరు ఓట్లు నమోదు చేసుకున్న అంశాన్ని ఓ పార్టీ ప్రస్తావించిందన్నారు. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని నియంత్రించాలని కొన్ని పార్టీలు కోరాయన్నారు.

రాష్ట్రంలో మొత్తం 4.07 కోట్లమంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో మహిళలు అత్యధికంగా 2.07 కోట్లు, పురుషులు 1.93 కోట్లు మంది ఉన్నారన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం శుభపరిణామన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు 5.8 లక్షల మందికి అవకాశ ముందన్నారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య 7.88లక్షలుగా ఉందన్నారు. వందేళ్ల దాటిన వృద్దులు 1,174 మంది ఉన్నారన్నారు. మీడియా సమావేశానికిముందు రాష్ట్రంలో ఓటర్లు జాబితా, ఎన్నికల సంసిద్ధతతో

≫2

# ఇది టిడిపి-జనసేన సునామీ


బుధవారం తునిలో జరిగిన 'రా కదలిరా' బహిరంగసభలో చంద్రబాబు

ఇక వైఎస్సార్సీ అడ్రస్ గల్లంతు

'రా కదలిరా' తుని బహిరంగ సభలో చంద్రబాబు

కాకినాడకు పూర్వ వైభవం తెస్తానని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 10, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి సునామిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు ఖాయమని, పార్టీని బంగాళా ఖాతంలో కలిపేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాకినాడజిల్లా తుని నియోజకవర్గంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన "రా కదలిరా" బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆప్యాయత ఆతిథ్యం అనురాగాలకు మారుపేరు తూర్పుగోదావరి జిల్లా అని కొనియాడారు. జిల్లా అంతా నీతి నిజాయితీలకు మారు పేరుగా ప్రసిద్ధి చెందిందన్నారు. మరో ప్రక్క అను నిత్యం పెళ్లిళ్ల వ్రతాలతో కలకలలాడే సత్యదేవుని ఆలయం కూడా ఈ జిల్లాలో ఉందని పేర్కొన్నారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని 10 రూపాయలు ఇచ్చి 100 లాక్కుంటూ ప్రజలను ఈ ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. అధికారం రాగానే మద్యపాన నిషేధమని చెప్పిన జగన్, ఇవాళ అనేక రకాల పేర్లతో మద్యం తీసుకువచ్చి పేదలను దోచుకుంటున్నారన్నారు. అప్పుల పాపారావులా జగన్ తయారయ్యారన్నారు.

రాష్ట్రంలో ఆదాయానికి సమానంగా 13లక్షల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాలు, రైతు భరోసా కేంద్రాలను కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగన్ అని విమర్శించారు. సంక్షేమ పథకాలకు నాంది పలికింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. ఐదు రూపాయలకే భోజనాన్ని పెట్టే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టేవారమని పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో పేద ప్రజలు సంక్రాంతి పండుగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తుతుందన్నారు. నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు, గతంలో కంటే ఐదు రెట్లు పెరిగాయన్నారు. ఈ సందర్భంగా గత రేట్లు నేడు రేట్లను తెలియజేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పండుగ సమయంలో ఉచితంగా సరుకులు ఇచ్చే వారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారన్నారు. వైఎస్సార్సీ అధికారంలో ఒక ఉద్యోగం కూడా రాలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వస్తే ఏడాదికి నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగం వచ్చే వరకు నెలకి మూడు వేలు చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని, రైతులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఆక్వారంగం అభివృద్ధి, పోర్టుల అభివృద్ధి, టూరిజం అభివృద్ధి ద్వారా సంపద సృష్టిస్తామన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణ యుగంగా మారుస్తామని

≫2



# షిండేదే శివసేన

## 40 మందిపై అనర్హత వేటు పిటిషన్లు డిస్మిస్

## నిర్ణయాన్ని ప్రకటించిన మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్

**ముంబయి, జనవరి 10:** ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన అసలైన శివసేన పార్టీ అని మహారాష్ట్ర శాసనసభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ప్రకటించారు. 2022 నుంచి నడుస్తున్న ముఠాల నేపథ్యంలో ఇరువర్గాలు సుప్రీం కోర్టు వరకూ వెళ్లాయి. ఈనేపథ్యంలో 40 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్‌థాకరే వర్గం స్పీకర్‌కు సైతం ఫిర్యాదులుచేసింది. సుదీర్ఘ కాలం పాటు నలిగిన ఈ వివాదంలో ఎట్టకేలకు స్పీకర్ నర్వేకర్ షిండేవర్గమే అసలైన శివసేన అని తేల్చి చెప్పారు. వారిని సస్పెండ్ చేయలేమని ప్రకటించారు. రాజ్యాంగం నిబంధనలనున అనుసరించి ఎన్నికల కమిషన్ నివేదికలను పరిగణనలోనికి తీసుకుని నాయకత్వ క్రమాన్ని నిర్ణయించగలమని అన్నారు. ఇరువర్గాల వాదనలను పరిశీలించిన స్పీకర్ ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని వర్గమే అసలైన శివసేన అని ప్రకటించారు. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయ

≫2

## బిజెపితో వైఎస్సార్సీ
# రహస్య ఒప్పందం

## రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ జనతాపార్టీతో వైకాంగ్రెస్ పార్టీ రహస్య ఒప్పందం పెట్టుకుందని ఎపి కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ అన్నారు. ఎపిలో కాంగ్రెస్‌కు మళ్లీ పాత వైభవం వస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ అద్భుతాలు చేస్తుందన్నారు. తమ పార్టీ నాయకురాలు షర్మిల ఎక్కడ రాజకీయంగా క్రియా శీలకంగా పని చేయాలనే అంశంపై ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే నిర్ణయిస్తారన్నారు. విజయవాడలో పిసిసి కార్యాలయం ఆంధ్ర రత్న భవనంలో ఆయన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం



చేస్తున్న చారిత్రాత్మక తప్పిదాలకు ఎపి ప్రభుత్వం, అధికార పార్టీ సహకరిస్తున్నాయన్నారు. సిఎఎ, రైతులకు తీవ్రంగా నష్టం చేకూర్చేటువంటి వివిధ రకాల నల్లచట్టాలకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం కనీసం ప్రశ్నించే ప్రయత్నం చేయలేదన్నారు. మోదీ మెసానికి కేరాఫ్ అడ్రసు అన్నారు. ఏపీలో బిజెపికి బీటీమ్‌గా వైకాంగ్రెస్‌పార్టీ ఉందన్నారు. పవన్ కల్యాణ్, తెలుగుదేశంలు బిజెపికి తొత్తులన్నారు. ఈ మూడు పార్టీలు వచ్చే ఎన్నికల్లో కలిసే పనిచేస్తాయన్నారు. మోడీ అనుకూల శక్తులతో కలిసి కాంగ్రెస్ పనిచేయదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల ప్రస్తుతం కాంగ్రెస్‌లో భాగమన్నారు. ఎపిలో ఆమె ఎపిలో ఏ మేరకు పనిచేయాలన్నది తమ పార్టీ అధిష్టానం నిర్ణయిస్తోందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయాలని వైఎస్సార్ కలఅన్నారు.

అందుకు అనుగుణంగా ఎపిలో షర్మిల పనిచేస్తారన్నారు. 2024లో ఏపీలో కాంగ్రెస్ మంచిస్థితిలోకి వస్తోందన్నారు. గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదన్నారు. ఇప్పుడు ఎపి పార్టీ శక్తివంతమవుతుందన్నారు. తమకు బలీయమైన కార్యకర్తలున్నారన్నారు. వారిలో నాయకత్వ మార్గనిర్దేశనం లేక కొంత నిస్పృహ కన్పించినా ఇప్పుడు వారిలో కొత్త ఉత్సాహం కన్పిస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందన్నారు. వైఎస్సార్ తమ పార్టీనేత అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పెట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమం గురించి

≫2

# పవన్‌తో రాయుడు భేటీ
## జనసేనలో చేరే అవకాశం



**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్‌తో క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు భేటీ అయ్యారు. ఆయన జనసేనలో చేరే అవకాశాలున్నట్లు కీలక సమాచారం. రాయుడు ఇటీవల వైకాంగ్రెస్‌పార్టీలో చేరి పట్టుమని 10 రోజుల్లోనే ఆ పార్టీకి రాజీనామా చేసారు. ఆ సందర్భంలో రాజకీయాలనుంచి తాను దూరం కావడానికి కేవలం వృత్తిపరమైన అంశాలే కారణమని ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు ప్రకటించారు. జనవరి 20 నుంచి దుబాయ్‌లో జరగబోయే ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో ఎంఐ ఎమిరేట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాను. వృత్తిపరమైన క్రికెట్

≫2

## చంద్రబాబుకు భారీగా ఊరట
# మూడు కేసుల్లో ముందస్తు బెయిలు

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు హైకోర్టులో బుధవారం భారీ ఊరట లభించింది. మూడు కేసుల్లో ఒకే సారి హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. ఉచిత ఇసుక పాలసీ ముసుగులో చంద్రబాబు తన వర్గీయులకు భారీగా ప్రయోజనం చేకూర్చారన్నది సిఐడి ఆరోపణ, అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డులోను ఆయన అవకతవకకు పాల్పడ్డారని, మద్యం వ్యవహారాల్లో ఆయన గుర్తించదగిన నేరాలు చేసారని సిఐడి అభియోగం. ఈ మూడు అంశాలకు సంబంధించి సిఐడి ఆయన వేర్వేరు

≫2

# వైఎస్సార్సీకి కర్నూలు ఎంపి సంజీవ్ రాజీనామా
## ఎంపి సీటు ఇవ్వకపోవడమే కారణం



**కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్త :** వైఎస్సార్సీకి కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్ రాజీనామా చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో స్పీకర్ ఫార్మెట్‌లో పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. అసలు వైఎస్సార్సీలో బిసి నాయకులకు ప్రాధాన్యత లేదని విమర్శలు గుప్పించాడు. బుధవారం ఆయన అమరావతి నుంచి ఈ ప్రకటన చేశారు. సంజీవ్ కుమార్‌ను ఇటీవల వైఎస్సార్సీ అధినాయకత్వం కర్నూలు పార్లమెంటు స్థానం ఇన్చార్జి పదవి నుంచి తప్పించింది. ఈ కారణంగానే ఆయన మనస్తాపానికి గురై రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. వైఎస్సార్సీలో చేపట్టిన ఇన్ ఛార్జ్‌ల మార్పుల్లో భాగంగా కర్నూలుజిల్లా ఆలూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగుమ్మనూరు జయరాంను ఈసారి ఎంపిగా పంపాలని సిఎం జగన్ నిర్ణయించారు. దీంతో సిట్టింగ్ ఎంపిగా ఉన్న డాక్టర్ సంజీవ్ కుమార్‌కు మొండిచేయి తప్పదని తేలిపోయింది. దీనిపై సిఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో సంజీవ్‌కుమార్ ఎంపీ పదవితో పాటు, పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి కర్నూలు జిల్లాలో చేపడుతున్న మార్పుల్లో మంత్రి గుమ్మనూరు జయరాంకు ఈసారి టికెట్ కష్టంగా మారింది. అయితే కర్నాటకలో మంత్రిగా ఉన్న నాగేంద్రకు సోదరుడైన జయరాం అక్కడి నుంచి లాబీయింగ్ చేయించుకుని ఎంపి సీటు ఖరారు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో నాగేంద్రకు బద్ధశత్రువైన కర్నాటక బిజెపి మాజీ మంత్రి శ్రీరాములు ఈసారి జయరాంకు ఎంపి టికెట్ దక్కకుండా పట్టుబట్టినట్లు కూడా తెలుస్తోంది. ఈ పోరులో సిఎం జగన్

≫2

# టిడిపికి, ఎంపి పదవికి కేశినేని రాజీనామా


బుధవారం సిఎం జగన్‌తో భేటీ అయిన కేశినేని నాని

## వైఎస్సార్సీలో చేరే అవకాశం

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి కేశినేని శ్రీనివాస్(నాని) తెలుగుదేశం పార్టీ రాజీనామా చేసారు. ఆయన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసారు. తన రాజీనామాను ఆమోదించాలని ఆయన లోక్‌సభ స్పీకరు ఓంబిర్లాను కోరారు. పార్టీకి రాజీనామా చేసిన కేశినేని నాని ఆ పత్రాన్ని టిడిపి అధినేత చంద్రబాబుకు పంపించారు. పార్టీలో తనకు కల్పించిన అవకాశాలకుగాను కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేస్తున్నానని రాజీనామా లేఖలో ఆయన వివ రించారు. ఈ ఉదయం సీఎం జగన్‌ను నాని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో

≫2

## కొనసాగుతున్న
# అంగన్‌వాడీల ఆందోళన

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం విధించిన గడువు ముగిసి రెండు రోజులవుతున్నా రాష్ట్రంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది, ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. వారు బుధవారం తీవ్రస్థాయిలో ఆందోళన సాగించారు. వివిధ జిల్లాలో రాస్తారోకోలు నిర్వహించారు. అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు నిరవధికంగా కొనసాగుతున్నాయి. 24 గంటల పాటు అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

ఎస్మా ప్రయోగాలేవీ అంగన్వాడీలని కదపలేవని వారు స్పష్టం చేశారు. ఆందోళన నెల దాటిన సందర్భాన్ని గుర్తు చేస్తూ వినూత్నంగా 30వ నెంబర్ ఆకారంలో కూర్చొని తమ డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీలసమ్మె చేస్తున్నారు మరోవైపు సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఇంటి అడ్రస్‌లను సూపర్వైజర్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇంటి అడ్రస్ చెప్పేందుకు అంగన్వాడీలు నిరాకరిస్తున్నారు.

వార్త


సంకల్ప బలం ఉన్నవారు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతారు.

- గోథే

# తెలుగు వెలగాలి..

దేశభాషలందు తెలుగులెస్స.. కన్నడ ప్రభువైన శ్రీకృష్ణదేవరాయలు ఆరు శతాబ్దాల క్రితం తెలుగు భాషకు అగ్రాసనం ఇస్తూ అన్నమాటలివి. నాటి నుంచి నేటి వరకు తెలుగు భాష గురించి మాట్లాడే ఏ వేదిక మీద చూసినా మొదటగా వినిపించే మాటలు కూడా ఇవే. కొత్త సంవత్సరం మొదలు కాగానే 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగిన రెండవ అంతర్జాతీయ మహాసభలలో కూడా అడుగడుగునా, ప్రతినోటా ఇవేమాటలు ప్రతిధ్వనించాయి. గోదావరీ తీరం, రాజరాజనరేంద్రుని రాజధానిలో మూడు రోజులు ఎంతో అట్టహాసంగా ఈ సభలు జరగడం అన్ని తెలుగు హృదయాలను ఎంతో పులకింపచేసిందంటే అతిశయోక్తికాదు. తెలుగు భాషలోని అన్ని ప్రక్రియలను ప్రదర్శించేలా ఈ సభలు జరగడం ఒక విశేషమైతే, తెలుగు నుడికారానికి గుడికట్టేలా సాహిత్య సమావేశాలు జరగడం మరో విశేషం.తెలుగు సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరం లో ఇంతటి భారీ స్థాయిలో తెలుగుసభలు జరగడం ఇదే మొదటిసారి అయినా,ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అనితర సాధ్యంగా జరగడం చెప్పుకోదగిన మరో విశేషం.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలోని కొన్ని వందల మంది భాషాప్రతినిధులు,పండితులు,కవులు, కళాకారులు, ఆధ్యాత్మిక వేత్తలు ఈ సభలకు హాజరై తమ వాణిని వినిపించారు.పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, తెలుగు రాష్ట్రాల మంత్రులు, న్యాయమూర్తులు కూడా పాల్గొని తమ సందేశాలు వినిపించారు. ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శనలు, అలరించిన తెలుగురుచులు సరేసరి. కానీ తెలుగుకు ఇలాంటి సభలలో కనిపించే ఆదరణ వాటి వెలుపల ప్రభుత్వ సంస్థలలో గాని, విద్యాసంస్థలలోగాని ఎంత కనిపిస్తున్నదన్నదే సందేహం. గతం లోను కొన్నిసార్లు ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా ఉన్న హైదరాబాద్‌లో 1975లో మొదటిసారి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఈ సభల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఒక తపాల బిళ్లను కూడా విడుదల చేసింది. అప్పట్లో ఆ సభలు భాషాపరంగా, సంస్కృతి పరంగా ఎంతో ప్రభావితం చేశాయి. తర్వాత 1981 వరకు మళ్లీ అటువంటి సభల ఊసేలేదు. రెండవ ప్రపంచ తెలుగు సభలు ఆ సంవత్సరంలో జరిగిన తర్వాత మళ్లీ 1990 దాకా పెద్ద విరామం. ఆ తర్వాత నాల్గవ సభలు 2012లో గాని మళ్లీ జరగలేదు. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' అనే తెలుగు స్ఫూర్తిని చాటే అద్భుతమైన గీతం మొదటిసారి మొదటి సభలలోనే వినిపించింది. తెలుగు గడ్డపై జరిగిన ఆ సభల తర్వాత రెండో సభలు కౌలాలంపూర్‌లోను, మూడవ సభలు మారిషస్‌లోను జరగడంతో తెలుగు భాషాభిమానులకు ఆ వార్తలు తెలిసాయి తప్ప, వాటిలో పాల్గొన్న వారు అతి తక్కువ. ఆ తర్వాత నాల్గవ సభలు తిరుపతిలోను, ఐదవ సభలు 2017లో మళ్లీ హైదరాబాద్‌లోను జరిగాయి. ఆ తర్వాత మళ్లీ కదలిక తగ్గింది. ఆ దశలో ఆంధ్ర సారస్వత పరిషత్ 'అంతర్జాతీయ తెలుగు మహాసభలు' పేరుతో 2022లో భీమవరంలోను, తర్వాత రెండేళ్లకు ఇప్పుడు రాజమహేంద్రవరంలోను నిర్వహించింది. ప్రభుత్వం గాని, పరిషత్ వంటి భారీ సంస్థలు గాని ఇంత విరామంతో నిర్వహించడం వల్ల ఆ వేదికలపై చేసే తీర్మానాలు గాని, తీసుకొనే నిర్ణయాలు గాని ఆ సభల వరకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం వినబడుతోంది. అధికారభాషా సంఘం చట్టం 1966లోనే రూపొందించినా 1974లోగాని తెలుగు అధికార భాషా సంఘం అనేది ఏర్పాటు కాలేదు. తెలుగు భాషాభివృద్ధి కోసమే ఏర్పడిన ఈ సంస్థ కొంత కృషి చేసినట్లు కనిపించినా, ప్రభుత్వ కార్యాలయాలలో వినిపించే, కనిపించే తెలుగు 30 శాతం కంటె ఉండదేమో! ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం గాని, సారస్వత పరిషత్ వంటి సంస్థలు గాని నిర్ణీత కాలానికి ఒకసారి తప్పనిసరిగా ప్రపంచ స్థాయి సభలు నిర్వహిస్తేనే ఏదైనా ప్రయోజనం కనిపించవచ్చు. అంతేకాదు, ఆ సభలలో చేసిన తీర్మానాలు, నిర్ణయాలు ప్రభుత్వపరంగా గాని,ఇతర సాంస్కృతిక సంస్థలతో కలిసి గాని అమలుజరిగే బాధ్యత కూడా తీసుకోవాలి. ప్రతి ప్రధాన పట్టణం, నగరాల్లో ఈ సభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యార్థులందరు ప్రాథమిక దశ నుంచి తెలుగు తప్పనిసరిగా చదివేట్లు చర్యలు తీసుకొంటేనే భాష పదికాలాల పాటు వర్ధిల్లుతుంది. యునెస్కో చెప్పినట్లు అంతరించిపోయే భాషల్లోకి తెలుగు చేరకుండా ఉండాలంటే ప్రతి అడుగులోను తెలుగు నుడికారం వినిపించేలా రెండు తెలుగుప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే సభలు జరపడంవల్ల తగిన ప్రయోజనం సిద్ధిస్తుంది. రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అద్వితీయంగా జరిగిన మాట నిజమేఅయినా, సారస్వత పరిషత్ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలలో సభలునిర్వహించడానికి ప్రయత్నిస్తే తెలుగు వెలుగులు దశదిశలా ప్రసరిస్తాయి. ప్రాచీన తెలుగు కళారూపాలను పునరుద్ధరించడం, ప్రజలలో వ్యాప్తి చెందేలా చర్యలు తీసుకోవడం కూడా అవసరం.ఇందుకు ప్రభుత్వం కూడా పూనుకోవాలి.ఇతర దేశాలలోని తెలుగువారుకూడా మాతృభాషను మరువకుండా యథాశక్తి కృషి చేయడం అవసరం.కొంత కృషి జరుగుతోంది. ఇంకా జరగాలి. అన్నిటికంటె, ఎన్ని భాషలు నేర్చుకున్నా తెలుగు వారందరు తల్లిభాషలోనే మాట్లాడు తామనే ప్రతిజ్ఞ చేయాలి. తెలుగు మరింతగా వికసించాలంటే అదే ప్రధానం.

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దే అసలైన విద్య.




రవీంద్రనాథ్ ఠాగూర్

సంస్కారం సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



జాన్సన్

## ప్రజావాక్కు



### ఒక్కసారి ఆలోచించండి!

**ఉచిత** పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడం అటుంచి, వారి బతుకులు మరింత భారమవుతున్నాయి. ఈ పథకాలు వికలాంగులకు, వృద్ధులకు,పేద రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు, స్కూల్, కాలేజీల ఫీజులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఏరాజకీయ నాయకుడు ప్రయత్నించడం లేదు. ఎంత సేపుతమ ఓటుబ్యాంకును పెంచుకోవడానికే ప్రయత్నిస్తున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశంలో ఎక్కడ చూసినా ఏదో ఒక సమస్య. ఆందోళన, అలజడి వీటి గురించి ఆలోచించని నాయకులు అధికారం కోసం ఉపన్యాసాలు మాత్రం ఇస్తుంటారు. ప్రజలకు కావలసింది ఉపన్యాసాలు కాదు. మనిషికి అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి వీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి. సాధ్యమైనంతవరకు నిత్యవసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### నీటి వృధాని అరికట్టాలి

**ప్రతిరోజు** ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరు పది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది.పండుగలు,పబ్బాల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది.గతకొన్ని సంవత్సరాలుగా అతివృష్టివర్షాలకుహైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులు ఇతర రిజర్వాయర్లోకి నీరు సమృద్ధిగా ఉండడం వలన నీటి మట్టం పెరిగిందని అందరికీ తెలిసిన విషయమే. ఫలితంగా నీటిమట్టం పెరిగి ఇళ్ల ల్లోని బోరుబావుల్లోనీరు సమృద్ధిగా ఉంటున్నది.గత టిఆర్ఎస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలోని అందరికీ ఉచితంగా నెలకు 20వేల లీటర్ల నీరు సరఫరా పథకం ప్రవేశపెట్టింది.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

### టెస్టులు నిర్వహించాలి

**కేరళలో** కరోనావైరస్ కొత్త సబ్‌వేరియంట్ జెఎన్-1 కేసులు వెలుగు చూశాయి. భారత్‌సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్‌ని గుర్తించినట్లు కేంద్రఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి. కొత్త కేసులపై నిఘా ఉంచాలి.ఆర్‌టిసీఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలి. అందులో జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ప్రజలు గుణపాఠం చెప్పినా..

**రాష్ట్రవిభజన** జరిగిన తొమ్మిది సంవత్సరాల తరువాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. వచ్చిన వెంటనే పేద ప్రజలకు సేవ చేయడంలో వేగాన్ని కనబరిచింది. రెండు గ్యారంటీలను అమలు చేసింది. మిగిలిన గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులను సేకరించింది. వారంరోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంది. అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడానికి కృషిచేస్తుంది. అందుకు వందరోజుల సమయం ఉంది.అయితే బిఆర్ఎస్,బిజెపిలు ఇప్పటికిప్పుడు ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరాలంటున్నారు. ఈగ్యారంటీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదేపనిగా విమర్శిస్తున్నారు. అవును మరి అలాచేయకపోతే అవి ప్రతిపక్షలెందుకు అవుతాయి.

-మిథునం, హైదరాబాద్

### అందరూ ఆచరించాలి

అయోధ్య శ్రీరామజన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో 22జనవరి 2024వ తేదీన నూతన విగ్రహాప్రాణప్రతిష్ట గావింపబడుతున్నందుకు ప్రపంచంలోని శ్రీరామ భక్తులే కాదు ప్రతి హిందువు ఎంతోసంతోషిస్తున్నాడు. ఆనాడు ప్రతి ఊర్లోని దేవాలయంలో భజనలు,కీర్తనలు, హారతులు, పూజలు చేసుకోవాలని, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయాలని, భక్తితో నిండిన హృదయాలతో ఆ దినమంతా గడపాలని కొందరు భక్తులు సూచించారు. తు.చ తప్పకుండా ఆచరిస్తే యావత్ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానాన్ని చేరుకోదా?

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురంజిల్లా

### అర్హత ఉన్నవారికి ఉద్యోగాలివ్వాలి

**ఆంధ్రప్రదేశ** రాష్ట్రంలో డిఎస్సీ 98అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలివ్వాలని కోరుతూ పలువురు అభ్యర్థులు అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందచేశారు. ఎన్నిసార్లు వినతులిచ్చినా ప్రయోజనం లేకపోయింది. గతంలో డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారికి 4,072 మందికి మినిమమ్ టైమ్‌స్కేల్ ఉద్యోగాలు ఇచ్చారు.అయితే డిఎస్సీ 98లో అర్హతకలిగిన వారు మరో2,363 మంది ఉన్నారు. గతంలో రిజర్వేషన్లు పాటించకుండా మెరిట్ ప్రాతిపదికన అధికశాతం ఒసి అభ్యర్థులకు మాత్రమే కేటాయించారు. దీనివల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు భరోసాను సవరించండి!

**రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారుల కు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు.**



పులిరాజు

అప్పటి తెలంగాణ ప్రభుత్వం 10 మే 2018లో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద ఒక పంటకు ఒక ఎకరానికి ఐదువేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా 10వేల రూపాయలుగా నేరుగా రైతు ఖాతాలోకి నగదును అందించే ప్రక్రియను 'రైతుబంధు' పేరుతో ప్రారంభించారు. దీనిని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా' పేరుతో ఒక ఎకరాకు 15వేల రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం జనవరి 6వ తేదీవరకు 25 లక్షల మంది రైతుల ఖాతాలో ఎకరాకు 7500 రూపాయల చొప్పున వేసింది. తెలంగాణ రాష్ట్రం భౌగోళిక విస్తీర్ణం సుమారు 2,76,94,787 ఎకరాలు. వ్యవసాయ యోగ్యమైన భూమి సుమారు 1,67,65,311 ఎకరాలు ప్రస్తుతం సాగుచేస్తున్న భూమి 1,35,89,842 ఎకరాలు. 2023 వానాకాలం సీజన్ కింద రాష్ట్ర ప్రభుత్వం 68,94,486 మంది రైతులకు 7,62,474 కోట్ల రూపాయలను రైతుబంధు కింద పట్టాదారులకు పంపిణీ చేసింది. ఇప్పటివరకు రైతుబంధు పథకాన్ని 10 దఫాలుగా గత ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి 73,81,704 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది. అంటే దాదాపు గత రాష్ట్ర బడ్జెట్లో రైతుబంధు పథకం కింద ఒక సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలను కేటాయించింది. గత వానాకాలం సీజన్‌లో 7624.74 కోట్ల రూపాయలు రైతుబంధు కింద పంపిణీ చేసింది. అంటే ఒక కోటి 52 లక్షల ఎకరాలకు పంపిణీ చేసినట్లు లెక్క. సుమారు ప్రతి యాసంగికి, వానాకాలానికి కేవలం ఆరు లక్షల ఎకరాల సాగుభూమి పెరిగింది అన్నమాట. కానీ వాస్తవానికి వానాకాలంలో సుమారు ఒక కోటి 35 లక్షల ఎకరాల భూమిని సాగు చేస్తే అందులో సగం మాత్రమే యాసంగిలోసాగు చేస్తారు. అంటే దాదాపు సగం భూమికి సాగు చేయకుండా రైతుబంధు ఇస్తున్నారు. సుమారు 3,750 కోట్ల రూపాయల ప్రతి యాసంగి సీజన్లో కోల్పోతున్నాం. వానాకాలంలో కూడా దాదాపుగా ఒక కోటి 30లక్షల ఎకరాల భూమిని మాత్రమే సాగు చేస్తున్నారు. అంటే దాదాపుగా 33లక్షల ఎకరాల సాగు చేయని భూమికి కూడా రైతుబంధును అంటే సుమారు 3,300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు ఆకాశాన్ని అంటాయి. లక్షల ఎకరాలను పట్టణ ప్రాంత వాసులు కొనుక్కొని చుట్టూ కాంపౌండ్ వాలు పెట్టుకొని అందులో పంటలు పండించకుండా, బంజరు భూములకు కూడా రైతుబంధు తీసుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అదే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరు మీద సంవత్సరానికి లక్ష ఎకరాలు వ్యవసాయభూమి వ్యవసాయ తరపున మారుతుంది. ఆ భూములను ఫ్లాట్ల రూపంలో అమ్మి కూడా రైతుబంధును పొందుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత భూములు పట్టణ ప్రాంతానికి చెందిన ధనవంతులు కొనుగోలు చేస్తున్నారు. ఇందులో పెద్ద పెద్ద వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు (గతంలో ఒక మాజీ మంత్రి ఒకసభలో మాట్లాడుతూ నాకు 600 ఎకరాల భూమి ఉంది అని సభాముఖంగా ప్రకటించాడు. ఒక పార్టీ అని కాదు అన్ని పార్టీల నాయకులకు వందల ఎకరాల భూములు ఉన్నాయి. వీరందరూ కూడా రైతుబంధును పొందుతున్నారు) ఐఎఎస్, ఐపిఎస్ ఉన్నతాధికారులు, సినీ ప్రముఖులు, ఇన్‌కమ్ ట్యాక్స్ కడుతున్న వ్యాపారస్తులు కూడా రైతుల రూపంలో రైతుబంధు తీసుకున్నవారిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఐదువేల ఎకరాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నియమించింది. వీరి ద్వారా పంటలు సాగు చేస్తున్న భూమిని సర్వే చేపించి రైతుబంధు ఇస్తే బాగుంటుందని అదే విధంగా 10 ఎకరాల లోపు వాస్తవ సాగుదారులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులలో రైతుసంఘాల చర్చజరుగుతుంది. ఐదు ఎకరాల నుండి 10ఎకరాల లోపు భూమి విస్తీర్ణం 30,94,854.59, పట్టదారుల సంఖ్య 4,65,298 మంది. 10 ఎకరాల నుండి 20 ఎకరాలలోపు ఉన్న విస్తీర్ణం 11,09,304. 63. పట్టాదారుల సంఖ్య 84.606 అదే విధంగా 20 ఎకరాలపైన ఉన్న భూవిస్తీర్ణం 3,87,864.26 పట్టాదారుల సంఖ్య 14,046 ( పై వివరాలు 2020 శాసనమండలిలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వెల్లడించారు) ఐదు ఎకరాలలోపు ఉన్న పట్టదారులకు 'రైతు భరోసా' ఇస్తే సంవత్సరానికి సుమారు 2300 కోట్ల రూపాయలు మిగులుతాయి. లేదా 10ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే ఇస్తే సుమారు ప్రతిసంవత్సరం (15 లక్షల ఎకరాల డబ్బులు) సుమారు 750 కోట్ల రూపాయల మిగులుతాయి. కేవలం యాసంగి, వానాకాలం సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతుబంధు ఇస్తే దాదాపు నాలుగువేల నుండి 4,500కోట్ల రూపాయలు మిగులుతాయి. పై విషయాలన్నీ రాష్ట్రప్రభుత్వానికి తెలియని అంశాలుకావు. ఒకసారి ఆలోచించవలసిందిగా రాష్ట్ర రైతాంగం విజ్ఞప్తి చేస్తుంది. రైతు భరోసా పథకాన్ని సవరించి నిజమైన సాగుదారులకు మాత్రమే పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 15వేల చొప్పున అందించగలిగితే అటు కౌలు రైతులకు ఇటు వాస్తవ సాగుదారులకు ఉపయోగకరంగా ఉండడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంపైన ఆర్థికపరమైన భారం తగ్గుతుంది.ఈ పథకం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు నయా భూస్వాములకు రాష్ట్ర ఖజానాను దోచిపెట్టే స్కీముగా మారిపోతుందని రైతులు, రైతు సంఘాలు ప్రతిపక్షాలు అంటున్నాయి. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వారికి గత రైతుబంధుతో ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ముఖ్యంగా పట్టణాలలో నగరాల్లో నివసించే పట్టేదారు కౌలుకు ఇస్తే ఒక ఎకరాకు 20వేల చొప్పున కౌలుదారు ఇస్తాడు. అదే విధంగా రైతు భరోసా 15వేల రూపాయలు అంటే ఒక సంవత్సరానికి ఒక ఎకరానికి 35వేల రూపాయలు లబ్ధి పొందుతారు. రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారులకు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు. ♦



# 'వికసిత భారత్' ప్రజల ఆకాంక్ష

డాక్టర్ తిరునహరి శేషు

స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77 సంవత్సరాలలో భారత దేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశంగా పిలవటానికి అలవాటుపడిపోయినాం. కానీ ప్రపంచంలోనే ఆదర్శవంతమైన సంస్కృతి సంప్రదాయాలు సుదీర్ఘమైన నాగరికత అతిపెద్ద ప్రజాస్వామ్య మార్కెట్ వ్యవస్థగల భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం తన సంకల్పంగా తీసుకొని రాబోయే 25 సంవత్సరాలు అంటే 2047 నాటికి వికసిత భారత్ స్వప్నం సహకారం కావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. 143కోట్ల జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల భారతదేశంలో మానవ సహజ వనరుల లభ్యత పుష్కలంగా ఉన్నా భారతదేశం ఎందుకు ఆశించిన స్థాయిలో అభివృద్ధివైపు పయనించలేదనే సందేహాలు, దశాబ్దాలుగా వ్యక్తం అవుతూనే ఉన్నాయి. చర్చ జరుగుతూనే ఉన్నది. భారత ఆర్థికవ్యవస్థ ఒక దశాబ్ద కాలంలో పదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థవైపు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో దేశ ప్రజలకివికసిత భారత్‌పై నమ్మకాలు కలుగుతున్నాయి. 2030 నాటికి జర్మనీ జపాన్‌లను అధిగమించి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆసియా పసిఫిక్ రీజియన్‌లో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని భారత్ వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంది. కరోనా ఆర్థిక తిరోగమనం లాంటి విపత్కర పరిస్థితులను అధిగమించి ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలబడింది. కాబట్టి 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి నీతి ఆయోగ్ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు ట్రిలియన్ డాలర్ల భారత ఆర్థిక వ్యవస్థను 2030 నాటికి 6.7 2040 నాటికి 16.1, 2047 నాటికి 29 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలని భారత ప్రభుత్వం ఆశిస్తుంది. సమ్మిళిత వృద్ధి సామాజిక ప్రగతి పర్యావరణంతో కూడిన సుస్థిరాభివృద్ధి సుపరిపాలనతో ఎనిమిదినుండి తొమ్మిదిశాతం వార్షిక వృద్ధిరేటుని సాధించగలిగితే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవటం అసాధ్యమేమి కాదని ప్రభుత్వం భావిస్తుంది.వికసిత భారత్ సహకారాన్ని చేరుకోవాలంటే దేశంలో గత శక్తి ప్రణాళిక ద్వారా



బలమైన అవస్థాపన నిర్మాణంతోపాటు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంలో నూతనఆవిష్కరణలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగటం తద్వారా వ్యవసాయ తయారీ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం ప్రస్తుతం ఉన్న తన నాలుగుశాతం వాటాను 10 శాతానికి పెంచుకోవడంతోపాటు దేశ ప్రగతికి అవరోధాలుగా నిలబడుతున్న నిరుద్యోగం పేదరికం ధరలపెరుగుదల రూపాయి విలువ పతనం అసమానతలను అదుపు చేయగలగాలి. 25 సంవత్సరాల దీర్ఘకాలిక లక్ష్యంతో వీటిని సాధించడం అసాధ్యం ఏమీ కాదు. భారత్ విశ్వగురువుగా ప్రపంచంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అడుగులు వేయడానికి కొవిడ్ లాంటి సంక్షోభ సమయంలో ఆర్థిక మాంద్య సమయంలో భారత్ వ్యవహరించిన తీరు రష్యా,ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఇజ్రాయిల్ హమాస్‌పై దాడులు చేసిన సమయంలో భారత్ అవలంబిస్తున్న తటస్థ విధానం ప్రపంచ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల వలన ప్రపంచ వాణిజ్యంలో ఎదుగుదల సహాయపడిందనే చెప్పాలి. భారతదేశం మిడిల్ ఇన్‌కంట్రాప్ నుండి బయటపడి డిజిటల్ ఎకానమీకి ప్రాధాన్యతనిస్తూ దేశంలో ఉన్న 40 శాతం యువశక్తిని ఉత్పాదకంగా ఉపయోగించుకోగలిగితే భారత్ తన లక్ష్యాన్ని సాధించే అవకాశం లేకపోలేదు.భారతదేశం అవలంబిస్తున్న విదేశాంగ విధానం కూడా ప్రపంచంలో భారత దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత బలంగా నిలబెడుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో అమెరికా, ఫ్రాన్స్,జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్ యూఎఈలు భారత్‌కి వ్యూహాత్మకమైన వ్యాపార భాగస్వాములుగా మారిన తరుణంలో అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్‌కి కలిసొస్తోందననే చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా భారత వ్యతిరేక శక్తులుగా చైనా, పాక్‌లే మిగిలిపోయాయి.భారత్ వ్యూహాత్మకంగా ఎదుగుతుందని ప్రపంచ ఆర్థికవ్యవస్థలో క్రియాశీలకంగా మారిందని చైనా స్టేట్ మీడియా ఏజెన్సీ అయిన గ్లోబల్ టైమ్స్ భారత ప్రగతిపై కథనాన్ని ప్రచురించిందంటే భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతిపథం వైపుకి వడివడిగా అడుగులువేస్తుందని చైనా కూడా ఒప్పుకున్నట్లుగానే భావించాలి. విజన్ ఇండియా 2047 కి భారత్ చేరుకోవాలంటే బలమైన రాజకీయ సంకల్పం ప్రజల సహకారం కూడా కావాలి.ప్రజలలో సాధించాలనే తపన (డిజైర్ టు డెవలప్) ఉండటంవల్లనే పాశ్చాత్యదేశాలు ప్రగతి పదంవైపు పయనించాయని ఆర్థికవేత్త హెగెన్ అభిప్రాయబడినారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్ష ప్రభుత్వం సంకల్పంనెరవేరాలని భారత దేశం దాల్ సరస్సులో వికసించిన కమలం లాగా వికసించాలని ఆశిద్దాం.♦

# ఇండో-ఇజ్రాయెల్ సంబంధాలు బలపడేనా?

డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రతిష్ట విస్తరించింది. రాబోయే ప్రపంచ దేశాల సంబంధాలన్నీ ఆసియా ఖండంలోనే నిర్ణయించబడతాయి. భారతదేశమేకాగా వివిధ దేశాల వాణిజ్యం, వ్యాపారం ఆర్థికం సంబంధాలన్నింటికి పరిష్కార నిర్ణయాలను తీర్చుటలో ముందుంటదనేది వాస్తవం. ప్రపంచ దేశాలు శాంతి సమాధానం, నిరీక్షణలన్నియు నిర్ణయాలకు భారత్‌వైపు చూస్తున్నాయి. వివిధ రకాలైన అంతర్జాతీయ రవాణాలో ఏర్పడిన ప్రతిబంధకాల పరిష్కారం అది ఆయిల్ రవాణా, వస్తువుల చేరవేత, ఎగుమతులు, దిగుమతుల అంశాలు ఆటంకం లేకుండా జరుగుటకు ఆయా దేశాలు భారత్‌వైపు చూస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో విధించిన రిస్ట్రిక్షన్ గాని, ఇజ్రాయెలు-హమాస్ యుద్ధంలో ఎర్రసముద్రము-సూయజ్ కాలువ రవాణా వద్ద తూర్పు-పశ్చిమ దేశాల ఫ్రీ-రవాణాను నడిపించుటకు ఆయా దేశాలు చివరకు పశ్చిమ దేశాలు కూడా భారత్ మధ్యవర్తిత్వాన్ని కోరుకుంటూన్నాయి. యుద్ధం వలన నిలిచిపోయిన, ఆగిపోయిన నౌకాయానం పునరుద్ధరించుటలో భారత్‌ను సహాయం కోరుట ఆ భారత్‌పై పెట్టుకొన్న నమ్మకాన్ని సూచించుతున్నాయి. భారత్ సంభాషణ దౌత్యాన్ని విజయంను ప్రపంచం గుర్తించింది. ఎర్రసముద్రంలో వస్తురవాణ నౌకలను నిలిపివేయడం వలన ఇరువైపు దేశాలు ఇబ్బందులను ఎదుర్కొవటమేకాక ఆహార వస్తువు కొరతను ఎదుర్కొంటున్నాయి. ఆ విషయాలలో భారత్‌ను మధ్యవర్తిత్వాన్ని వహించి డెడ్‌లాక్‌ను తొలగించమని కోరుతున్నాయి. ఆసియా ఖండంలోని దేశాలలోనే రాబోయే ప్రపంచ దేశాల నడక నిర్ణయించబడతాయి. నేరా నీతిశాస్త్రజ్ఞున్ని హెన్స్ మార్గంలో మాటలు నెరవేరుట జరుగుతున్న ఆసియా దేశమైన రష్యాకాని మధ్యఆసియా దేశాల సమస్యలు కానీ ఇండో-చైనా సమస్యలన్నింటికి పరిష్కారాన్ని భారత్ చూపగలదని ఆశించుతున్నాయి. ఆ క్రమంలోనే ప్రపంచ దేశాలకు ఇజ్రాయేలు దేశం అంటే భయముంది. ఇజ్రాయెల్ దేశం అటు యుద్ధంలోనైన, పరిష్కార నిర్ణయాలు చేయుటలోనైన ఇజ్రాయేలు ఎప్పుడు ఓడిపోదు. అటులనే భారత్ కూడా వివిధ దేశాల మధ్య సమస్య పరిష్కరించుటలో భారత్ విఫలము కాలేదు. అందుకే ఎర్రసముద్రంలో నిలిచిపోయిన సరుకుల రవాణా ఓడల కదలికలను పునరుద్ధరించేందుకు సహకరించాలని భారత్‌ను కోరాయి. అందుకు భారత్ అంగీకరించిన ప్రధాని మోడీ నాయకత్వంలోయుద్ధనౌకను పంపి ఆడెడ్‌లాక్‌ను తొలగించాలంటే భారత్ శక్తిని ప్రపంచ దౌత్యంలో ఎంతపెంచుకోంది అర్థం చేసుకొనవచ్చు. ఇజ్రాయేల్ దేశ పాలకులు యూదులు అన్నింటికి సమర్థులు వారిపై జరిగిన హమాస్ దాడిని తిప్పి కొట్టడంలో హమాస్,హిజ్బుల్లా ఉగ్రవాదులను అణచివేయుటతో చాకచక్యంగా వ్యవహరించుట ఇజ్రాయెల్‌ని మాతృత్వదేశంతో భారత్ ప్రధాని ఆధర్యంలో ఎన్నోనూతన చొరవ తీసుకొన్నాయి. విజయవంతంగా నడుస్తున్నాయి.ప్రధాని మోడీ, ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు మధ్య పరస్పర అవగాహన, సంబంధాలు ఉగ్రవాదులను అరికట్టుటలో ఎంతగాను ఉపయోగపడుతున్నాయి. ప్రధాని మోడీ ఉగ్రవాదనిర్మూలన ప్రతిపాదలు అటు అమెరికా, ఐక్యరాజ్య సమితి అన్నిదేశాలు కూడా అంగీకరించే దిశగా పనిచేస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు ఇజ్రాయెల్ చుట్టు ఉన్న ఉగ్రవాద సంస్థలు హమాస్,హుజ్బుల్లాలు,జాషే మహ్మద్, తాలిబన్, ఐఎస్ఇలుకు లింకులున్నాయి అందువలనే ఈ ఉగ్రవాద సంస్థలు ముఖ్యంగా హమాస్‌ను ఇజ్రాయెల్‌లకు రాబోయే కాలంలో కూడా తనపై దాడులు చేయకుండా నాశనం చేయాలని ఇజ్రాయెల్ ఐ.డి.ఎఫ్. ఇజ్రాయేలు డిఫెన్స్ సర్వీసెస్‌టార్గెట్ పెట్టుకొన్నాయి. అందుకు మోస్సాద్ అంతర్జాతీయ ఒపీనియ కూడగడుతుంది. హమాస్‌కు అరబ్బు దేశాలు సహాయపడి టన్నెల్ మార్గాలునిర్మించి దాని ద్వారా ఇజ్రాయెల్ దేశమే లేకుండా చేయాలని హమాస్ ఉద్దేశం. అందుకు ప్రోత్సాహం రష్యా ఆయుధాలలో ఇరాన్‌కు తోడ్పతుంది. భారత్ ఇజ్రాయెల్‌లో సాంకేతిక, కంప్యూటర్ సంబంధాలు పెట్టుకుని ఆ టెక్నాజీ సహాయంతోనే పెగానిస్ మిన్స్, ఆయుధ సామాగ్రితో తనను తాను ఉగ్రవాదం నుంచి దూరం చేసేందుకు ప్రధాన మంత్రి సలహాదారు అజీత్ రావత్ ఇజ్రాయెల్‌ను దర్శించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విదేశీ గడ్డపై కుట్ర కూడా అణచివేయులకు ప్రణాళికబద్ధంగాపోతుంది.ముఖ్యంగా ఖలిస్తాన్ ప్రత్యేకవాదులు నాలుగు దశాబ్దాల తరువాత తిరిగి వేచి ఇండియాను దెబ్బతీసున్నారు. ముఖ్యంగా ఇండియా పరువు విదేశీ గడ్డపై పాడుచేయుటకుపొంచి ఉన్నాయి. వాటిని తరిమికొట్టాలి. భారత్ విధానాలు గతంలో వలె ఆచితూచి వేయడం కాదు. నిర్ణయాలు త్వరతగతిన తీసుకొని కౌంటర్ ఇచ్చుతున్నది. ఇజ్రాయెల్ డిఫెన్సన టెక్నాలజీని పొందుకోడానికి టెల్‌ఆవీవ్‌తో ఒప్పందాలను రెండు దేశాలు కుదుర్చుకున్నాయి. భారత ప్రధాని ఆహ్వానంతో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు వారి బృందం 2022 రిపబ్లిక్ డేకి ఇండియా వచ్చారు. ప్రధాని రాకతో భారత్ ఇజ్రాయెలీల మధ్య వ్యవసాయా రిసెర్చ్ - డెవలప్‌మెంట్‌పై పలు ఒప్పందాలు కుదిరాయి.డిఫెన్స్, ఎలక్ట్రానిక్ రంగంలోకూడా రెండు దేశాల మధ్య ఆయుధ టెక్నాలజీ మార్పులు జరిగాయి. అంతకు ముందు 2014-15 నుంచి ఇజ్రాయెలు సాంకేతిక రంగంలో సూక్ష్మ సాంకేతిక, ఒప్పందాలు, టెలికమ్ సెక్టార్‌లో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. రక్షణ మంత్రి 2014-15లో ఇజ్రాయెల్ సందర్శించి పలు పెట్టుబడి ఇక్విప్‌మెంట్ సరఫరా మనకు తగిన సమయాలలో మద్దతుగా నిలబడి తమ సేవలు దేశ రక్షణకు ఉపయోగించాలి. అదే రీతి ఇజ్రాయెల్ ప్రధానితన శక్తిని ఉగ్రవాదాన్ని ఆసియా ఆ దేశాలలో అరికట్టాలని ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ప్రధాని మోడీ 2022 చివరలో టెల్‌ఆవీవ్ సందర్శించి ఆ దేశంలో ఒప్పందాలు చేసుకొన్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు ఖండించాయి. ఇలాంటి సంఘటన జరుగకుండా ఇజ్రాయెల్‌కు మద్దతులో ఇండియా హద్దులలో నిఘానుపెంచింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతోమొదట ఇజ్రాయెలు(దాడులకు గురైన దేశం)కు మద్దతు ప్రకటించి ఆ తరువాత ఉపసంహరించుకొని పాలస్తీయులకు మద్దతుని మార్చుకుంది. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంను అన్నిదేశాలు ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య యుద్ధం ముగింపును కోరుకుంటుంది.ఏది ఏమైనా భారత్ ప్రధాని మోడీ నాయకత్వాన ఇజ్రాయెల్‌లో సంబంధాలు బలపడ్డాయి. ♦



సత్తెనపల్లి టిడిపి అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణ ఖరారు: వివరాలులోపలి పేజీల్లో

# రేషన్ బియ్యం పట్టివేత

నందిగామ జనవరి 10 ప్రభాత వార్త : నందిగామ పట్టణంలో గల చెరువు బజారుకు చెందిన శివ అక్రమంగా 5కింటీల రేషన్ బియ్యాన్ని తన ఆటోలో తొలగిస్తుండగా డిటీ కే రామ్మూర్తి రెడ్డి రేషన్ బియ్యాన్ని బుధవారం పట్టుకున్నారు. ఎక్కడి నుండి ఈ రేషన్ బియ్యాన్ని తీసుకువస్తున్నావని డీటీ శివని ప్రశ్నించగా వెంటనే శివ రోడ్డుపైనే ఆటోలో తీసుకువస్తున్న రేషన్ బియ్యాన్ని అక్కడిక్కడే పడవేసి ఆటోను తీసుకొని పరారైనట్లు డిటీ తెలియపరిచారు. ఈ శివ అతను రేషన్



బియ్యాన్ని అక్రమంగా సమీప ప్రజల దగ్గర కొనుగోలు చేసి రేషన్ బియ్యాన్ని తరలిస్తుంటాడని సమాచారాన్ని అక్కడ ప్రజలు అందజేశారు. శివ అను వ్యక్తి ఎప్పుడు రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు పేదల వద్ద నుండి కొని అధిక రేటికి అమ్ముకొని అక్రమ రేషన్ బియ్యం మాఫియా ముఠాకి అమ్ముతుంటాడని సమాచారం. ఇలా నందిగామ నియోజిక వర్గంలో అనేక చోట్ల కొంతమంది ముఠాగా ఏర్పడి పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దొరలవలే దోచుకొని అక్రమ ధనార్జనే ధ్యేయంగా బ్రతుకుతున్నారు. అక్రమ రేషన్ ముఠా మాఫీయా ప్రభుత్వ అధికారుల కళ్ళు కప్పి వాళ్ళ వ్యాపారాన్ని సజావుగా సాగించుకుంటున్నారు. అన్న దీనికి ఇది ఒక నిదర్శనం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఈ రేషన్ బియ్యాన్ని రేషన్ మాఫియా ముఠా తక్కువ ధరలకు పేదల వద్ద నుండి కొని వాళ్ళు ఇష్టానుసారంగా పేదలు తినే రేషన్ వద్ద నుండి కొని ఇష్టానుసారంగా అమ్ముకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఈ మాఫియాని అరికట్టాలని అక్కడ ఉన్నటువంటి ప్రజలు కోరుతున్నారు. ఇక్కడున్న ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని నందిగామ డిటీ అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్నిఆటో పై దాడి చేసి ఇక్కడ ఉన్నటువంటి ఐదు క్వొంటాళ్ల బియ్యాన్ని స్వాదీనపరచుకొని, భద్రత నిమిత్తం, షాప్ నెంబర్ 5 కు తరలిస్తున్నారని తెలియజేశారు. కేసు నమోదు చేసి భద్రతాపరమైన చర్యలు చేపడతారని ఐదు క్వింటాల బియ్యాన్ని షాప్ నెంబర్ ఐదుకు తరలిస్తున్నారని డిటీ రామ్మూర్తి రెడ్డి తెలియజేశారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

వత్సవాయి జనవరి 10 ప్రభాత వార్త : వత్సవాయి మండలం, గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజక వర్గం తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, నెల్లూరి శ్రీనివాసరావు, చిట్టూరి రమేష్, నెల్లూరి కోటేశ్వరరావు, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, కనతాల రామకృష్ణ, ఉప్పుగండ్ల వెంకటేశ్వరరావు, నరమనేని శ్రీనివాసరావు, నెల్లూరి చిన్న శ్రీను,చెన్న బాలకృష్ణ, బొల్లా వెంకటేశ్వరరావు, వడ్లమూడి అజేష్, కొసులు లక్ష్మణ్, కనతాల పెద్ద నారాయణ, షేక్ సైదా, షేక్ దూద్యే, నంబూరి నగేష్, ఇస్లావత్ వెంకట్, ఏసుపోగు నాగేశ్వరరావు, కొలికపోగు బాబు, దొడ్డ గోపాలరావు, రాయబారపు చిన్న కిరణ్,షేక్ బాషా, షేక్ సుభాని, షేక్ సొంద్, పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, షేక్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## అతావుల్లా బాబా సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి

వేమూరు, జనవరి 10, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ అండ్ దర్గా బాబె ఎ బాగ్దాద్‌ను మంగళవారం రాత్రి గుంటూరు జిల్లా వేమూరు మండలం జంపనిలోని ఎబిఎస్‌టిఎ దర్బార్ ఫౌండర్ అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషా తాజ్



ఖాదరీ సందర్శించారు. ఈ సందర్భంగా దర్బార్ అండ్ దర్గా నిర్వాహకులు 'నిజాంబ'కు దర్బార్ అండ్ దర్గా సాంప్రదాయ ప్రకారం ఘనంగా సన్మానించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నిజాంబ అలుపెరుగని అన్నదాత, నఖీబుల్ ఔలియా సూఫీ మహాత్మ హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా దర్గాను అమ్మాజాన్ దర్గాను దర్శించుకుని చాదర్, ఈతర్, పూలు సమర్పించి ప్రత్యేక దువా (వేడుకోలు) నిర్వహించారు. అలుపెరుగని అన్నదాత అతావుల్లా బాబా ఆధ్యాత్మిక రంగంలో సామాజిక సేవా రంగంలో చేసిన సేవలు మరువలేమని, మానవ సేవే మాధవ సేవ అని పేదలకు సేవ చేయడం తల్లిదండ్రులను సేవించడం ద్వారా భగవంతుడిని ఏవించినట్లేనని అందువల్ల బాబా బోధనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని 'నిజాంబ' అన్నారు.

## కాపులకు ప్రాధాన్యత ఇచ్చింది తెదేపానే

గుంటూరు, జనవరి 10,ప్రభాతవార్త : కాపులకు తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి రాస్ట్రాన్ని సర్వనాశనం చేశారని,అప్పులు తెచ్చుకుంటేగానీ ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో జగన్‌రెడ్డి ఉన్నారని ఎద్దేవ చేశారు. తెలుగుదేశం పార్టీ హాయాంలో



రూ.4200కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. కాపుల కోసం కాపు కారొ ్పరేషన్ ఏర్పాటు చేసి ఎందరో కాపులకు అండగా నిలిచారన్నారు. 2,11,099మంది లబ్దిదారులకు రూ.2918కోట్ల స్వయం ఉపాధి రుణాలను అందజేశారు. విదేశీ విద్య దీవెన పథకం క్రింద రాష్ట్రవ్యాప్తంగా 1892మందికి, ఒక్కొక్కరికి రూ.10లక్షలతో పాటుగా, విమానటికెట్ ను కూడా ఉచితంగా విద్యార్థులకు మంజూరు చేయడం జరిగింది. యర్రగోపు నాగేశ్వరరావు, బొక్కిసమ్ శివరామ్ లు మాట్లాడుతూ కాపుల సంక్షేమం కోరుకుంటూ కాపు కారొ ్పరేషన్ ఏర్పాటుచేసి ఓట్‌ఆన్ బడ్జెట్‌లో 2014-2019వరకు రూ.4200కోట్లు కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి వివిధ సంక్షేమ, అభివృద్ధి కొరకు నిధులను కేటాయించిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరొకసారి మనమందరం కూడా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కాపు కులాన్ని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి మాలో మాకు గొడవలు పెట్టి కాపులను విచ్చినం ప్రయత్నం చేసు ్తన్నారు కనుక కాపులందరూ ఏ ప్రభుత్వం అయితే సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించిందో ఆ ప్రభుత్వం అయిన తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోనికి తీసుకొచ్చేదానికి ప్రతిఒక్క కాపు సోదరులు కూడా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో చింతకాయల రామారావు, మేకల బాబురావు, అడపా ప్రసాద్ బాబురావు, కన్నసాని బాజీ, తాడివాక సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుతో ఉజ్వల భవిత

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 10,ప్రభాతవార్త : వర్సిటీలో ఏర్పాటుచేసిన ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చేసిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఏఎన్యూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటిలోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఈ ఏడాది నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కోర్సు పట్ల అవగాహన, కోర్సు పూర్తిచేసిన తర్వాత ఉండే అవకాశాలను తెలియజేసేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విభాగాధిపతి డాక్టర్ భట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా విసి రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యాలు గల విద్యార్థులకు ఉద్యోగాలు వస్తున్నాయని ఆ నైపుణ్యాలను అందిపుచ్చుకునే క్రమంలో చదువుతున్న కోర్సు పట్ల అవగాహన, మెళకువలు నేర్చుకోవాలన్నారు. రెండేళ్ళ కోరుసలో బోధనతోపాటు అనేక అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపరాణి, కోర్సు ఉద్దేశాలను వివరించారు. విభాగాధిపతి నాగరాజు మాట్లాడుతూ రెండేళ్ళ ఈ కోర్సులో బోధించే బోధనా వివరాలను, సబ్జెక్టులను విశదీకరించారు. కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్, జి.డెవిడ్‌రాజు, డాక్టర్ సాధిక్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త

## సాండ్ స్టోన్ పాలిషింగ్ పనులు సత్వరమే పూర్తి చేయండి : చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి

విజయవాడ కార్పొరేషన్, జనవరి 10,ప్రభాతవార్త: అంబేద్కర్ స్మృతివనం ముఖద్వారం నందు సాండ్ స్టోన్ పాలిషింగ్ పనులు సత్వరమే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ప్రాజెక్ట్ మేనేజర్లను ఆదేశించారు. బుధవారం ఆమె మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి స్వరాజ్య మైదానంలో నిర్మిస్తున్న అంబేద్కర్ స్మృతివనం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అంబేద్కర్ స్మృతివనం లోని మ్యూజియంలో ప్రదర్శించే ఛాయాచిత్రాలు, కళాఖండాలు అంబేద్కర్ తన చిన్నతనంలో చేసిన కృషిని, దేశంలో అత్యంత గౌరవమైన నాయకునిగా మారడానికి తన మార్గంలో ఏ విధంగా అడ్డంకులను అధిగమించారో తెలియచేస్తాయని, అంబేద్కర్ జీవితంలో ముఖ్యమైన సంఘటనను ప్రదర్శించడానికి పార్కు వద్ద ఆధునిక ఎయిర్ కండీషన్ థియేటర్, మ్యూజియం, లైబ్రరీ సిద్దంగా ఉన్నాయన్నారు. నాణ్యతా ప్రమాణాలు లోపించకుండా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.

## మంత్రి బొత్స సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన విసి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 10,ప్రభాతవార్త : వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మాట మంత్రి" కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటికి వచ్చిన మంత్రి బొత్సను విసి పుష్పగుచ్ఛంతో ఆహ్వానించి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయానికి చెందిన పలు అభివృద్ధి అంశాలను మంత్రి బొత్సకు విసి వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, పరిశోధన, మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా



మంత్రి మాట్లా డుతూ నాగార్జున విశ్వవిద్యా లయానికి ప్రత్యేకత ఉందని దినదినా భివృద్ధి చెందుతుందన్నారు. బోధన, పరిశోధన, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొపెసర్ బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపరాణి, వర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

## మంచినీటి శుద్ధీకరణ ప్లాంట్ ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 10,ప్రభాతవార్త : వర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ప్రారంభించారు. సుమారు రూ.40లక్షల నిధులతో ఈ ప్లాంట్ ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విసి స్విచ్‌ఆన్ చేసి



ప్లాంట్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వర్సిటీ ఎప ్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఇంజనీర్ కుమార్‌రాజా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.సుబ్బారావు, జేఈఈ అప్పారావు లు ప్లాంట్ వివరాలను విసి రాజశేఖర్‌కు వివరించారు. ఐదు రకాల ఫిల్టరైజేషన్ తర్వాత తాగునీటి కి నీటిని పంపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి, ఓఎస్‌డి ప్రొఫెసర్ కె.సునీత, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, అంబేడ్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.అ బ్రహాం లింకన్, దూరవిద్య పరీక్షలు కోఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్, బాలుర వసతి గృహాల చీఫ్ వార్డన్ ప్రొఫెసర్ నాగరాజు, అడిషనల్ వార్డెన్ బాల మురళీ, ప్రొఫెసర్ ఆర్ రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 10,ప్రభాతవార్త : నగరపాలక సంస్థ వెంగళరావు నగర్ గర్ల్స్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను హెచ్‌ఎం పి.రమేష్ జెండా ఆవిష్కరించి ప్రారంభించగా విద్యార్థులందరూ, వారి తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ వారు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లీం, క్రిస్ ్టయన్ అనే బేధం



లేకుండా విద్యార్థులందరూ తెలుగు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు రావడం జరిగింది, ముగ్గుల పోటీలు, గాలి పటాల ఎగరవేత పోటీల్లో పాల్గొన్నారు. విద్యా కమిటీ చైర్మన్ చందు పవన్‌కుమార్, మెంబర్లు ఆరుమళ్ళ చెంచు, తాడిగిరి పీటర్‌పాల్, జంగం యోహోషువా, రావినూతల సుహాసిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాస్టారు, గణేష్‌మాస్టారు, వెంకటేశ్వర మాస్టారు సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. టి.రాజ్యలక్ష్మి టీచర్ కృతజ్ఞతలతో సంబరాలు ముగిశాయి.

## ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాలు

గుంటూరు కల్చరల్, జనవరి 10,ప్రభాతవార్త : కెఆర్‌కె ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కళాపరిషత్ 19వ నాటకోత్సవాలు ఈనెల 17నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ప్రధాన కార్యదర్శి కాట్రగడ్డ రామకృష ్ణప్రసాద్ తెలిపారు. బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేదయ్య కళావేదికపై ఈ ఉత్సవాలు జరుపుతామన్నారు. తొలిరోజు 17సాయంత్రం కరూ ్నలు లలిత కళాసమితి శ్రీకృష్ణ కమలపాలిక పద్యనాటకం, 18సాయంత్రం హైదరాబాద్ వారి తెలుగు వైభవం నాటిక, 19సాయంత్రం సురభి వారి మయాబజార్ పద్యనాటకం ప్రదర్శితమవుతాయని తెలిపారు. ఈ సందర ్భంగా గింజుపల్లి శివప్రసాద్‌ను సత్కరిస్తామన్నారు.

## యార్డుకు 72వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, జనవరి 10, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 72,053 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 70,571 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 41,837 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 20,000వరకు, ఐదవ నంబర్ రకం రూ.9,000నుంచి 17,500 వరకు, 273 నంబర్ రకం రూ.10,000 నుంచి రూ.16,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 20,000 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.22,700వరకు, బాడిగి రూ.8,500 నుంచి 23,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.13,000 వరకు ధరపలికింది.

## ఉరితాళ్లతో అంగన్‌వాడీల వినూత్న నిరసన

నందిగామ జనవరి 10 ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పరిష్కరించకుండా అంగన్వాడీల మీద ఎస్మా చట్టంతీసుకొచ్చి నిర్భంధాలు ప్రయోగిస్తున్నారు. ఉద్యోగాలు తొలగిస్తామని నోటీసులు తయారుచసి అధికారి చేత బెదిరిస్తా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 రోజుల నుండి



అంగన్వాడీల సమ్మె చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గానీ, ఎక్కడా కూడా అంగన్వాడీ సమస్యల గురించి మాట్లాడకుండా ఎన్నికల్లో సమీపిస్తున్న సమయంలో సీట్లు ఉంటాయో పోతాయనిఆందోళనలో ఉన్నారు. తప్ప ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఈ రోజు నాయకులు లేరని ఈ సమ్మె సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అంగన్వాడీ సమస్యను తక్షణమే ఎమ్మెల్యేలు మంత్రులు జోక్యం చేసుకొని అంగన్వాడీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియాలని ఉరితాడుతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి కొల్లి సరళ, వెంకట్రావమ్మ, లక్ష్మి, సుజాత, పిచ్చిమ్మ, వనిత, వేణు, ఖాచ్చయిని, వాణి, రాణి, విజయ, దుర్గ, వాసవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్లపై జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 10,ప్రభాతవార్త : వరి ్సటీ మహిళా అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13,14తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు మహిళా అధ్యాయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కెవి శాంతిశ్రీ తెలిపారు. ఈ మేరకు బుధవారం సదస్సు బ్రోచర్‌ను వైస్ చాన్సలర్ ప్రొపెసర్ పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాంతిశ్రీ మాట్లాడుతూ చట్టసభలో మహిళా రిజర్వేషన్ రాజకీయ సాధికారతకు ఒక కొలమానం అనే అంశంపై



రెండురోజులుపాటు ఈ సదస్సు జరుగుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన తరుణంలో ఫిబ్రవరి 13న జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సదస ్సను ఏర్పాటుచేసినట్లు వివరించారు. సదస్సుకు పరిశోధన పత్రాలు సమరి ్పంచేవారు ఫిబ్రవరి 1వ తేది లోగా పరిశోధనా పత్రాలను పంపాలని సూచించారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో గాని, మహిళా అధ్యయన కేంద్ర విభాగాన్ని సంప్రదించాలని శాంతిశ్రీ పేర్కొన్నారు. బ్రోచర్ ఆవిష్కరణలో ఆర్ట్ ్స కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ స్వరూపరాణి, అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ వై.అశోక్‌కుమార్, సోషియాలజి విభాగాధిపతి ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, ఎకనామిక్స్ విభాగాధిపతి సిడిసి డీన్ ప్రొపెసర్ కె.మధుబాబు, దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ కె.సోమశేఖర్, విభాగం సిబ్బంది డాక్టర్ సిహెచ్ జ్యోతి, సయ్యద్ మీరా షరీఫ్, బ్రాహ్మరెడ్డి, పరిశోధకులు కృష్ణనాయక్, శాంసన్, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని ముగ్గురు దుర్మరణం

ఎ కొండూరు, జనవరి 10, ప్రభాతవార్త :తిరువూరు ప్రాంతీయ రహదారి (30)పై పై ఎన్‌టిఆర్‌జిల్లా ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామం వినగరప వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. ఎస్‌ఐ రాజులపాటి అంకారావు కథనం ప్రకారం మైలవరం వైపు నుండబి తిరువూరు వైపు వెళుతున్న టిప్పర్ మైలవరం వైపు వెళుతున్న బైకిస్ట్‌ను ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరువ్యక్తులు ఒక మహిళ ముగ్గురు స్పాట్‌లో మృతిచెందినట్లు ఎస్‌ఐ అంకారావు తెలిపారు. ప్రమాద స్థలాన్ని ఎస్‌ఐ సందర్శించి మృతుల వివరాలను సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. మృతుల వివరాలింకా రాలేదని ఎస్‌ఐ తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## బహుజనుల సత్తా చాటుదాం.

ఎ కొండూరు, జనవరి 10, ప్రభాతవార్త :బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ బిఎస్‌పి అబ్యర్థి లక్కెపోగు వందన కుమార్ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రేపూడి తండా గ్రామంలో గిరిజనులను కలుకుకోవడంతో పాటు ఈ సందర్భంగా రేపూడి తండాలోని కాకా హోటల్ యజమాని సోనాబాయి హోటల్‌కెళ్ళి తెల్లవారు జామునే బ్రేక్‌ఫాస్ట్ నిర్వహించి తన ప్రచారం ప్రారంభించారు. బిఎస్‌పి గెలిపించుకుని బహుజనుల సత్తాను నిరూపించాలని కోరారు.

## తమ్మినేని వెంకటయ్య సేవలు మరువలేనివి :

వత్సవాయి జనవరి 10 ప్రభాత వార్త : వత్సవాయి తమ్మినేని వెంకటయ్య సేవలు మరువలేనివి, రైతు సంఘం పోరాటంలో తమ్మినేని వెంకటయనయ సేవలు మరువలేని అని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మన్నెపూడి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో క్రీస్తూ శేషులు కామ్రేడ్ తమ్మినేని వెంకటయనయ 22వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సెంటర్లో సీపీఎంపార్టీ జెండాను మండపూడి రామచంద్రయనయ ఎగరవేశారు. స్థూఫాల వదనద పార్టీ జెండాను తమ్మినేని రమేషన ఎగరవేశారు.

## తెలంగాణ మద్యం పట్టివేత

కంచికచర్ల జనవరి 10 ప్రభాత వార్త : సీఐ నాగేంద్ర కుమార్ ఆదేశాల మేరకు కీసర టోల్‌ప్లాజా వద్ద వాహనాలను బుదవారం ఎస్సై సుబ్రమణ్యంతమ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలోని భాగంగా హైదరాబాద్ నుండి పాలకొల్లు వెళ్తున్న కారును ఆపీ తనిఖీ చేయగా ఆ కారు నందు7 లీటర్ల తెలంగాణ మద్యం కలిగి వుండడంతో వాటిని ఎస్సై స్వాధీనం పరచుకొని వారిపై కేసు నమోదు చేసి కారును స్టేషన్‌కు తరలించినట్లుఎస్సై తెలిపారు.

## జగన్ పాలనతో రాష్టం పూర్తిగా నిర్వీర్యం : మాజీ ఎమ్మెల్యే తంగిరాల

కంచికచర్ల జనవరి 10 ప్రభాత వార్త : రాష్ట్రంలో అన్ని రంగాలను నిర్వీర్యంచేసిన ఘనతరాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆరోపించారు. కంచికచర్ల పట్టణ పరిధిలోని మోడల్ కాలనీ నందు బుధవారం దేశం నాయకులతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమంచేపట్టారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన మాజీ ఎమ్మెలేనయ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాలను నిర్వీర్యం చేయటమే కాక రాష్ట్రాన్ని అన్ని విధాల దివాలా తీయించారన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర సర్వముఖభివృద్ధికి నిరంతరం ఒక శ్రామికుడి లాగా శ్రమించి ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తే ఈ జగన్ రెడ్డి పరిపాలనలో నేడు ఏపీనీ ఆంధ్ర ప్రదేశ్ను అప్పులలో కూరుకుపోయేలా చేశారని మాజీ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. బడుగు బలహీనవర్గాల వారి కుటుంటాలజీవితాలలో వెలుగులు నింపేందుకు చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ద్వారా ఐదు పథకాలను ప్రవేశపెట్టారని అవి రాష్ట్ర ప్రజలకు ఎంతగానో దోహదపడతాయనీమాజీ ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. బాబు ఎన్నికల్లో టిడిపీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేద్దాం మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని మాజీ ఎమ్మెల్యే సౌమ్య ప్రజలకు పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో విధ్వంసమే తప్ప అభివృద్ధి లేదు

చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సైకో జగన్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడుప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దర్శి పట్టణంలో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల ప్రదర్శన పోటీలలో మంగళవారం రాత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసం తప్ప, అభివృద్ధి ఎక్కడా కనిపించడంలేదని విమర్శించారు. తల్లిని, చెల్లిని గౌరవించని జగన్ రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తారని ప్రత్తిపాటి అన్నారు. దర్శిలో భారీగా ఎడ్ల ప్రదర్శన పోటీలను నిర్వహించిన వెంకట్‌ను అభినందించారు. న్యూ కేటగిరి పోటీలలో గెలుపొందిన ఎడ్ల జత యజమానులకు ప్రత్తిపాటి బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి అందుకున్న ఎడ్లజత యజమాని అయిన వెంకట్‌కు బుల్లెట్ మోటార్‌సైకిల్‌ను బహుకరించారు. మిగిలిన వారికి నగదు బహుమతలతోపాటు జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాస్టర్‌మైండ్ పాఠశాల ముగ్గులపోటీలు



చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: పట్టణంలోని మాస్టర్‌మైండ్స్ పాఠశాల యాజమాన్యం బుధవారం నిర్వహించిన ముగ్గులపోటీలను చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు, ఒయాసిస్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, విశేషాలు, విలువల గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ తమీమ్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'చైతన్య లిటిల్స్'లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: పట్టణంలోని గాంధీపేటలో ఉన్న చైతన్యలిటిల్స్ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణతోపాటు క్రీడా మైదానాన్ని అంతా కొబ్బరిఆకులు, మామిడి తోరణాలు, చెరుకుగడలు, పూలదండలతో పల్లెటూరి వాతావరణం ప్రతిబింబించేలా అలంకరించారు. అదేవిధంగా పూరిగుడిసె, ఆవు, భోగికుండలు, హరిదాసులు, గంగిరెద్దులు, పందెపుకోళ్ల అకృతులను అత్యద్భుతంగా తయారుచేసి ఆవరణంలో ఉంచారు. తొలుత శివుని విగ్రహనికి పూజలుచేసి సంబరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు, ఒయాసిస్ కార్యదర్శి కరణం విజయలక్ష్మి,పి రమాదేవి, పాఠశాల డైరక్టర్ ఈదర వెంకటగిరిష్‌బాబు, ప్రిన్సిపల్ డివి లక్ష్మి తదితరులు పాల్గొని పండుగ విశేషాలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు.



**వేద పాఠశాలలో..**



చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: పట్టణంలోని వేదపాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు హరిదాసు, పల్లెపడుచులు, రైతుల వేషదారణలతో అందరిని ఆకట్టుకున్నారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేసి సంక్రాంతి పండుగను గుర్తుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సి స్వరూప పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియచేశారు. ప్రిన్సిపల్ డి వాణి ఈ సందర్భంగా నిర్వహించిన పలుపోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జోసఫ్, ఆపరేషనల్ డైరక్టర్ జోసప్, టీనా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**'మోడరన్ స్టెల్లార్ 'లో...**



చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణఅంతా కొబ్బరి ఆకులు, మామిడితోరణాలు చెరుకు గడలతో వైభవంగా అలంకరించారు. భోగిమంటలు వేసి గొబ్బియళ్లో అంటూ ఆడిపాడారు. కొత్త బియ్యంతో పొంగళ్లు చేశారు. ఈ సందర్భంగా రంగవల్లుల పోటీలను నిర్వహించారు. చిన్నారులు హరిదాసువేషాలతో, వెంకటేశ్వరస్వామి, గోదాదేవి వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్ పాల్గొని సంక్రాంతి పండుగ విశేషాలను, సంస్కృతి గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, విద్యాసంస్థల డైరక్టర్ చేబ్రోలు సుజాత, ప్రత్యూష, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్త మృతికి నివాళి

నాదెండ్ల, జనవరి10, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త యడవల్లి సుబ్బారావు బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి సుబ్బారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



# 'సెయింట్ ఛార్లెస్'లో ఆటలపోటీల ప్రారంభం

చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: శారీరకంగా, మానసికంగా పిల్లలు ఎదగటానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పట్టణ ఎస్ఐ ఎల్ లోకేశ్వరరావు అన్నారు. బుధవారంపట్టణంలోని సెయింట్ ఛార్లెస్ పాఠశాలనందు 57వ వార్షికోత్సవ ఆటలపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించన సభకు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సుందరి అధ్యక్షత వహించారు. పలుపోటీలను విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించారు. ఉపాధ్యాయుల, విద్యార్థులు కలసి తయారుచేసిన స్టాల్స్ అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరి, విమల, ఆంథోనమ్మ, పిఈటిలు శేఖర్, ఆనంద్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



# 14న ఎస్‌సివిఎస్ కళాశాల పూర్వవిద్యార్థుల సమావేశం

చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: పట్టణంలోని ఎస్‌సివిఎస్, డిఆర్‌ఎన్‌ఎస్‌సివియస్ కళాశాల పూర్వవిద్యార్థుల సమావేశాన్ని ఈ నెల 14వ తేదీన ఎస్‌సివిఎస్ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు పూర్వవిద్యార్థుల సొసైటీ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించన సమావేశంలో పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు సాదినేని కోటేశ్వరరావు, శ్రీరాం చలపతిరావు, టివి కిషోర్, శీలం నాగేశ్వరరావు, ధూళిపాళ్ల శ్రీకాంత్, చేబ్రోలు మహేష్, షేక్ వహాబ్, ఆరాద్యుల రామకృష్ణ, హరిదాసుల శ్రీనివాసరావు, అడపా రవికుమార్, విజయకుమార్, తోట శ్రీనివాసరావు, కత్తి వెంకటేశ్వర్లు, ఆర్‌విఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ పార్వతి, యం విజయ, అన్నపరెడ్డి నాగలక్ష్మి, ఎస్ వెంకయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మదమంచి వెంకటేశ్వరరావు, విసిహెచ్‌కె ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14వతేదిన ఈ కళాశాలలో చదివిన పూర్వవిద్యార్థులు ఎక్కడ ఉన్నా సమావేశంలో పాల్గొనాలని వారు కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# మండలంలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

రొంపిచర్ల, జనవరి 10 ప్రభాతవార్త : మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో బుధవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి బాబు ష్యూరిటీని ప్రజలకు వివరించారు. మిని మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజల భవితకు తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు వంటి నాయకుడిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన రాష్ట్రాన్ని బాగు చేస్తే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్తుందన్నారు. అధికారపార్టీ మొత్తం అవినీతిమయంగా మారిందన్నారు. అవినీతి రహిత ఆంధ్రప్రదేశ్ కావాలంటే ప్రతి ఒక్కరూ సైనికులుగా మారి వైకాపాను ఓడించాలన్నారు. అదే విధంగా నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, పులుకూరి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.




**టిడిపి సీనియర్ నాయకులను కలిసిన డాక్టర్ అరవింద్‌బాబు.**

టిడిపి సీనియర్ నాయకులు, పట్టణ ప్రముఖులను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే ఎన ఇనకల్లో సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు. నరసరావుపేట పట్టణ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలోని వివిధ అంశాలను వారితో ఆయన చర్చించారు. టిడిపిని గెలిపించుకుంటే అవినీతి రహిత నరసరావుపేట సాధ్యమవుతుందని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఆయన కలిసిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు రామారావు, అట్ల చిన్నవెంకటరెడ్డి, ఊరా భాస్కరరావు, పొన్నపాటి ఈశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇండో- ఇజ్రాయేల్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన

నకరికల్లు, జనవరి 10 ప్రభాతవార్త : ఇండో- ఇజ్రాయేల్ ప్రాజెక్ట్ శంఖుస్థాపన కార్యక్రమాన్ని మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానిఇక ఇజ్రాయేల్ దేశ ప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, మంత్రులు అంబటి రాంబాబు, కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. రూ.10 కోట్ల వ్యయంతో 25.57 ఎకరాల విస్తీర్ణంతో ఇండో - ఇజ్రాయేల్ సామర్థత కేంద్రం నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రులు, కలెక్టర్, ఎం.పి, ఎమ్మెల్యేలు మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం చేస్తున్నటువంటి వివిధ కార్యక్రమాలను రైతులకు వివరించారు. మిర్చిలోని వివిధ రకాల వంగడాలను ఛాయ చిత్రాల ద్వారా ప్రదర్శించారు. ఇటువంటి కేంద్రాల ఏర్పాటు వలన రైతులకు ఆధునిక విధానాలు, శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నీటికొరత ఎక్కువగా ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అధిక దిగుబడులను ఇజ్రాయేల్ రైతాంగం పొందుతుందని వారు తెలియజేశారు. రైతులు వరి వంగడంతో పాటు ఉద్యాన పంటలను సాగు చేసి అధిక దిగుబడులను, ఆదాయాన్ని పొందాలని సూచించారు. ఇస్రాయేల్ వంటి చిన్న దేశంలో టెక్నాలజీతో రైతులు సాధిస్తున్న విజయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇజ్రాయేల్ రాయభారి నోరిగిలాని మాట్లాడుతూ భారత్ - ఇస్రాయేల్ సత్సంబంధాలు కొనసాగుతాయన్నారు. రాష్ట్రంలో ఇటువంటి కేంద్రం రెండవదని తెలిపారు. భవిష్యత్తులో మరో 14 కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జేసి శ్యామ్‌ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా అధికారులు శ్రీధర్, బెన్ని పాల్గొన్నారు.



# మండలస్థాయి ఆడుదాం - ఆంధ్రా పోటీలు


నరసరావుపేట, జనవరి 10 ప్రభాతవార్త : నియోజకవర్గంలో మండలస్థాయి ఆడుదాం - ఆంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. స్థానిక శంకరభారతీపురం జెడ్పీ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి ఆరోగ్యం కోసం సిఎం వై.ఎస్.జగన మోహన్‌రెడ్డి అద్భుతమైనటువంటి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ శారీరక శ్రమ ఎంతో అవసరమన్నారు. విద్యార్థి దశ నుండి ఏ వయస్సు వారైనా ఈ పోటీలలో పాల్గొనేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయితో పాటు విజేతలను జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. విజేతలకు భారీగా ప్రోత్సాహక బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గ్రామస్థాయిలో విజేతలుగా నిలిచి మండలస్థాయి వరకు వచ్చిన క్రీడాకారులకు ఆయన అభినందనలు తెలిపారు. క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలను మహిళలు, పురుషుల విభాగంలో ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, కార్పోరేషన్ ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రభుత్వంపై పోలీసులకు తెలుగుయువత ఫిర్యాదు

నరసరావుపేట, జనవరి 10 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా నరసరావుపేటలో తెలుగుయువత నాయకులు బుధవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై, ప్రభుత్వంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుయువత కార్య నిర్వాహక కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు, నాయకులు శాఖమూరి మారుతీ, మహ్మద్ రఫీ, షేక్.నాగూర్, ఖాశిం సైదులు, బడేబాబు, బాషా, కరిముల్లా తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు, యువతకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అనేక హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలన్ని విస్మరించారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రతి ఏడాది జనవరిలో విడుదల చేస్తానని ఇచ్చిన హామీ అమలు కావడం లేదన్నారు. గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా రాష్ట్రంలోని యువతను మోసం చేశారని ఈ సందర్భంగా తెలుగుయువత నాయకులు ఆరోపించారు. ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# పెద్దపులి అడుగుజాడలు!



విజయపురిసౌత్, జనవరి 10 ప్రభాతవార్త: మాచర్ల మండలంలోని అచ్చమ్మకుంట, కొప్పునూరు, కండ్లకుంట అటవీ ప్రాంతాల్లో పెద్దపులి అడుగుజాడలు వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళితే అచ్చమ్మకుంటకు చెందిన కొందరు రైతులు తమ పనుల నిమిత్తం పొలాల్లోకి వెళ్లారు. పెద్ద జంతువుల అడుగుజాడలు కనిపించగా ఫారెస్ట్ అధికారులకు తెలియజేశారు. కండ్లకుంట, విజయపురిసౌత్ ఫారెస్ట్ రేంజ్ అధికారులు అక్కడకు చేరుకుని ఆ అడుగుజాడలను ట్రేసింగ్ పేపర్‌ను ఉపయోగించి అవి పెద్దపులి అడుగు జాడలని నిర్ధరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ అచ్చమ్మకుంట గ్రామ సమీపంలోని పొలాల్లో పెద్దపులి సంచరిస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాలైన అనుపు, కొప్పునూరు, చింతలతండా, కొత్తపుల్లారెడ్డిగూడెం, రేగులవరం తండా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రిపూట పొలాలకు, బయటకు రావద్దని ప్రజలకు తెలియజేశారు. పొలాలకు ఎలాంటి విద్యుత్తు తీగలు, ఉచ్చులు పెట్టకూడదని హెచ్చరించారు. అతిక్రమించిన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# పట్టణ తెదేపా అధ్యక్షునిగా పఠాన్ సమద్‌ఖాన్



చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పఠాన్ సమద్‌ఖాన్‌ను మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నియమించారు. ఇప్పటివరకు పట్టణ కార్యదర్శిగా పఠాన్ సమద్‌ఖాన్ ఎంతో సమర్ధవంతంగా పనిచేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల9నెలల కాలంలో టిడిపి పిలుపు నిచ్చన ప్రతి కార్యక్రమంలో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో ఎంతో సమర్ధవంతంగా పట్టణంలో భాద్యతలు నిర్వహించారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రత్తిపాటి యువకుడైన సమద్‌ఖాన్‌ను పట్టణ పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, తెలుగుయువత, ఐటిడిపి నాయకులు సమద్‌ఖాన్‌కు అభినందనలు తెలియచేశారు. ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఏయంజిలో మండలస్థాయి ఆటల పోటీలు ప్రారంభం

చిలకలూరిపేట, జనవరి10, ప్రభాత వార్త: క్రీడలవల్ల మనిషిలో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని, తద్వారా వారు మంచి పౌరులుగా తయారుఅవుతారని ఏయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి అన్నారు. బుధవారం ఏయంజి ఆవరణలో చిలకలూరిపేట మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటలపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఎంపిపి దేవినేని శంకర్రావు, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, చిలకలూరిపేట యంఈఓ కె లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు, వ్యాయామ ఉపాద్యాయులు రాజు, పఠాన్ ఖాదర్ మస్తాన్, జాష్టి శ్రీకాంత్, షేక్ అచేమియా, షేక్ ఖాసింబుడే, సిహెచ్ రాజు, ఇమ్మానియేల్ రాజు, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.



# చిరుమామిళ్ల హైస్కూల్‌లో 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు ప్రారంభం

నాదెండ్ల, జనవరి10, ప్రభాతవార్త: మండలంలోని చిరుమామిళ్ల హైస్కూల్ ఆవరణలో బుధవారం ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి ఆటలపోటీలను నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులకు సరైన గుర్తింపు ఇవ్వగలిగితే మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని అన్నారు. గ్రామస్థాయినుంచి విద్యార్థులు పెద్దసంఖ్యలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం వస్తుందని నమ్మిన ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాన్నారు. ముఖ్యంగా ఐదు క్రీడలు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింట్‌లను ప్రోత్సహించడమే కాకుండా గ్రామస్థాయి నుంచి మొదలుపెట్టి రాష్ట్ర స్థాయివరకు నిర్వహించి ప్రతిభగల క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి జగనన్న అడుగులు వేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తలతోటి రాణి రత్తయ్య, జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, వైసిపి నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, బేరింగ్ మౌలాలి, వెంగళరాయుడు, ఎంపిడిఓ జాకీర్‌హుస్సేన్, యంఈఓ ఆంజనేయులు, వైసిపి నాయకులు కె వెంకటరెడ్డి, యం ఎడుకొండలు, ఎ రవికుమార్, బొల్లయ్య, లూర్దురెడ్డి, సీతారామిరెడ్డి, వెంకట్‌రెడ్డి, బాజీ తదితరులు పాల్గొన్నారు.



# 'సుగాలీకాలనీ ఆరోగ్యకేంద్రం పనులు త్వరితగతిన పూర్తిచేయండి'

చిలకలూరిపేట, జనవరి10, ప్రభాతవార్త: పట్టణంలోని సుగాలికాలనీలో నిర్మితమవుతున్న డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్యకేంద్రం పనులను బుధవారం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. ఆరోగ్య కేంద్రానికి నిధులు కొరత ఉంటే తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, వైసిపి కౌన్సిలర్లు కోటానాయక్, రమణీబాయి, బేరింగ్‌మౌలాలి, వైసిపి నాయకులు వెంగళరాయుడు, ఆదిబాబు, శ్రీను, మంత్రునాయక్, నరసింహనాయక్, వెంకటేశ్వర్లు నాయక్, దినేష్, వెంకట్రావు, రవి, ఆరోగ్యకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# అమాయకులపై వైకాపా దాడులు : జి.వి.

నరసరావుపేట, జనవరి 10 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా అమాయకులపై దౌర్జన్యాలకు పాల్పడుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని ఆయన కలిసి వినుకొండ నియోజకవర్గంలో జరిగిన సంఘటనలను వివరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. గత పది రోజుల క్రితం బొల్లాపల్లి మండలం పలుకూరు గ్రామంలో పంటలు దెబ్బతిన్న బాధితులకు తగిన న్యాయం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే స్థానిక ఎమ్మెల్యే తన స్వార్ధం కోసం గ్రామాలలో కక్ష్యలు రెచ్చగొడుతున్నారన్నారు. గ్రామంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బిసి కార్యకర్తపై దాడి చేయడం జరిగిందన్నారు. టిడిపి వారిపై దాడి చేసిన వారికి పోలీస్‌స్టేషన్‌లో గౌరవ మర్యాదలు ఇస్తున్నారని ఆరోపించారు. 60-70 మంది వైకాపా వారిపై ఫిర్యాదు ఇస్తే కేవలం 14 మందిపై మాత్రమే కేసులు నమోదు చేశారన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. అదే విధంగా తమ ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.నాగేశ్వరరావు, వెంకటనారాయణ, ఆళ్ళ మన్నయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ప్రజలను భాగస్వాములను చేయాలి : మాలమహానాడు

నరసరావుపేట, జనవరి 10 ప్రభాతవార్త : అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్‌పాల్ అన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విజయవాడ నడిబొడ్డులో ఈ నెల 19న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద విగ్రహాన్ని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ఏపితో పాటు కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా వంటి రాష్ట్రాల నుండి కేంద్ర రైల్వేశాఖతో మాట్లాడి ఆయా ప్రాంతాల ప్రజలు విజయవాడ వచ్చే విధంగా ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకోవాలన్నారు. హిందూ మతంతో పాటు అన్ని మతాల వారు ఈ ప్రాంతానికి వస్తే పర్యాటక కేంద్రంగా విజయవాడ అభివృద్ధి చెందుతుందని జాన్‌పాల్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కోండ్రు విజయ్, కె.వెంకటేశ్వర్లు, కృపారావు, పిడతల రాజా, సుధాకర్, ఇజ్రాయిల్, బాలస్వామి పాల్గొన్నారు.

# పెన్షన్ విధానంలో అంతా నాన్చుడు ధోరణి: తెదేపా విమర్శ

యడ్లపాడు, జనవరి 10, ప్రభాతవార్త : మండలంలో ప్రభుత్వం అందజేస్తున్న పెక్షన్ విధానం అంతా అవకతవకలేనని, అర్హులైన వారు పెన్షన్‌కు ధరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా అధికారులు మంజూరు చేయటం లేదని మండల తెలుగు దేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో వై హనుమారెడ్డిని కలసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ ప్రతి అరుమాసాలకు ఒక సారి కొత్త పెన్షన్‌లను మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం అర్హులై ఉండి అర్జీలు అందించిన పెన్షన్‌లు అందజేయటం లేదని, స్థానిక సచివాలయాలలో పెన్షన్‌లకు సంబంధించిన వివరాలు అడిగినా అధికారులు ఇవ్వటం లేదని, దీనిని బట్టి అర్ధమవుతుందని, ఇందులో ఉన్న అవకతవకలు బయట పడతాయని వారు జాబితాలు ఇవ్వటానికి ముందుకు రావటం లేదని, అర్హులై ఉండి పెన్షన్ రానివారందరితో స్థానిక ఎంపీడివో కార్యాలయానికి రావటం జరుగుతుందని, అదికారులు దీనిపై ఏవిధమైన సమాధానం అందజేస్తారో తెలియవల్సి ఉందని, వికలాంగులకు సర్టిఫికెట్స్ ఇవ్వటానికి ఒక్క వ్యక్తికి ఇరవై వేలు వరకు వసూలు చేస్తున్నారని, ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి పోపూరి వెంకయ్య, మాజీ ఎంపీపీ కందిమళ్ల రామారావు, యడ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు పోపూరి రామారావు, వివిధ హోదాల్లో ఉన్న తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# ఆడుదాం ఆంధ్రా..కు విశేష స్పందన

మాచర్ల, జనవరి 10 ప్రభాతవార్తః ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రకు విశేష స్పందన లభిస్తోందని వైసీపీ నేత బూడిద శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని వాణీ విద్యానికేతన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలను



ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యాన ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో నైపుణ్యం వెలికి తీసేందుకు ఈ పోటీలు జరుపుతున్నట్లు చెప్పారు. పట్టణం నుంచే కాక గ్రామీణ ప్రాంతాల నుంచి ఈ పోటీలకు విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినిదేవి, మున్సిపల్ కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల వినూత్న నిరసన

మాచర్ల, జనవరి 10 ప్రభాతవార్తః పట్టణంలో బుధవారం అంగన్‌వాడీలు వినూత్న నిరసన జరిపారు. మట్టి కుండలు బద్దలు కొట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించే



వరకు సమ్మె కొనసాగిస్తామని కుండలు బద్దలు కొట్టి చెబుతున్నామని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, ఇందిర, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అనుగురాజు యాదవ్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన



గురజాల, జనవరి 10 ప్రభాతవార్తః పల్నాడు రాజ్యానికి మూలపురుషుడైన హైహేయ యాదవ్ వంశీయుడు అనుగురాజు యాదవ్ విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేసేందుకు బుధవారం శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గురజాల మండల కన్వీనర్ సిద్ధారపు గాంధీ, కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, కలకండ ఆంధ్రయ్య, కర్రా చిన కోటేశ్వరరావు, కొమ్మినేని బుజ్జి పాల్గొన్నారు.

# ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య సురక్ష

గురజాల, జనవరి 10 ప్రభాతవార్తః ప్రజలంతా ఆరోగ్యంగా నిశ్చింతంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్ బడేజాని



అన్నారు. బుధవారం పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలో గల ఎంపీపీ పాఠశాలలో పీహెచ్‌సీ వైద్యాధికారి నితిన్ ఆధ్వర్యాన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బడేజాని మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు అభినందనీయమన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహిస్తామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 280 మందికి బీపీ, రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ మంచు యశోధ అంజిబాబు, నీలం రాజు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే కాసు

గురజాల, జనవరి 10 ప్రభాతవార్తః ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పల్లెగుంత



సచివాలయ పరిధిలోని పాత అంబాపురంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గానికి మెడికల్ కళాశాలను తీసుకొచ్చిన ఘనత వైసీపీదే అన్నారు. బడుగు, బలహీన, నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైసీపీని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి ట్యాప్ కనెక్షన్, సచివాలయం, వాగు బ్రిడ్జి, నాడు-నేడు పనులు, సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ గాంధీ, కొమ్మినేని వెంకటేశ్వర్లు, పాశం హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్లు అందజేత



గురజాల, జనవరి 10 ప్రభాతవార్తః మండలంలోని పులిపాడు గ్రామ సచివాలయంలో బుధవారం నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు. అవ్వాతాత, అక్కాచెల్లెమ్మల మోముల్లో చిరునవ్వులు చూసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెన్షన్ పెంపుదల చేశారన్నారు. ఇకపై ప్రతినెలా రూ. 3 వేల పెన్షన్ అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, పులిపాడు సొసైటీ ప్రెసిడెంట్ గురవయ్య, కోఆప్షన్ సభ్యుడు పీర్ అహ్మద్, రోశయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రజాసేవ .. సేవలు ప్రశంసనీయం

గుంటూరు విద్య, జనవరి 10,ప్రభాతవార్త : రూత్ సిగ్మన్ వ్యవస్థాపకులుగా ఏర్పడిన ప్రజాసేవ సంస్థ ఇప్పటికి అదే సామాజిక స్ఫూర్తితో పేదలకు రోగులకు అనాధలకు విస్తృతమైన సేవలు అందించి,వారి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవటం ప్రశంసనీయమని ప్రజాసేవ సంస్థ



ఉపాధ్యాక్షులు,విశ్రాంత ఏసి కళాశాల ప్రిన్సిపాల్,వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి.ముత్యం అన్నారు.హయ్యర్‌హాల్ కాంపౌండ్‌లోని రూత్ సిగ్మన్‌భవన్‌లో ముత్యంకు సంస్థ నిర్వాహణకర్తలు చిరుపాటి అభినందన కార్యక్రమం నిర్వహించారు.గేరా సువర్ణరాజు,యేసయ్య,బోరుగడ్డ కరుణ,పి.అన్నపూర్ణ,బోరుగడ్డ జాన్ తదితరులు ముత్యంను పూలమాలలతో ఘనంగా సత్కరించి,దుశ్శాలువాతో అభినందించారు.విదేశాల నిధులుకానీ,ఏఈఎల్‌సి ఆర్థిక సహాయం కాని లేకుండా కేవలం స్థానికంగా డోనర్లు అందించే అధిక సహాకారంతో,హెచ్‌ఐవి,క్యాన్సర్,లెప్రసీ తదితర రోగులకు సంస్థ సోషల్ సర్వీస్ కార్యకర్తలు,అకౌంటెంట్ గేరా సువర్ణరాజు తదితరులు నిస్వార్థంతో స్వచ్ఛమైన సేవలను అందించడం అభినందనీయమని ముత్యం అన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి చొరవతో 74 ఏళ్ల లింగంగుంట్ల భూముల సమస్యకు పరిష్కారం

## - ఎంవోయు మేరకు 1784 ఎకరాలకు రిజిస్ట్రేషన్ అవకాశం



నరసరావుపేట, జనవరి 10 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృషితో 74 ఏళ్ళ జీవన మరణ సమస్యగా లింగంగుంట్ల రైతులు ఎదుర్కొంటున్న భూమల సమస్యకు సంపూర్ణ పరిష్కారం లభించింది. వివరాలను స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు గ్రామ రైతులు తెలియజేశారు. లింగంగుంట్ల అగ్రహారానికి సంబంధించి 1950 నుండి రైతులకు, పుష్పగిరి పీఠానికి మధ్య వివాదం నడుస్తుందన్నారు. గతంలో మాజీమంత్రులు కాసు వెంకట కృష్ణారెడ్డి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు వంటి వారు ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. 2019లో ఈ భూములకు సంబంధించి పరిష్కార దిశగా ప్రభుత్వం 149వ జీవోను జారీ చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి అలుపెరగకుండా ఈ సమస్య పరిష్కారం కోసం పుష్పగిరి పీఠాధిపతులను, ప్రభుత్వ పెద్దలను కలుస్తున్నామని తెలిపారు. ఎన్నో ఇబ్బందులను, మానసిక సంఘర్షణలను రైతులు ఏడు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొందరు రైతులు ఈ భూములకు పరిష్కారం దొరకదనే నిరాశతో ఉన్నారన్నారు. అయితే భగవంతుని కృప, పీఠాధిపతి విద్యాశంకర్ భారతీ మహాస్వామి కృపతో హైకోర్టులో పూర్తిగా ఈ భూముల సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. భగవంతుని ఆశీస్సులు ఆయన కృప బలంతో తన చేతుల మీదుగా 7500 ఓట్లు ఉన్న గ్రామంలో దశాబ్దాల భూ రిజిస్ట్రేషన్ల సమస్యకు పరిష్కారం లభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు.ఎంవోయు ప్రకారం రిజిస్ట్రేషన్ విలువలో వ్యవసాయ భూమికి 13 శాతం, కమర్షియల్ 20 శాతం, సెమీ కమర్షియల్‌కు 18 శాతం చొప్పున హక్కుదారులు పుష్పగిరి పీఠానికి చెల్లించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే స్పందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రతి నెల క్రమం తప్పకుండా భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం వలన ఈ కార్యక్రమం ముందుకు వచ్చిందన్నారు. ఇందుకు సహకరించిన కలెక్టర్, జేసి, న్యాయవాదులు, గ్రామ పెద్దలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలియజేశారు.

# సత్తెనపల్లి టిడిపి అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణ ఖరారు

## - పార్టీ శ్రేణుల కోలాహలం

సత్తెనపల్లి, జనవరి 10 ప్రభాతవార్త : సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణను అధిష్ఠానం బుధవారం ప్రకటించింది. దీంతో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. అదే విధంగా నందిగం అడ్డరోడ్డు నుండి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.





అదే విధంగా నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెంన్నాయుడు, జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు ప్రత్యేక సమావేశంలో పాల్గొని సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణను ఖరారు చేశారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఈ సందర్భంగా పట్టణంలోనూ, ఆయా గ్రామాల్లోనూ కేక్‌లు కట్ చేయడంతో పాటు మిఠాయిలు పంచిపెట్టారు. అడ్డరోడ్డు వద్ద గజమాలను కన్నా లక్ష్మీనారాయణకు బహూకరించారు. ద్విచక్ర వాహనాలతో జై కన్నా...జై జై కన్నా అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనకు అభినందనలు తెలిపేందుకు వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, భీమినేని వందనాదేవి, జిల్లా నాయకులు పూజల చిన్న వెంకటకోటయ్య, ఆళ్ళ సాంబయ్య, ఆతుకూరి నాగేశ్వరరావు, సీతా రామాంజనేయులు, బత్తుల నాగేశ్వరరావు, పెద్దిరాజు, నరేంద్రకుమార్, నూర్‌బాషా, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రూ.3 లక్షలు అందజేత

సత్తెనపల్లి, జనవరి 10 ప్రభాతవార్త : సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏపిఎంఎస్ ఐడి ఈఈ శ్రీధర్ రూ.3 లక్షలను బుధవారం అందజేశారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పోస్ట్ ఆపరేటివ్ వార్డును కార్పోరేట్ స్థాయికి డెవలప్ చేసేందుకు నిర్ణయించారు. ఏసిలు ఇందుకు అవసరం కావడంతో శ్రీధర్ వాటిని మంజూరు చేయడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలను ప్రత్యేక వార్డులో ఉంచి కార్పోరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందని కొత్త రామకృష్ణ తెలియజేశారు. ఏసిలను, పరికరాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి నెల 170 - 200 ప్రసవాలు జరుగుతాయని తెలియజేశారు. మంత్రి అంబటి రాంబాబు కృషితో హాస్పటల్ దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో హాస్పటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్షలు

సత్తెనపల్లి, జనవరి 10 ప్రభాతవార్త : అంగన్‌వాడీల దీక్షలు బుధవారం కొనసాగాయి. కార్యక్రమంలో నాయకులు గద్దె చలమయ్య మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం కక్ష్యసాధింపుతో



వ్యవహరిస్తుందన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వారు శాంతియుత దీక్షలు చేస్తున్నారని తెలిపారు. సమస్యలను పరిష్కరించకపోగా వారిపై ఎస్మా చట్టం ప్రయోగించడం శోచనీయమన్నారు. ప్రభుత్వ వైఖరి దురదృష్టకరమన్నారు. సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపితే ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. ప్రభుత్వం మంకుపట్టు వీడి అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.మహేష్, సుజాత, అహల్య, చాముండేశ్వరి, ధనలక్ష్మి, జ్యోతి, దుర్గాభవాని పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో బాసర విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, జనవరి 10,ప్రభాతవార్త : జైపూర్,ఝున్‌ఝూను జిల్లాల్లోని ఓం యూనివర్సిటీ క్రీడా మైదానంలో ఆంధ్రారం క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయస్థాయి క్రికెట్




పోటీల్లో గుంటూరు నల్లపాడులోని బాసర విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటారని స్కూల్ చైర్మన్ ఎస్.మురళీ మోహనరావు తెలిపారు. మాస్కూల్ విద్యార్థులైన వి.లోకేష్ ఎ.అభిషేక్ సాయిలు ఇంటర్నేషనల్ ఆంధ్రారం క్రికెట్‌కు నేపాల్ వెళ్ళటానికి సెలక్ట్ అయ్యారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ సాధినేని రాధ,పిఈటి పి.రమేష్‌లు ప్రతిభ చాటిన ఆయా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# స్టీఫెన్ హాకింగ్ జీవితం స్ఫూర్తిదాయకం

గుంటూరు కల్చరల్, జనవరి 10,ప్రభాతవార్త : ప్రముఖశాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ జీవితం ప్రపంచవ్యాప్త ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఖగోళశాస్త్రంలో పరిశోధనలు చేసి విశ్వవిఖ్యాతి గడించారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో మహోన్నత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ పి.ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ మోటార్ న్యూరాన్ వాధి శరీరాన్ని కబళిస్తున్నా కూడా స్టీఫెన్ హాకింగ్ ఖగోళ శాస్త్రంలో పరిశోధనలు చేసి విశ్వవిఖ్యాతి గడించారన్నారు.ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ తర్వాత అంతటి సైద్ధాంతిక భౌతికశాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అన్నారు.విద్యావేత్త ఇ.చంద్రయ్య , యెగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్,నరసింహారావు తదితరులు ప్రసంగించారు.

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం

వినుకొండ,జనవరి10,ప్రభాతవార్త: విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ నెల 19వ తేదిన జరిగే ఆవిష్కరణ కార్యక్రమంలో



సర్వజనులు పాల్గొనాలని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్‌పాల్ అన్నారు. బుధవారం వినుకొండలోని కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు కృపారావు, రాజా, సుధాకర్, ఇశ్రాయిల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడాకారుడు అబ్దుల్లాకు విద్యార్థులు ఆర్థికసాయం

వినుకొండ,జనవరి10,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ప్రముఖ జాతీయ క్రీడాకారుడు అబ్దుల్లాకు స్థానిక కృష్ణవేణి జూనియర్ కాలేజి విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. 2024 ప్యారిస్ ఒలంపిక్స్‌లో ఆడాలన్న లక్ష్యంతో పరుగుపందెంలో ముందుకు వెళుతున్న అబ్దుల్లాకు తమ వంతు చేయూతగా నగదు ప్రోత్సహం



అందజేసినట్లు విద్యార్థులు, కాలేజి యాజమాన్య బృందం డైరెక్టర్ బి. లింగారావు, బి. మల్లికార్జునరావు, ప్రిన్సిపల్ ఆంజనేయులు, అధ్యాపకులు పేర్కొన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థికసాయం

వినుకొండ,జనవరి10,ప్రభాతవార్త: స్థానిక ఎన్నార్టీ రోడ్డులోని బిపిఎల్ పెట్రోల్ బంకులో ఉద్యోగం చేస్తున్న మేడిపల్లి శ్యామ్యూల్ బాబు అందుగుల కొత్తపాలెం వద్ద గత మూడు నెలల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పెట్రోల్ బంకు యాజమాన్యం గతంలో ఉద్యోగులస్తుందరికీ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ పాలసీ కట్టియున్నారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ పాలసీ కింద రూ. 10లక్షలు శాక్షన్ చేయించి చెక్కును మృతిని భార్య విజయ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో యాజమాన్యం పెనుగొండ ఆంజనేయులు , బిఎంకె రాజు, ప్రసన్నకుమార్, ఏజెంట్ కోటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

ఎదకూరపాడు, జనవరి 10 ప్రభాతవార్త : శ్రీ కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకాకతీయ జూనియర్ కళాశాలలో, శ్రీకాకతీయ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. వాటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ముగ్గులకు బహుమతులు అందించడం



జరిగింది. అదే విధంగా కన్సోలేషన్ బహుమతులు ఇరువురికి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ భానుప్రకాష్, శ్రీకాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శీలింనేని ఇందిరాదేవి, డైరెక్టర్ శీలింనేని సాంబశివరావు, సెక్రటరీ దేవిలలితబాబు, కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌బాబు పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రీడలను ప్రారంభించిన ఎంపిపి మీరయ్య

పెదకూరపాడు, జనవరి 10 ప్రభాతవార్త : ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి క్రీడలను ఎంపిపి మీరయ్య బుధవారం ప్రారంభించారు. గ్రామస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను నాలుగు రకాలుగా విభజించి మండలస్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, వాలీబాల్ పోటీలను మీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి నుండి ప్రశాంతత పొందేందుకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రభుత్వం

పెదకూరపాడు, జనవరి 10 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద గత 30 రోజులుగా అంగన్‌వాడీలు నిరసనలు తెలియజేస్తున్నారని పొరపాడు సర్పంచ్ హనుమంతరావు, మాజీ సర్పంచ్ షరీఫ్ అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలను భయపెడుతుందని వారి డిమాండ్స్



నెరవేరే వరకు నిరసనలు ఆపరని ఆయన అన్నారు. పనికిరాని నల్ల చట్టాలను అమలుపరుస్తానని బెదిరిస్తూ జీవో నెంబర్ 2తో అంగన్‌వాడీలను భయపెడుతున్నారన్నారు. అంగన్‌వాడీలకు బుధవారం వారు మద్దతు తెలిపారు.

# షోకాజ్ నోటీసులిచ్చినా.. ఉద్యోగం తీసేసినా..

## విధులకు హాజరయ్యేదిలేదు....

పెదకూరపాడు, జనవరి 10 ప్రభాతవార్త : విధులకు హాజరు కావాలంటూ 75 తాళ్ళూరు మూడవ సెంటర్‌లో సూపర్‌వైజర్ మున్ని అంగన్‌వాడీ కార్యకర్తకు షోకాజు నోటీసులు అందించారు. ఈ సందర్భం గా తెలుగునాడు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మూడో సెంటర్ కార్యకర్త కొల్లి వెంకట నరసమ్మ మాట్లాడుతూ మా డిమాండ్స్ నెరవేర్చే వరకు విధులకు హాజరుకామని, ఎన్నిక షోకాజు నోటీసులు ఇచ్చినా భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్స్ నెరవేర్చాలని కోరారు.



# మురారి..లాంటి అద్భుత చిత్రమవుతుంది:

తన తొలి చిత్రం హీరోతో ఆకట్టుకున్న సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా, తన రెండో సినిమా అశోక్‌గల్లా2.. అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు.. క్రియేటివ్ డైరెక్టర్ హనుమాన్ ఫేం ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి కథ అందించారు.. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో

## 'దేవకీ నందన వాసుదేవ' టైటిల్, టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అశోక్ గల్లా



ప్రొడక్షన్ నెంబర్1గా ఎన్నారై (ఫిల్మ్‌డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు.. మేకర్స్ తాజాగా బుధవారం టైటిల్‌ను అనౌన్స్‌చేసి, టీజర్‌ను విడుదల చేశారు. దేవకీ నందన వాసుదవే అనే ఆకట్టుకునే టైటిల్ పెట్టారు. హీరో పాత్రతోపాటు సినిమా ప్రిమైజ్ కూడ పరిచయం చేసేలా ఉంది.. నీ బిడ్డకి మరణ గండం,, లేదా అతని చేతిలో మరోకటి మరణం..అనే వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది..బురదలో రౌడీలతో జరిగే ఫైట్ సీక్వెన్స్‌లో హీరో యాక్షన్ ప్యాక్డ్ ఎంట్రీ కట్టిపడేసింది.. హీరో ప్రేమికురాలిగా వారణాసి మానస ఎంట్రీ ప్లజెంట్‌గా ఉంది.. అశోక్‌గల్లాకి ఇది కంప్లీట్ మేకోవర్.. తన తొలి చిత్రంలో స్టైలిష్, క్లాస్‌లుక్‌లో కన్పించిన ఈ యంగ్‌స్టర్ ఇందులో మీసాలు, గడ్డంతో మాస్ అవతార్‌లో కన్పించారు.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో అశోక్ గల్లా మాట్లాడారు.. టీజర్ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్నో పెద్ద సినిమాలకు మాటలు రాసిన సాయిమాధవ్‌గారు మా సినిమాకు పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు, నాలుగు సినిమాల తర్వాత మాస్ సినిమా చేయాలని అనుకున్నానని, కానీ బాలగారు నన్ను ఇలా ప్రజెంట్ చేసే అవకాశం ఇచ్చారన్నారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నానని అన్నారు. ప్రశాంత్‌వర్మగారు అద్భుతమైన కథ ఇచ్చారన్నారు.. మానస అద్భుతంగా నటించిందన్నారు. కార్యక్రమంలో మానస వారణాసి, దర్శకుడు అర్జున్ జంధ్యాల, దర్శకుడు ప్రశాంత్ వర్మ, సాయిమాధవ్ బుర్రా, నిర్మాత సోమినేని బాలకృష్ణ తదితరులు మాట్లాడారు.

# రామ్‌చరణ్‌కు 'నేను' పుస్తకం అందజేత

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌ను పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం మర్యాదపూర్వకంగా కలిశారు.. బ్రహ్మానందం జీవితంలోని అత్యంత ఆసక్తికరమైన అంశాలతో, అనుభవాలతో ప్రచురితమైన 'నేను' బ్రహ్మాందం ఆటోబయోగ్రఫీగా విడుదలైన 'నేను' పుస్తకానికి బ్రహ్మానందం అభిమానుల్లోనూ, సినిమా ఇండస్ట్రీలోనూకాకుండా పుస్తక ప్రియుల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది..నేను ఆటోబయోగ్రఫీ గురించి ఇటీవల మెగాస్టార్ చిరంజీవి కూడ మనసారా అభినందించారు. బ్రహ్మానందం కృషిని ప్రశంసించారు. తాజాగా రామ్‌చరణ్‌కు తన ఆటోబయోగ్రఫీని బహూకరించారాయన..
నేను పుస్తకాన్ని అందుకున్న రామ్‌చరణ్ ఆనందం వ్యక్తం చేశారు. బ్రహ్మానందంగారు తమ జీవితంలోని అనుభవాలను నేనులో రాశారని అనానరు. అత్యద్భుతమైన ఆయన జీవిత ప్రయాణాన్ని ఇందులో సంక్షిప్తంచేశారన్నారు. అక్కడక్కడా చమత్కారంతో, మనసులోని ఎన్నెన్నో విషయాలను ఇందులో రాసుకున్నారని, ఓవైపు జీవిత పాఠాలను నేర్పుతూ, అనుభవాలను పంచుకుంటూ



**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్.. తేజ సజ్జ హీరోగా నటించిన ఈచిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతుంది.. ఈ నేపథ్యంలో హను-మాన్‌లో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నటి వరలక్ష్మీశరత్‌కుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**

## నా కెరీర్‌లో డిఫరెంట్ రోల్..

**దర్శకుడు ప్రశాంత్ వర్మ కథ , మీ పాత్ర గురించి చెప్పినపుడు ఎలా అన్పించింది?**
ప్రశాంత్‌వర్మగారు ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది... తప్పకుండా చేయాలనే ఫీలింగ్ కలిగింది.. ఇందులో తేజకి అక్క పాత్రలో నటించాను.. బ్రదర్,సిస్టర్ మధ్య ఉండే సరదా సన్నివేశాలుమంచి వినోదాన్ని పంచుతాయి... చాలా క్యూట్‌గా ఉంటాయి. ప్రేక్షకులుబాగా కనెక్ట్ అవుతారు.. ఇది సూపర్‌హీరో ఫిల్మ్.. ఇందులో తేజ సూపర్‌హీరో నేను కూడ ఒక యాక్షన్ సీక్వెన్స్ చేశాను. అది ట్రైలర్‌లో చూసిఉంటారు.. ఒక మాస్ హీరోకి ఉన్నంత ఎలివేషన్ ఉండే యాక్షన్ సీక్వెన్స్ అది. సినిమా అద్భుతంగా వచ్చింది.. దర్శకుడు ఎంత అద్భుతంగా కథ చెప్పారో అంత అద్భుతంగా సినిమా తీశారు.. ఇంతింతై వటుడింతే.. అన్నట్టుగా ఈచిత్రం



ఇంత పెద్ద స్కేల్‌లో గ్రాండ్‌గా రావటం చాలా ఆనందంగా ఉంది... ఆడియన్స్ నుంచి పాజిటివ్ ఎనర్జీ వస్తుంది... తేజ, ప్రశాంత్, నిర్మాత ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా అద్భుతంగా అలరిస్తుందని ఆశిస్తున్నాను.

**షూటింగ్ సమయంలో తేజ, దర్శకుడు ప్రశాంత్‌కు మీరేమైనా ఇన్‌పుట్స్ ఇచ్చారా?**
ప్రశాంత్ చాలా ఫోకస్‌గా ఉంటారు. తనకేం కావాలో పూర్తి క్లారిటీ తనలో ఉంటుంది. తేజ, ప్రశాంత్ మధ్య మంచి సింక్ ఉంది... పైగా ప్రశాంత్ ఒక్కటేక్‌లో ఓకే చెప్పే డైరెక్టర్ కాదు (నవ్వుతూ).. తను అనుకున్నది వచ్చేదాకా రాజీపడడు.. అయితే ఏదైనా బెటర్‌మెంట్‌కి ఉపయోపగడుతుందంటే ఇన్‌పుట్ తీసుకుంటారు.

**మీరు పెద్దస్టార్స్ పెద్ద బడ్జెట్‌లు సినిమాలు చేశారు. హనుమాన్ చేసినపుడు ఎలా అన్పించింది?**
నిజానికి నాకు ఎలాంటి తేడా కన్పించలేదు.. తొలిరోజు సెట్‌లో అడుగుపెట్టినపుడు, ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్స్ ఉన్నాయి. అపుడే సినిమా క్వాలిటీ అర్థమైంది.. ఇది పెద్ద బడ్జెట్ సినిమాలానే తీస్తున్నారని అన్పించింది.

**ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
నిర్మాత నిరంజన్‌రెడ్డిగారికి హ్యాట్సాఫ్ చెప్పాలి... హనుమాన్‌ను చాలా అద్భుతంగా నిర్మించారు. .దర్శకుడు విజన్‌ను అర్థంచేసుకునే నిర్మాత ఆయన.

**హీరోయిన్ పాత్రలపై దృష్టిపెట్టకపోవటానికి కారణం?**
నటనలో ఎపుడూ హీరోయిన్, సైడ్ క్యారెక్టర్ అని చూడను.. మొదటి నుంచి ఈ అలవాటు లేదు. వీరసింహారెడ్డి గురించి మాట్లాడినపుడు ప్రేక్షకులకు నా పాత్ర గుర్తుకు వస్తుంది... అది నాకు ముఖ్యం కథలో నా పాత్రకు ప్రాధాన్యత ఉందా లేదా? అనేదే చూసుకుంటాను. కొంతమందికి నా పేరు తెలీదు.. వాళ్లు నన్ను జయమ్మ , భానుమతి అని పిలుస్తారు. ఇదే నాకు అసలైన అవార్డు.

**ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవిగారు మీ వర్క్‌ని అభినందించటం ఎలా అన్పించింది?**
చిరంజీవిగారు నన్ను అభినందించటం చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది.. ఇన్నాళ్లు పడిన కష్టానికి అవార్డులా అన్పించింది.. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ మెసేజ్ చేశాను.

**డ్రీమ్‌రోల్స్ చేయాలనే ప్లాన్ ఏమైనా ఉందా?**
నేను ప్లాన్ చేయటం అపేశాను. నేను ప్లాన్ చేసినట్టుగా ఏదీ జరగలేదు (నవ్వుతూ), జీవితంలో జరగాల్సింది జరిగిపోయింది.

**బాలీవుడ్‌కు వెళ్లే ఆలోచనలు ఉన్నాయా?**
నేను ఎపుడూ భాషగురించి ఆలోచించలేదు.. ఎక్కడ మంచి రోల్ దొరికితే అది చేస్తాను. హిందీలో కొన్ని అవకాశాలు వచ్చాయి. కానీ పాత్రలు అంత ఆసక్తికరంగా అన్పించలేదు.

**నాన్నగారు మీ చిత్రాలు చూస్తారా?**
నా ప్రతిసినిమా చేస్తారు.. కోటబొమ్మాళిలో నా పాత్ర ఆయనకు బాగా నచ్చింది

**కొత్త ప్రాజెక్టులు?**
సురేష్‌గారి మ్యాక్స్ సినిమా చేస్తున్నాను.. ధనుష్ డి-50లో చేస్తున్నాను.. ఇంకొన్నిప్రాజెక్టులు జరుగుతున్నాయి.



న్యూ ఫోటో షూట్
మన్నా చౌదరి

# 'మెకానిక్' ఆడియో సక్సెస్‌మీట్

టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్‌పై మణిసాయితేజ, రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్... ముని సహేకర దర్శకత్వం వహిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు, పాటలు కూడ రాశారు.. ఎం.ఆగ మునెయ్య (మునాన) నిర్మాత. నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు..ఈనెల 26న విడుదల కానుంది.. ఈచిత్రం ఆడియో హిట్ అయ్యింది. ఈసందర్భం గా యూనిట్ ఆడియో సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది... ప్రముఖ రచయిత లక్ష్మీభూపాల, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. లక్ష్మీభూపాల మాట్లాడుతూ, విడుదలకు ముందే ఒక చిన్న సినిమా ఆడియో 10లక్షల వ్యూస్‌కు చేరువలో ఉందంటే మాటలు కాదన్నారు.. కచ్చితంగా ఇది వందకు వందశాతం జన్యూన్ ఆడియో సక్సెస్‌మీట్ అని అన్నారు.. కలలు కనటమే కాదు. వాటిని నిజం చేసుకో వటానికి శ్రమకూడ అవసరం అన్నారు. ఈసినిమా యూనిట్ కూడ తాము కన్న కలను నిజం చేసుకుందని ఈ సక్సెస్‌మీట్ చెబుతోందన్నారు. యూనిట్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, కొన్ని సినిమాల సక్సెస్ అని విడుదలైన తర్వాతే తెలుస్తుందన్నారు.. మరికొనిన సినిమాల సక్సెస్ విడుదలకు ముందే కన్ఫర్మ్ అవుతాయన్నారు.. అలాంటి సక్సెస్ సాధించబోతున్న సినిమా మెకానిక్ అని అన్నారు. కార్యక్రమం లో నిర్మాత మున్నా, దర్శకుడు ముని సహేకర, కోప్రొడ్యూసర్స్‌లో ఒకరైన కొండ్రాసి ఉపేందర్, హీరో మణిసాయితేజ, హీరోయిన్ రేఖ నిరోషా తదితరులు మాట్లాడారు.



# ఫిబ్రవరి 9న 'లాల్ సలామ్'

సూపర్‌స్టార్ రజనీకాంత్ కీలకపాత్రలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం లాల్ సలామ్.. భారీ చిత్రాలతో పాటు డిఫరెంట్ చిత్రాలను రూపొందిస్తునన ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ ఈచిత్రాన్మి నిర్మిస్తోంది.. ప్రపంచ వ్యాప్తంగా ఈసినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో ప్రేక్షకులముందుకు రానుంది... విడుదల తేదీని ప్రకటిస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు.. జైలర్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రజనీకాంత్ నటిస్తున్న సినిమా కావటంతో ఈచిత్రంపై మంచి బజ్ ఏర్పడింది.. అంతేకాకుండా ఆయన భాషా చిత్రం తర్వాత ముంబై బ్యాక్‌డ్రాప్‌లో చేసిన సినిమా ఇది.. ఈచిత్రంలో మెయినుద్దీన్ అనే పవర్‌ఫుల్ పాత్రలో కన్పించబోతున్నారు. మంచి క్రికెటర్స్, ఫ్రెండ్స్ అయిన హిందూ, ముస్లిం యువకులు, వారెంతగానో ప్రేమించే క్రికెట్ ఆటను మతం పేరుతో గొడవలు పడుతూ ఉంటే ఆ గొడవలను మెయినుద్దీయన్ బాయ్ ఎలా సర్దుఆటు చేశారు.. ప్రజల మధ్య ఎలాంటి సఖ్యత కుదిర్చారనేది లాల్ సలామ్ సినిమా ప్రధాన కథాంశంగా రూపొందింది.. ఈచిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్‌దేవ్ తదితరులు నటించారు..



# 'ఊరు పేరు భైరవకోన' రిలీజ్ డేట్

హీరో సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్‌ల ఫాంటసీ అడ్వంచర్ ఊరు పేరు భైరవ కోన, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తునానరు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్‌స బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఈచిత్రం రిలీజ్ డేట్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల



చేస్తున్నట్టు తెలిపారు. సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కన్పించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచింది.. ఊరు పేరు భైరవకోన సూపర్ నాచురల్ ఎలిమెంట్స్ ఉండబోతోందని తెలుస్తోంది.. టీజర్ సినిమా ప్రిమైజ్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ఈచిత్రానికి శేఖర్‌చంద్ర సంగీతం అందించారు.. వర్ష బొల్లమ్మ, కావ్యాథాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతిష్టాత్మక చిత్రం ' ది గోట్ లైఫ్'

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త చిత్రం గోట్ లైఫ్ (ఆడు జీవితం).. హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, ఆరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ ల్ బలూసి, రిక్ అదే ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తో నిర్మించింది.. ఏప్రిల్ 10న ది గోట్ లైఫ్ సినిమా పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.. ఇవాళ ఈసినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు.. తన స్నేహితు లు పృధ్వీరాజ్ సుకుమారన్‌కు, ది గోట్ లైఫ్ మూవీ టీంకు ప్రభాస్ తన బెస్ట్ విషెస్ తెలిపారు. పృధ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, నా ఫ్రెండ్ ప్రభాస్ చేతులమీదు గా ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్ చేసుకోవటం హ్యాపీగా ఉంది.. ఈ ప్రాజెక్టు ఒప్పుకున్నపుడే ఈ సినిమా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుంది అనేది నాకు తెలుసు అన్నారు. ఐదేళ్లు ది గోట్ లైఫ్ సినిమా కోసం కేటాయించానని అన్నారు. మానసికంగా, శారీరకంగా వజీబ్ క్యారెక్టర్‌లా మారిపోయానని అన్నారు..ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ మూవీ కోసం రాజీలేకుండా కష్టపడ్డానని అన్నారు.. ఈసినిమాకు పనిచేస్తున్న పుడు మేం ఎంతగా ఎంజాయ్ చేశామో, రేపు థియేటర్లలోనూ ప్రేక్షకులు కూడా అంతే హ్యాపీగా ఫీలవుతారని అన్నారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవి కథను వాస్తవ ఘటనల ఆధారంగా ఈచిత్రంలో చూపించబో తున్నారని అన్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావటం విశేషం.



# 'షార్ట్‌కట్' షో రీల్, పోస్టర్ రిలీజ్

ప్రముఖ కొరియోగ్రాఫర్ ఆట సందీప్ హీరోగా షర్మిళ కంచి సమర్పణలో డిఎల్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆర్‌కె క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై రామకృష్ణ కంచి రచన దర్శకత్వంలో తోట రంగారావు, పున్నపు రజనీకాంత్ నిర్మించి డార్క్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'షార్ట్‌కట్'... (విజయానికి హద్దుల్లేవు..అనేది ట్యాగ్ లైన్).. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈచిత్రం షో రీల్, పోస్టర్ విడుదల వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హీరో శివాజీ హాజరయ్యారు... బిగ్‌బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ తో పాటు కంటెస్టెంట్స్, మల్కాజీగారి ఎసిపి తదితరులు పాల్గొన్నా రు.. హీరో శివాజీ మాట్లాడుతూ, సందీప్ మంచి ఆటగాడు అని అన్నారు. బయట డాన్స్‌మాస్టర్‌గానే కాదు, బిగ్‌బాస్‌లో కూడ బాగా ఆడాడు అని అన్నారు. మంచి వ్యక్తి అన్నారు. కష్టపడటం అంటే ఇష్టపడే వ్యక్తి అన్నారు. ఈసినిమాలో అతను డాన్స్‌లేకాదు.. మంచి యాక్షన్ సీన్లు కూడ చేశాడని అన్నారు. హీరోగా కూడ తప్పకుండా సక్సెస్ అవుతాడనే నమ్మకం ఉందన్నారు. మంచి మెసేజ్ ఓరియెంటెడ్‌గా వస్తున్న ఈచిత్రాని కి పనిచేసిన యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన తోట రంగా రావు మాట్లాడుతూ, సందీప్‌గారు ఈచిత్రంలో నటించటానికి ఒప్పుకోవటం మా అదృష్టమన్నారు. మంచి పేరు తెచ్చే క్యారెక్టర్ ఈసినిమాను కేవలం డబ్బుకోసమే కాకుండా సమాజా నికి మంచి




మెసేజ్ కూడ ఇవ్వాలని నిర్మించామని తెలి పారు.. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు.. సంగీత దర్శకుడు ధ్రువన్ సూపర్ బ్యాగ్రౌండ్ ఇచ్చారనానరు.. అందరికీ నచ్చే చిత్రమవుతుందని గట్టిగా నమ్ముతున్నామని తెలిపారు. కారర్యక్రమంలో దర్శకుడు రామకృష్ణ కంచి మాట్లాడుతూ, దాదాపు 25 ఏళ్లనుంచి పరిశ్రమలో ఉన్నానని, చాలా శాఖ ల్లో పనిచేశానని తెలిపారు. ఆ అనుభవాన్ని మొత్తం కలిపి ఈ షార్ట్‌కట్ తీయటం జరిగింద న్నారు.. ప్రస్తుతం యువత డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాన్ని ఎలా నాశనం చేసకుం టున్నారు.. ఈ దందా వెనుక జరుగుతున్న చీకటి కోణాలు ఏంటి? అనేవి ఈచిత్రంలో చూపించటం జరిగింద న్నారు. నిర్మా తలు మేకింగ్‌లో ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు.

# అయోధ్య ఆహ్వానాన్ని తిరస్కరించిన కాంగ్రెస్

## బిజెపి, ఆరెస్సెస్‌పై మండిపడిన నేతలు





**న్యూఢిల్లీ, జనవరి 10:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి వెళ్లాలా వద్దా అని డైలమాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చివరికి తేల్చేసింది. రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి వెళ్లేది లేదని స్పష్టం చేసింది. ఈ అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని బిజెపి, ఆరెస్సెస్‌లు తమ సొంత కార్యక్రమంగా భావిస్తున్నారని మండిపడింది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ దేశంలోని ప్రముఖులు, రాజకీయ నేతలు, సాధువులు, క్రీడాకారులు, సినీ హీరోహీరోయిన్లు సహా 7 వేల మందికి ఆహ్వానాలు పంపించింది. అయితే అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేతలకు కూడా ఆ ఆహ్వాన పత్రికలను అందించింది. ఈ నేపథ్యంలోనే రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. అయోధ్యలో జనవరి 22వ తేదీన రామమందిర ప్రారంభోత్సవానికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గేతో పాటు ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్‌రంజన్ చౌదరిలకు ఆహ్వానం అందించింది. అయితే వీరు రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలా వద్దా అనే విషయంపై ఇన్ని రోజులు తర్జన భర్జన పడ్డారు. తాజాగా ఆ పార్టీ ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. ఈ సందర్భంగా బిజెపి, ఆరెస్సెస్‌లపై తీవ్ర విమర్శలు చేసింది.

బిజెపి, దాని రాజకీయ గురువు అయిన ఆరెస్సెస్ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని ఒక రాజకీయ ప్రాజెక్టుగా చూస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇక ఈ రామాలయ ప్రారంభోత్సవం బిజెపి, ఆరెస్సెస్ ఈవెంట్ అని హస్తం పార్టీ అభివర్ణించింది. ఈసందర్భంగా అయోధ్య ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్న మల్లిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరి ముగ్గురు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావడాన్ని తిరస్కరించినట్లు హస్తం పార్టీ తెలిపింది. మన దేశంలో మతం అనేది వ్యక్తిగత విషయమని, కానీ ఆరెస్సెస్, బిజెపిలు చాలా కాలంగా అయోధ్యలోని రామాలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా మార్చేశాయని దుయ్యబట్టింది. ఇంకా పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకోని అయోధ్య రామమందిరాన్ని ప్రారంభించి దాని నుంచి రాజకీయంగా లబ్ధిపొందాలని బిజెపి చూస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మండిపడ్డారు. 2019 సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి శ్రీరాముడిని పూజించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను గౌరవిస్తూ మలిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరిలు స్పష్టంగా ఆరెస్సెస్, బిజెపి ఈవెంట్ ఆహ్వానాన్ని తిరస్కరించారని తెలిపారు.



## కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు

**న్యూఢిల్లీ, జనవరి 10:** వన్‌నేషన్‌వన్ ఎలక్షన్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్యానెల్‌కు ప్రజలనుంచి ఐదువేలకుపైగా సూచనలు అందినట్లు ప్రకటించారు. ఏకకాలంలో అన్ని ఎన్నికలు నిర్వహణకు సంబంధించి కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంది. అందుకోసం రాష్ట్రాలవారీగాకూడా ప్రజాభిప్రాయసేకరణచేసిన కమిటీకి ప్రస్తుతం ఐదువేలకుపైగా సిఫారసులు అందినట్లు తేలింది. ఈనెల 15వ తేదీవరకూ అందిన సిఫారసులను మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటామని కోవింద్‌కమిటీ వెల్లడించింది.

గత ఏడాది సెప్టెంబరులో రూపొందించిన ఈ కమిటీ ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అభిప్రాయసేకరణ జరుపుతోంది. ఇప్పటికే రాజకీయ పార్టీలకు కూడా లేఖలురాసింది. పరస్పరం అంగీకారయోగ్యమైన తేదీన సమావేశం నిర్వహించేందుకు లేఖరాసినట్లు కమిటీ ప్రకటించింది. స్పందనరాకపోవడంతోమరోసారి లేఖరాసింది. మొత్తం ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్రపార్టీలు, ఏడు రిజిస్టరు అయిన గుర్తింపులేని పార్టీలకు కూడా లేఖలు రాసినట్లు తేలింది. ఇప్పటి వరకూ లాకమిషన్ సిఫారసులు,అభిప్రాయాలను మాత్రమే తీసుకున్న కమిటీ మరోసారి లాకమిషన్‌ను హాజరుకావాలని కోరింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు కమిటీ అధ్యయనంచేస్తోంది. రాజ్యాంగంలోని వెసులుబాటును ఆసరా చేసుకోవడంతోపాటు చట్టపరమైన ఉన్న సదుపాయాలను కూడా ఇందుకోసం వినియోగించి అవసరమైతే రాజ్యాంగ సవరణకు నిర్దిష్టమైన సవరణలుచేసేందుకు స్పష్టమైన హామీలు ఇవ్వాలని కేంద్రం కోరింది. ప్రజల ప్రాతినిధ్య చట్టం 1950, ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం కూడా ఇందుకు వెసులుబాట్లను పరిశీలిస్తోంది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు రాజ్యాంగ సవరణ అనేది ఏరూపంలో ఏవిధానంలో చేయాలో అన్నది స్పష్టంగాసూచించాలని కమిటీ లాకమిషన్‌ను కోరింది.

# ప్రాణం తీసిన బొగ్గుల కుంపటి

## కుటుంబంలో ఐదుగురు చిన్నారుల దుర్మరణం!



**లక్నో, జనవరి 10:** మన జీవితంలో కొన్ని సంఘటనలు మనం అనుకోకుండా యాదృచ్ఛికంగా జరిగిపోతాయి. కొన్ని మంచి జ్ఞాపకాలను మిలిగిస్తే కొన్ని భరించలేని బాధకు దుఃఖానికి కారణం అవుతాయి. ఒక బొగ్గుల కంపెనీ ఐదురుగు ప్రాణాలు తీస్తుందని ఊహించని కుటుంబం చేసిన పని ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఆ రోజంతా పిల్లలతో సంతోషంగా గడిపిన కుటుంబం ఊహకందని దారుణ విషాద ఘటనతో షాక్‌కు గురైంది. బొగ్గుల కుంపటి కాలయముడై ఐదుగురి చిన్నారుల ప్రాణాలకు యమపాశమైంది. అసలే చలికాలం కావడంతో ఎముకలు కొరికేస్తున్న చలిలో చలి బాధ నుంచి కాపాడుకోవడం కోసం ఒక కుటుంబం చేసిన పని అయిదుగురి ప్రాణాలను హరించింది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన దారుణ సంఘటన స్థానికులను కన్నీటి పర్యంతం చేసింది. చలి నుంచి ఉపశమనం కోసం ఇంట్లో ఏర్పాటు చేసుకున్న బొగ్గుల కుంపటి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చిన్నారుల ప్రాణాలను హరించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అమ్రోహ జిల్లాకు చెందిన కుటుంబం చలిని తట్టుకోలేక రాత్రి పడుకునే ముందు ఇంట్లో వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటిని ఏర్పాటు చేసుకుంది. ఇంటి తలుపులు, కిటికీలు మూసివేసి కుటుంబ సభ్యులంతా గాఢనిద్రలోకి మునిగిపోయారు. కాసేపటికీ బొగ్గుల కుంపటి నుంచి దట్టమైన పొగలు ఇల్లంతా వ్యాపించాయి. అసలు ఏం జరుగుతుందో అర్థం చేసుకుని ఇంటి తలుపు తీసి బయటకు వచ్చేలోపే ఇంట్లో పడుకుని నిద్ర పోతున్న ఐదుగురు చిన్నారులు ఊపిరాడక మృత్యువాత పడ్డారు. వేడిగా ఉండడం కోసం పెట్టుకున్న బొగ్గుల కుంపటి ఐదుగురి ప్రాణాలు హరించడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది.

ఐదుగురు చిన్నారులు నిద్రలోనే విగతజీవులుగా మారటం అక్కడి వారందరినీ ఆవేదనకు గురి చేసింది. చిన్న బొగ్గుల కుంపటి వల్ల జరిగిన దారుణ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా అయింది. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. అందుకే చలిగా ఉందని వేడి కోసం మంటలు వేసుకునేవారు, కుంపట్లు పెట్టుకునే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించబడింది.

# బిల్కిన్ బానో కేసు దోషుల్లో 9 మంది మిస్సింగ్



**గాంధీనగర్, జనవరి 10:** బిల్కిన్‌బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల హత్య కేసులో 11 మంది దోషుల శిక్షాకాలం తగ్గింపుని రద్దు చేస్తూ జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానీ, ఈ తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల్లో 9 మంది అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కేసులోని దోషులంతా దాహోద్ జిల్లాలోని రాంధిక్‌పుర్, సింగ్వాద్ గ్రామాలకు చెందిన వారు. గోద్రా అల్లర్ల నాటి వరకు బిల్కిస్ బానో కుటుంబం కూడా రాంధిక్‌పుర్‌లో నివసించేది. గత ఆదివారం వరకు వీరంతా ఊర్లోనే కనిపించినట్లు స్థానికులు తెలిపారు. సుప్రీంతీర్పు వెలువడ్డాక ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. వారం క్రితమే తమ కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు దోషుల్లో ఒకడైన గోవింద్‌నాయ్ తండ్రి మీడియాకు తెలిపారు. ఈ వార్తలపై దాహోద్ ఎస్పీ స్పందిస్తూ దోషుల లొంగుబాటుపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని వెల్లడించారు. అయితే వారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానించలేమని తెలిపారు. కొందరు తమ బంధువుల ఇళ్లకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. తమకు ఇంకా సుప్రీం కోర్టు తీర్పు కాపీ అందలేదన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల స్వగ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. 2002 గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది.

బిల్కిస్‌బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. అయిదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు దీన్ని సమర్థించింది. దోషులు 15 ఏళ్ల కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన కోర్టు గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబటింది. వారి విడుదల చెల్లదని తీర్పు వెలువరించింది.

# ఎన్నికల షెడ్యూలుకు ముందే మోడీ సుడిగాలి పర్యటనలు




**న్యూఢిల్లీ, జనవరి 10:** రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ ఈసారి తన వ్యూహాలను మరింతపదునుపెడుతోంది. బిజెపికి ప్రధానమంత్రి ప్రచార అంబాసిడర్‌కావడంతో ఈసారి మొత్తం రాష్ట్రాలన్నింటినీ చుట్టివచ్చే ప్రణాళికను బిజెపి సిద్ధంచేసింది. ఇప్పటికే మోడీ, తమిళనాడు, లక్షద్వీప్, గుజరాత్, కేరళ రాష్ట్రాలు పర్యటించగా ఈనెల 13వ తేదీ మహారాష్ట్ర, బీహార్‌లలో పర్యటించనున్నారు. అలాగే 13వ తేదీ తర్వాత జార్ఖండ్‌లో కూడా పర్యటించేవిధంగా బిజెపి రూట్‌మ్యాప్ సిద్ధంచేస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, సదస్సులు సమావేశాలతోపాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా జరిగే సభల్లో మోడీ తన ఎన్నికల ప్రచారం కూడా నిర్వహిస్తారని తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఇపుడు బిజెపి ప్రణాళిక కూడా కార్యాచరణకు వస్తోంది. ఫిబ్రవరి ఐదో తేదీలోపు అన్ని రాష్ట్రాలను ఒక విడత తన పర్యటనలు పూర్తిచేయాలని మోడీ కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని చిన్నరాష్ట్రాలు కూడా ఆయన పర్యటనలో ఉన్నాయి. ఇటీవలే రాజస్థాన్‌ను కూడా పర్యటించారు. అక్కడ డిజిపి ఐజిపిల సదస్సులో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో చర్చలుజరిపారు. ఇకపై ఆయన జరిపే పర్యటనల్లో రోడ్‌షో లేదా బహిరంగసభలను కూడా నిర్వహించాలనిచూస్తున్నారు. ఇప్పటికే వైబ్రంట్ గుజరాత్ పేరిట జరుగుతున్న ఇన్వెస్టర్ల సదస్సులో గుజరాత్‌లో పాల్గొన్నారు. మహారాష్ట్ర పర్యటనలో ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను ప్రారంభిస్తారు. నాశిక్‌లో జాతీయ యువజనోత్సవాలను ప్రారంభిస్తారు. నాశిక్‌లోనే ఆయన రోడ్‌షో కూడా ఉంటుంది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్, బెట్టియా, బీహార్‌లలో కూడా 13వ తేదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 22వ తేదీ అయోధ్య పర్యటనలో రామమందిరంలో విగ్రహప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొంటారు. పనిలోపనిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా ఈరాష్ట్రాల్లో పర్యటించి సంస్థాగత సమావేశాలు నిర్వహిస్తారు. షా ఆరు రాష్ట్రాల్లో పర్యటన చేయనున్నారు. ఉత్త రాన ఉన్న జమ్మునుంచి మొదలుపెట్టి ఈశాన్యంలో ఉన్న మేఘాలయలో కూడా పర్యటిస్తారు. తొమ్మిదవ తేదీ జమ్ములో ఎన్నికల సన్నద్ధతపై చర్చలుజరుపు తారు.

# సిబిఐ, ఇడి, ఐటిలకు ఎలాంటి సమాచారం ఇవ్వొద్దు

## జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ ఆదేశాలు

**రాంచి, జనవరి 10:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇడి పదే పదే తనకు సమన్లు జారీ చేస్తున్న వేళ జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ సంచలన ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు ఎలాంటి సమాచారాన్ని అడిగినా ఇవ్వకూడదని జార్ఖండ్ ప్రభుత్వంలోని అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు అడిగే ప్రశ్నలను క్యాబినెట్ సెక్రటరీ లేదా విజిలెన్స్ శాఖకు రిపోర్ట్ చేయాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని జార్ఖండ్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. ఈ క్రమంలోనే జార్ఖండ్ సిఎం ప్రధాన కార్యదర్శి వందనాదడేల్ ఒక లేఖను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ఇచ్చే నోటీసులకు నేరుగా అధికారులు సమాధానం ఇవ్వరాదని, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ లేఖలో పేర్కొన్నారు. అలా ఇస్తే సమాచారం అసంపూర్ణంగా ఉండే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే యాంటీ కరప్షన్ బ్యూరో ఉందని ఆ ఏజెన్సీ తమ శాఖకు నేరుగా రిపోర్టు చేస్తుందని వందనా దడేల్ పేర్కొన్నారు.ఒకవేళ ఎవరైనా అధికారికి ఇడి, సిబిఐ, ఐటి నుంచి లేఖ వస్తే వాళ్ల తమ ఉన్నతాధికారులను సంప్రదించాలని ఆ లేఖలో వెల్లడించారు. అయితే ఇప్పటికే జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్‌కు ఇడి అధికారులు 7 సార్లు సమన్లు జారీ చేశారు. అయితే ఆ సమన్లను పట్టించుకోని హేమంత్ సోరెన్ విచారణకు హాజరు కాలేదు. జార్ఖండ్‌లో ప్రస్తుతం హేమంత్‌సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్ పార్టీ మేజర్ భాగస్వామిగా కొనసాగుతోంది.



## నాసా మానవసహిత జాబిల్లి యాత్ర వాయిదా

### పెరిగ్రిన్ ఎఫెక్ట్

**వాషింగ్టన్, జనవరి 10:** దాదాపు 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి ల్యాండర్‌ను పంపాలని అమెరికా చేసిన ప్రయోగం విఫలమైన విషయం విదితమే. ఇంధన లీకేజీ కారణంగా పెరిగ్రిన్ వ్యోమ నౌక ప్రయోగాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఈ వైఫల్యంతో నాసా భవిష్యత్తులో చేపట్టే జాబిల్లి యాత్రలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ యేడాదిచివర్లో చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరిగేందుకు నలుగురు వ్యోమగాములను పంపాలని భావించిన నాసా, దాన్ని 2025కు వాయిదా వేసింది. ఈ యేడాది చివర్లో ఆర్టెమిస్-2 యాత్రను నిర్వహిస్తామని నాసాగతంలో ప్రకటించిన విషయం విదితమే.

ఇందులో నలుగురు వ్యోమగాములను జాబిల్లి ఉపరితలానికి 9వేల కిలోమీటర్ల దూరం లోని కక్ష్యలోకి పంపించనున్నారు. తాజా పరిణామాలతో ఈ ప్రయోగాన్ని వచ్చేయేడాది సెప్టెంబరుకు వాయిదా వేసినట్లు అమెరికా అంతరిక్ష సంస్థ తెలిపింది. 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి మనుషులను పంపించే ఆర్టెమిస్-3 యాత్ర 2026కు వాయిదా వేసింది. ఈ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములను చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి పంపించాలని నాసా సన్నాహాలు చేస్తోంది. ప్రైవేటు కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ అభివృద్ధిచేసిన పెరిగ్రిన్ ల్యాండర్‌ను గత సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి ప్రయోగించిన విషయం విదితమే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ఇంధనాన్ని కోల్పోవడం వల్లే ఈ సమస్య ఎదురైనట్లు గుర్తించిన శాస్త్రవేత్తలు ప్రయోగాన్ని విరమించుకున్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే ఆర్టెమిస్ యాత్రలకు నాసా ప్రైవేటు కంపెనీలపై ఆధారపడింది. తాజాగా విఫలమైన పెరిగ్రిన్ ల్యాండర్‌లో జాబిల్లి ఉపరితలాన్ని శోధించే అనేక సైన్స్ పరికరాలున్నాయి. ఆర్టెమిస్ యాత్రలో వెళ్లే వ్యోమగాములు దిగాల్సిన ప్రదేశాన్ని నిర్దేశించడం కూడా దీని ప్రయోగ లక్ష్యాల్లో ఒకటి. ఈ ప్రయోగం విఫలం కావడం వల్లే నాసా తదుపరి యాత్రలను ఆలస్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా, వచ్చే నెలలో మరో ప్రైవేటు కంపెనీ అభివృద్ధి చేసిన ల్యాండర్‌ను నాసా ప్రయోగించనుంది.

# భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌తోనే మాల్దీవుల్లో గెలుపు

## పిపిఎంపిఎన్సీ సంకీర్ణంపై ఇయూ ఎన్నికల మిషన్ నివేదిక



**మాలే, జనవరి 10:** మాల్దీవుల అధికార ప్రొగ్రెసివ్‌పార్టీ, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపుకోసం దేశం మొత్తం భారత్ వ్యతికరేక సెంటిమెంట్‌ను ప్రచారం చేసినట్లు యూరోపియన్ యూనియన్ ఎన్నికల సర్వే మిషన్ ప్రకటించింది.ఐరోపా ఎన్నికల పరిశీలక మిషన్ ఈసమగ్ర నివేదికను విడుదల చేసింది. సెప్టెంబరు తొమ్మిది 30వ తేదీల్లో రెండు విడతలుగా అధ్యక్ష ఎన్నికలు జరిగాయని తేల్చింది. హిందూ మహాసముద్రంలోని ఈద్వీపకల్ప దేశంలో ఈయూ ఈఓఎంలు ప్రత్యేకించి పిపిఎం, పిఎన్‌సి సంకీర్ణకూటమి చేసిన ప్రచారాలను విశ్లేషించింది. తమ దేశంపై భారత్ ప్రభావం ఎక్కువ పడుతున్నదన్న భయంతో ఎన్నికల్లో భారత్ వ్యతిరేకప్రచారం ఎక్కువచేసినట్లు తేల్చింది. దేశంలో భారతీయ మిలిటరీ సిబ్బంది ఉనికిని ఈ కూటమి జీర్ణించుకోలేకపోయింది. అలాగే నిధులసమీకరణ, ఆర్థిక అసమానతలతో ఈసంకీర్ణకూటమి వ్యవహరించిందని, కొంత మీడియా కూడా పాక్షికంగా ఏకపక్షంగా వ్యవహరించినట్లు ఈ పరిశీలక మిషన్ వెల్లడించింది. భారత్‌కు వ్యతిరేక ప్రచారానికి ఈ రెండు పార్టీలు కూడా విశేష కృషిచేసినట్లు ఈయూ మిషన్ వెల్లడించింది. ప్రభుత్వహామీలు ఇప్పటికీ నెరవేకర్చలేదని కొంత, పిపిఎం ప్రభుత్వాన్ని అణిచివేస్తున్నారన్న విషప్రచారం మరికొంత భారత్‌ను అవమాన పరిచేందుకు దోహదంచేసాయి. అవినీతి, విదేశీ జోక్యం పెరిగిందని, అంతేకాకుండా భారత మిలిటరీ తమ దేశంలో పదేపదే రావడాన్ని తమ దేశ సార్వభౌమత్వంపై భారత్ పట్టుపెంచుతోందన్న విమర్శలతో భారత్‌వ్యతిరేకప్రచారం మరింతగా చేసారు. 11 వారాల సుదీర్ఘపరిశీలనతో జాతీయ స్థాయి సంస్థల ఆహ్వానంమేరకు ఆదేశంలో పర్యటించి అధ్యయన నివేదికను రూపొందించి విడుదలచేసారు. అలాగే కించపరిచే భాషా ప్రయోగం జరిగిందని కూడా ఈయూ గుర్తించింది. వారి ప్రచారం మొత్తం భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌పైనే ఉందని, ప్రత్యేకించి మిలిటరీ సిబ్బంది తమ దేశంలో ఉండటంపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టి ప్రచారం చేసాయని ఈయూ మిషన్ ఆరోపించింది. అప్పటివరకూ ఉన్న అధ్యక్షుడు ఇబ్రహీం సోలేహ్ మరోసారి ఎన్నికయ్యేందుకు కసరత్తులు చేసినా 54శాతం ఓట్లతో పిపిఎం పిఎన్‌సి సంకీర్ణం ఆయనున్న ఓడించింది. ఈయూ పార్లమెంట్ సభ్యుడు నాచో శాంచెజ్ ఆమోర్ మాట్లాడుతూ ఈ అధ్యక్ష ఎన్నిక సాంకేతికంగా పటిష్ఠంగా జరిగినట్లు భావించాలని, ఎన్నికల కమిషన్ అదే తీరులో పనిచేసిందన్నారు. ఈయూ పరిశీలక మిషన్ 20 సిఫారసులు కూడాచేసింది. మాల్దీవుల్లో భవిష్యత్ ఎన్నికలు మరింత పారదర్శకంగా జరగాలంటే నిజనిర్ధారణ జరగాలని సమాచార లోపం ఉండకూడదని, మహిళలను నాయకత్వ స్థాయిల్లోకి మరింతగాపెంచాలని, రాజకీయంగాను మహిళలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈయూ పరిశీలక కమిటీ వెల్లడించింది.



### ఫీల్డింగ్‌చేస్తూ బాల్ తగిలి

## వెటరన్‌క్రికెటర్ మృతి

**ముంబయి, జనవరి 10:** మైదానంలో వెటరన్ క్రికెటర్ ఫీల్డింగ్‌చేస్తుండగా పక్కనే ఉన్న మరో పిచ్‌నుంచి బంతి ఎగిరివచ్చి తలను తాకడంతో ప్రాణాలుకోల్పోయాడు. ముంబయిలోని మాతుంగా దాద్కర్‌మైదానంలో జరిగిన ఈసంఘటన అందరినికలిచివేసింది. దార్‌పార్టీకాలనీ స్పోర్టింగ్‌క్లబ్ గ్రౌండ్‌లో జయేష్ సవాలా ఫీల్డింగ్‌చేస్తుండగా బంతి ఆతని చెవి వెనుకకు తగిలిందని అక్కడే ఉన్న పలువురు తెలిపారు. కిందపడిపోయిన ఆతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే జయేశ్‌చనిపోయాడని వైద్యులుప్రకటించారు. కుచి వీసా ఓస్వాల్ వికాస్ లెజెండ్ కప్‌లోభాగంగా 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్నవారికోసం టి20 టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. స్థలాభావంతో ఒకే మైదానంలో పక్కపక్కనే ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లు సాధారణంగా నిర్వహిస్తారు.

ఈ టోర్నీలోను అదేవిధంగా జరి గాయి. మ్యాచ్‌ల సమయంలో ఆటగాళ్లకు గాయాలయిన సందర్భాలున్నా ప్రాణాపాయం జరగడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనగా పోలీసులు కేసు నమోదుచేసారు. మృతదేహాన్ని స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకోసం తరలించారు. అయితే ఎటువంటి కుట్రలేదని పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.


**SMFG IndiaCredit**

**SMFG INDIA CREDIT COMPANY LIMITED**
**(formerly Fullerton India Credit Company Limited)**

కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నం. 101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400051.

**స్థిరాస్తుల అమ్మకానికి విక్రయ ప్రకటన**

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 మరియు ఏర్పాట్లు అనుసరించి నిబంధన 8 మరియు 9తో చదువబడే మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 క్రింద స్థిరాస్తి(లు) యొక్క అమ్మకం కొరకు 15 రోజుల యొక్క ఇ-వేలం విక్రయ ప్రకటన. ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియచేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్డ్ అయిన క్రింద పేర్కొనబడిన స్థిరాస్తులు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)/యొక్క అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో అక్కడే" "ఏదైతే ఎలా ఉందో అలా" మరియు "ఏది ఉందో దానినే" ప్రాతిపదికన క్రింద పేర్కొన్న తేదీన మరియు సమయంలో క్రింద పేర్కొన్న బకాయి మొత్తం తిరిగి వసూలు నిమిత్తం రాబట్టుకోవడానికి విక్రయిస్తున్నారు. మరియు తదుపరి వడ్డీ రియలైజేషన్ యొక్క తేదీ వరకు అపై ఇతర ఖర్చులు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) /సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి మొత్తాన్ని రుణగ్రహీతలు మరియు హామీదారు(లు) నుండి క్రింద పేర్కొన్న ప్రకారం తిరిగి రాబట్టుకోవడానికి విక్రయిస్తున్నారు. రిజర్వ్ ధర, బయానా (EMD) బయానా డిపాజిట్ యొక్క చివరి తేదీ కూడా క్రింద పేర్కొనబడినది.

| రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) /రుణ అకౌంట్ | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | రిజర్వ్ ధర బయానా మరియు బయానా దాఖలు చివరి తేది | ఇ-వేలం తేది మరియు సమయం |
|---|---|---|---|
| 1. M/S. శ్రీ లక్ష్మి బొటిక్ 2. చల్ల గొల్ల శ్రీ లక్ష్మి 3. చల్ల గొల్ల రవి తేజ 4. చల్ల గొల్ల మానస రుణ ఖాతా నం : 192420910668048 & 192420910721739 | 02.12.2021 రూ.33,58,660.26/- (రూపాయలు ముప్పై మూడు లక్షల యాభై ఎనిమిది వేల, ఆరు వందల మరియు అరవై మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) 01.12.2021 నాటికి | రిజర్వ్ ధర : రూ.24,90,000/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల తొంభై వేలు మాత్రమే) బయానా : రూ.2,49,000/- (రూపాయలు రెండు లక్షల నలభై తొమ్మిది వేలు మాత్రమే) బయానా డిపాజిట్‌కు చివరి తేదీ: 29.01.2024 | తేది: 30.01.2024 సమయం : ఉ.11.00గం. నుండి మ.2.00కు) ఒక్కొక్క 5 నిమిషం యొక్క పరిమితి లేని పొడిగింపులతో |

స్థిరాస్తి యొక్క వివరణ

ఆంధ్రప్రదేశ్ PIN: 521225, కృష్ణాజిల్లా, విజయవాడ (ఈస్ట్) SRO గుణదల యొక్క పరిధిలో మరియు విజయవాడ గ్రామీణ మండలం గొల్లపూడి గ్రామ మరియు గ్రామ పంచాయత్,లో వున్న ASST No. 8122, ఇం.నం. 23-8/1 T3 జై సాయి దుర్గా, ఫ్లాట్ నం.18 కలిగిన LP No.65/81, Rs.No.189 లో అన్ని ఇతర కామన్ సౌకర్యాలు మరియు నీరు, డ్రైనేజీ, మెట్లు, మోటార్ మొదలైన అన్ని ఇతర జాయింట్ సదుపాయాలతో సహా, ద్విచక్ర వాహనాల పార్కింగ్‌లకు 20.0చ.అడుగులు మరియు కామన్ ఏరియాకు 100.0 చ.అడుగులు, ప్లింత్ ఏరియా 800.0 చ.అడుగులతో 3వ అంతస్తులో T-3 దేనిలో అయితే "జయ సాయి దుర్గా (J.S.)" పేరిట క్రింద నిర్మించబడిన అపార్ట్‌మెంట్స్‌లలో ఏదైతే 316.25 చ.గజాలు లేదా 264.62 చ.మీటర్ల యొక్క మొత్తం విస్తీర్ణంలో నిర్మింపబడి 22.0 చ.గజాలు లేదా 18.39 చ.మీటర్ల విస్తీర్ణం యొక్క అవిభాజ్య షేర్. సరిహద్దులచే: షెడ్యూల్ సరిహద్దులు : 'A' షెడ్యూల్-భూమి సరిహద్దులు : తూర్పు: ఇమ్మానేని వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి-45.0" అడుగులు. దక్షిణం: రంగుల లక్ష్మీ కుమారి యొక్క ఆస్తి- 62.6" అడుగులు. పడమర : రోడ్- 45.0" అడుగులు. ఉత్తరం : మామిడి బత్తుల సత్యవతి యొక్క ఆస్తి-64.0" అడుగులు. 'B' షెడ్యూల్ - (ఫ్లాట్ సరిహద్దులు) తూర్పు: బహిరంగం. పడమర : ఫ్లాట్ నం. T-2. దక్షిణం : బహిరంగం. ఉత్తరం : కామన్ కారిడార్.

విక్రయం యొక్క సవివర నియమాలు మరియు నిబంధనలకు దయచేసి వీరిని సంప్రదించండి. 1) శ్రీ రఘు BS: +91-9886273806. 2) శ్రీ వినాయక్. కె: + 91-9900817064. 3) శ్రీ ఎ. సురేష్: + 91-9848525928. 4) శ్రీ M.A. శివ నాగేంద్ర: + 91-8374702629 లేదా ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ i.e. www.smfgindiacredit.com లో ఏర్పాటు చేయబడిన లింక్‌కు సంప్రదించండి.

తేదీ : 11/01/2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి-
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)




# శ్రీకాళహస్తిలో అయోధ్యరాముని అక్షింతల పంపిణి

### -ఇంటింటికి పంపిణి చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి

**శ్రీకాళహస్తి,జనవరి 10 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ధార్మిక కార్యక్రమాలకు పెట్టిందిపేరుగా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున ప్రతి నెల ఒక్కొక్క ఉత్సవాల్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోనూ, చుట్టుపక్కల గ్రామాల్లో ఒక్కొక్క గ్రామానికి మూడు నాలుగు రామమందిరాలున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా 20 రోజుల పాటు సంబరాలు జరపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలోనే సీతారాముల కళ్యాణాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం భారీ ఎత్తున నిర్వహించే సంప్రదాయం కూడా ఉంది.

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి సారధ్యంలో:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో అయోధ్యరాముని అక్షింతలు పంపిణి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పదిహేను రోజులుగా శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గంలో అయోధ్యరాముని అక్షింతల పంపిణి కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు చేరాలనే లక్ష్యంతో బిజెపి ప్రముఖులతో కమిటీలను ఏర్పాటు చేసారు. జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి సారధ్యంలో కమిటీలు పని చేసే విధంగా రూపొందించారు. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి రోజూ అక్షింతలు ఒక్కొక్క వార్డుకు చేర్చుతున్నారు. దాంతో వార్డుల్లో కాషాయా జెండాలు దర్శనమిస్తున్నాయి. జనం నుంచి కూడా మంచి స్పందన వస్తుంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సుమారు వంద సంవత్సరాలకు పూర్వం నాటి శ్రీరామమందిరాలు బంగారు తో రూపొందించిన సీతారాముల చిత్రపటాలున్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని వార్డు వార్డులో కూడా సీతారాముల మందిరాలు వెలసి ఉన్నాయి. అంతేకాక శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాళెంలో సీత కోసం రాములు అడవుల వెంబడి వచ్చినపుడు ఇక్కడ శివాలయం నిర్మాణాన్ని చేపట్టి లింగాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇటీవల ప్రభుత్వం 150 గ్రామాల్లో శ్రీరామ మందిరాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసారు.

**22న దీపాలతో అర్చన:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శ్రీరాముని అక్షింతల పంపిణికి సంబంధించి కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ఇంటింటికి అక్షింతలు పంపిణి చేసామన్నారు. సీతారాముల కృపా కటాక్షాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం సస్యశ్యామలం కావాలని శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం రామరాజ్యంగా వెలుగొందాలని కోరుకుంటున్నామన్నారు. ఈ దివ్యక్షేత్రంలోని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఇందుకు సీతారాముల ఆశీస్సులుండాలనే లక్ష్యంతోపంపిణి చేస్తున్నామన్నారు. శ్రీరాముని ఆశీర్వాదంతో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు ఇంటిలోని పూజా మందిరంలో ఈ నెల 22 వరకు పూజించి ఆరోజు శిరస్సు పై చల్లుకొని ఆశీర్వాదం తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఆరోజు ఇంటి దగ్గర ప్రమిదలను ఏర్పాటు చేసి దీపాలు వెలిగించి శ్రీరాముని పూజింజాలని పిలుపు నిచ్చారు. ఆ రోజు పండగ వాతావరణం కల్పించాలని శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం దీపాల వెలుగుతో దేదీప్యమానంగా వెలిగిపోవాలన్నారు.



# జగనన్నతోనే నా రాజకీయ ప్రయాణం

### శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**విజయవాడ,జనవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌ను అనుసరించే తాను రాజకీయాల్లో కొనసాగుతునా ్ననని శింగనమల ఎమ్మెల్యే పద్మావతి స్పష్టం చేసారు. సామాజిక మాధ్యమాల్లో తనపై దుష్ప ్రచారాన్ని చేస్తున్నారన్నారు. తాను వైకాంగ్రెస్‌పార్టీలోనే ఉనా ్నన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లోకి ప్రవేశించే సమయంలో తానేదో భారీ స్థాయిలో భవిష్యత్తు ఊహించి రాలేదని ప్రజలకుసేవ చేసేందుకు కచ్చితంగా జగనన్నలాంటి నాయకుడితోనే కలిసి పనిచేయాలని కోరుకున్నట్లు చెప్పారు. జగనన్న తనను సొంత చెల్లెలు మాదిరిగా చూసుకున్నారని తెలిపారు. జగనన్న ఆదేశిస్తే ఎలాంటి పదవి లేకున్నా పార్టీ కోసం పని చేస్తానన్నారు., తన సీటును వదులుకునేందుకు సైతం సిద్ధమేనని ప్రకటించారు. దేశ చరిత్రలో గుర్తుండిపోయేలా ఎస్సీలకు సీఎం జగన్ మేలు చేశారిన గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలూ జగనన్న పరిపాలన పట్ల ఎంతో సంతేషంగా ఉన్నాయని చెప్పారు. ఊపిరి ఉన్నంత వరకు వైఎస్సార్ సీపీలోనే పనిచేస్తానని తెలిపారు. తనను జగనన్నకు దూరం చేయాలనికుట్రలు చేస్తే ఏ స్థాయి వ్యక్తికైనా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయలతో దిగజారిపోతున్నారని విమర్శించారు. తాను అధికారుల పనితీరుపై ఎఫ్‌బీ లైవ్‌లో మాట్లాడితే, వక్రీకరించి ప్రచారం చేసా రన్నారు. తాను ఏం మాట్లాడింది రికార్డు అయి ఉంటుందని, అది చూస్తే వాస్తవాలు తెలుస్తాయనా ్నరు. సీఎం జగన్ తన దగ్గర ఆ అంశాల గురించి ప్రస్తావించ లేదన్నారు. నియోజకవర్గలో అభివృద్ధి పనుల గురించి అడిగారని తెలిపారు. ఆయనకు అన్ని వివరించానన్నారు.



# సెలవులో టిటిడి ఇఒ ధర్మారెడ్డి


### - ఇన్‌ఛార్జి ఇఒగా వీరబ్రహ్మంకు బాధ్యతలు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం కార్యనిర్వహణాధికారి, అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి దీర్ఘకాలిక శెలవుపై వెళ్ళారు. ఆయన వ్యక్తిగత కారణాలతో 16రోజులు పాటు సెలవు పెట్టి అమెరికా వెళుతున్నారనేది సమాచారం. బుధవారం తన విధుల నుండి ఆయన సెలవుపై వెళ్ళారు. ఆ స్థానంలో ఇన్‌ఛార్జి ఇఒగా టిటిడి జెఇఒ వీరబ్రహ్మంకు బాధ్యతలు అప్ప గించారు. 2019లో విధుల్లో చేరిన ధర్మారెడ్డి ఎక్కువ రోజులు సెలవుపెట్టడం ఇదే తొలిసారి. టిటిడి కార్యకలాపాలు, దర్శనాలు, ఇతరత్రా కార్యక్రమాలు ఇన్‌ఛార్జి ఇఒ గా వీరబ్రహ్మం పర్యవేక్షిస్తారు.



# అన్నప్రసాదానికి మిల్లర్ల నుంచే నాణ్యమైన బియ్యం

### - కొనుగోలుకు కార్యాచరణ సిద్ధంచేస్తున్న టిటిడి



**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు ...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో రుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదాల తయారీకి టిటిడి నాణ్యమైన బియ్యంను రైస్‌మిల్లర్ల నుంచే నేరుగా కొనుగోలుచేయనుంది. ఇందుకు అవసరమైన కార్యాచరణ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాలోచనచేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణారాష్ట్రాలకు చెందిన రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమావేశమయ్యారు. అయితే కార్యాచరణలో కొంత జాప్యం జరుగుతోంది. అన్నప్రసాదం భవనంలో రోజువారీ అవసరాలకు అనుగుణంగా 12 టన్నులపైగా బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఒకేసారి 4వేలమంది భక్తులు భోజనం స్వీకరించేలా ఏర్పాట్లు ఉన్నాయి. అయితే ఎంతో రుచిగా శుచిగా అన్నప్రాదాలు తయారు చేస్తున్నా చిన్నపాటి ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్నప్రసాదం కోసం నాణ్యమైన బియ్యంను రైస్‌మిల్లర్ల నుంచే కొనుగోలుచేయడానికి చూస్తున్నారు. తిరుమలేశుని దర్శనానికి ప్రతిరోజూ దేశవిదేశాల నుంచి లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. భక్తులు ఆకలి అనేది తెలియకుండా ఎప్పటికప్పుడు రుచికరంగా నాణ్యమైన అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. దాతల విరాళాలతో అన్నప్రసాద వితరణ యజ్ఞాన్ని టిటిడి నాలుగుదశాబ్దాలుగా నిరాఘాటంగా కొనసాగిస్తోంది. సాధారణ రోజుల్లో లక్షమంది వరకు భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. పర్వదినాలు, ప్రత్యేక రద్దీ రోజుల్లో లక్షన్నరమంది వరకు కూడా అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ఆహారపదార్థాలను దాతలైన రైతులనుంచి కొనుగోలుచేసేదిశగా అడుగులు వేశారు. 2013వ సంవత్సరం నుండి 2019 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని రైస్‌మిల్లర్ల అసోసియేషన్ నుంచి నాణ్యమైన సోనామసూర బియ్యం టిటిడి కొనుగోలుచేసింది. 2019లో ధర్మకర్తలమండలి మార్పుతో అప్పటి పాలకమండలి ఆదేశాలతో టెండర్‌ద్వారా బియ్యం కొనుగోలుచేస్తున్నారు. టెండర్ ప్రక్రియద్వారా కొనుగోలుచేయడం ద్వారా వ్యాపారులు మిల్లర్ల నుంచి కొనుగోలుచేసి టిటిడికి సరఫరా చేస్తున్నారు. టిటిడి వర్గాల సమాచారం మేరకు టెండర్‌ద్వారా కిలో 38రూపాయలకు వ్యాపారస్థులు బియ్యం సరఫరా చేస్తున్నారు.

# పాండిచ్చేరి నుంచి బాపట్లకు మద్యం తరలింపు

### - తడ వద్ద స్వాధీనం చేసుకున్న పోలీసులు - ఒకరి అరెస్ట్

**తడ, జనవరి 10 ప్రభాతవార్త** పాండిచ్చేరిలో తక్కువ ధరకు కొనుగోలు చేసి తమిళనాడు మీదుగా ఆంధ్రాకు తరలివస్తున్న ఖరీదైన మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆంధ్రా, తమిళ నాడు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మండలం భీములవారిపాలెం ఎన్నికల తనిఖీ కేంద్రంలో ఈ మద్యం పట్టుబడింది. 15 రోజుల క్రితం సరిహద్దుల్లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేసి తమిళనాడుకు వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా తిరుపతి ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు, నాయుడుపేట డిఎస్పీ ఎం. రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం రాత్రి నుంచి వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ మద్యం బండారం బయటపడింది. బుధవారం తడ పోలీసుస్టేషన్‌లో డిఎస్పీ ఎం.రాజగోపాల్‌రెడ్డి మీడియా సమావేశంలో పట్టు బడిన మద్యం గురించి వివరించారు. ట్రైనింగ్ డిఎస్పీ పి.సింధు ప్రియ, సూళ్లూరు పేట సిఐ ఎం. మధుబాబు, తడ ఎస్ఐ జె.పి. శ్రీనివాసరెడ్డి, వారి సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా నాలుగు కేసులలో ఉన్న 114 ఫుల్, 10 క్వార్టర్ బాటిళ్లు పట్టుబడ్డాయి. ఇందులో రాయల్ స్టాగ్ డీలక్స్ విస్కీ 69 ఫుల్ బాటిళ్లు, మాన్షన్ హౌస్ ఫ్రెంచ్ బ్రాందీ 37 ఫుల్ బాటిళ్లు, బ్లెండర్స్ ప్రైడ్ రేర్ ప్రీమియం విస్కీ 8 ఫుల్ బాటిళ్లు, నంబర్ వన్ మెక్‌డవల్స్ గోల్డ్ ఇండియన్ విస్కీ 10బాటిళ్లు ఉన్నాయి. జూపూడి బెటేశ్వరరావు అనే నిందితుడిని ఈ కేసులో తరలిస్తున్నట్లు అనుమానించి పట్టుకున్నారు.



# చంద్రబాబును ఓడించడం మంత్రి పెద్దిరెడ్డి వల్ల కాదు

### - టిడిపి అధికారప్రతినిధి సుధాకర్‌రెడ్డి



**తిరుపతి,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం పనిచేసే టిడిపి అధినేత చంద్రబాబునాయుడును కుప్పంలో ఓడించడం మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి తరంకాదని టిడిపి అధికారప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో ఓడిపోతామన్న భయంతోనే రాజంపేట లోక్‌సభ స్థానానికి పోటీచేయాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కుప్పంలో ఓడిపోతామన్న భయంతో చంద్రబాబు రెండు చోట్ల పోటీచేస్తారని చెప్పడంలో అర్థంలేదన్నారు. బాబు కుప్పంలో వరుసగా ఏడుసార్లు గెలిచి ఓటమి ఎరుగని ధీరుడని ఎన్‌బి చెప్పారు. చంద్రబాబు తిరిగి గెలిస్తే పెద్దిరెడ్డి రాజకీయ సన్యాసానికి సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఈ సారి ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఉన్న 14 నియోజకవర్గాల్లో టిడిపి గెలిచి పూర్వ వైభవం సాధిస్తామని చెప్పారు.

1983,1994లో 14సీట్లు గెలిచిన విషయం ఆయన గుర్తుచేశారు. వైసిపి పనితీరు బాగాలేకపోవడం వల్లే అభ్యర్థుల మార్పునకు తహతహ లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన మంత్రులు కె.నారాయణస్వామి, ఆర్‌కె రోజాకు టిక్కెట్లుఇచ్చే ధైర్యం చేయలేక పోతున్నారని అన్నారు. హిందూపురంలో బాలకృష్ణ ఈసారి భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో వైసిపి పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని, విద్యుత్‌ఛార్జీలు పెంచడం, సర్‌ఛార్జీల పేరుతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలపై భారం మంచిదికాదన్నారు. అలాగే ఇంటింటికి రేషన్ సరఫరా, ఫెన్షన్లు, వైసిపి నేతల అరాచకాలపై ప్రజలు మండిపడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇవన్నీ జగన్‌కు వ్యతిరేకమేనని అన్నారు.

# బిసిలకు సిఎం జగన్ వెన్నుదన్ను: సజ్జల

**విజయవాడ, జనవరి10, ప్రభాతవార్తప్రతినిధి:** బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అగ్రవర్ణాలతో పోటీ పడేలా చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితపన పడుతున్నారని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న స్కీమ్‌ల నుంచి అత్యధికంగా లబ్ధి పొందుతున్నది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలేనని చెప్పారు. తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన రజకుల ఆత్మీయ సమావేశంలో సజ్జల పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రజక కార్పొరేషన్ ఛైర్మన్ మీసాల రంగయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ స్కీమ్‌లను పరిశీలిస్తే నాలుగున్నరేళ్ల కాలంలో 18 లక్షల రజక కుటుంబాలకు డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాల్లో 5600కోట్ల రూపాయలు వేశాం. నాన్ డీబీటీలను కూడా కలుపుకుంటే 17 వేల కోట్ల రూపాయలు రజక కుటుంబాలకు ఇచ్చాం. ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త సగర్వంగా చెప్పుకోవచ్చు. దేశంలో బీసీలు సీఎంలుగాఉన్నా ఏపీలో ఇచ్చినన్ని నామినేటెడ్ పదవులు బీసీలకు ఇవ్వలేదనే వాస్తవాన్ని గమనించాలి. రాజకీయ పార్టీలు ఆయా వర్గాలను కేవలం ఓటు బ్యాంకులు గానే చూశాయి. గతంలో రజకులకు చంద్రబాబు కేవలం ఐరన్ బాక్సులు ఇచ్చి మభ్యపెట్టాడు. బీసీల సమస్యల పరిష్కారం కోసం వెళ్తే అవమానించారు. మళ్లీ ఇప్పుడు మాత్రం జయహో బీసీ అంటూ సభలు పెట్టి ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు. బీసీలు ముమ్మాటికి చంద్రబాబును నమ్మేస్థితిలో లేరన్నారు.



# ప్రభుత్వ ధృవీకరణ పత్రాలపై సిఎం ఛాయా చిత్రాన్ని వేయడంపై హైకోర్టులో పిటిషన్

### - సిఎస్ సహా పలువురు ప్రభుత్వాధికారులకు హైకోర్టు నోటీసులు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఇచ్చే ధృవీకరణ పత్రాలపై సీఎం జగన్ ఛాయా చిత్రాన్ని, నవరత్నాల కార్యక్రమం ముద్రించడంపై హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ప్రభుత్వానికి సర్టిఫికెట్లపై సీఎం బొమ్మలు వేయడాన్ని సవాల్ చేస్తూ అమరావతి బహుజన జేఏసీ ఛైర్మన్ పోతుల బాలకోటయ్యహైకోర్టులో ఫిటిషన్ వేశారు. దీనిపై బుధవారం న్యాయస్థానం విచారణ జరిపింది. పిటీషనర్ తరపున సీనియర్ కౌన్సిల్ వైవి రవి ప్రసాద్, ఉమేష్ చంద్ర వాదనలు వినిపంచారు. కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లపై సీఎం జగన్ బొమ్మ నవరత్నాల కార్యక్రమం ప్రింట్ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సర్టిఫికెట్లపై కేవలం జాతీయ చిహ్నం లేదా రాష్ట్ర ఎంబ్లామ్ మాత్రమే ఉండాలని న్యాయవాదులు వాదలను వినిపించారు. ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో నిబంధనలకుఇది పూర్తి విరుద్ధమని అన్నారు. సర్టిఫికెట్లు తీసుకునే ప్రజలను ప్రభావితం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. వాదనలు విన్న అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గ్రామ వార్డ్ సచివాలయం ప్రిన్సిపుల్ సెక్రటరీ, సోషల్ వెల్ఫేర్‌సెక్రటరీలకు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశించింది.

# కోడిపందాలు, పేకాటలు ఆడితే కఠిన చర్యలు

### ఆంధ్రా సరిహద్దు చెక్‌పోస్టువద్ద రూ.10 లక్షల నగదు పట్టివేత

### - నందిగామ ఎసిపి జనార్ధన నాయుడు

**జగ్గయ్యపేట, జనవరి 10, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ సబ్‌డివిజన్ పరిధిలో ఎక్కడైనా కోడిపందాలు-పేకాటలు-జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి జనార్ధన నాయుడు, జగ్గయ్యపేట సిఐ జానకీరామ్, ఎస్ఐ ఆనంద్‌కుమార్ హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి జనార్ధన నాయుడు మాట్లాడుతూ కోడి పందాలు నిర్వహించేవారు, కోడి కత్తుల తయారీదారులు, పందేల బరిలు, పేకాట ఏర్పాట్లు చేసే వారిని కొందరిని గుర్తించి ఇప్పటికే వారిపై బైండోవర్ కేసులు నమోదుచేశామన్నారు. అసాంఘిక క్రీడలు నిర్వహించే వారిపై గట్టి నిఘా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. పందాల నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కేసులు నమోదుచేస్తామని, యువత సంప్రదాయక క్రీడలైన కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్, బ్యాట్మింటన్‌లకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. కోడి పందాల కేసు నమోదైతే యువత తమ బంగారు భవిష్యత్తును కోల్పోతారని హెచ్చరించారు. కోడి పందాలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను పోలీసులకు అందివ్వాలని, ఇలా అందించే వారి వివరాలను రహస్యంగా ఉంచుతామని అన్నారు. రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద లెక్కల్లేని రూ.10 లక్షల నగదు పట్టివేత రాష్ట్ర సరిహద్దులోని జగ్గయ్యపేట మండలం గరికపాడు హైవే చెక్‌పోస్టు వద్ద వాహనాలను సాధారణ తనిఖీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి వాహనంలో ఎలాంటి లెక్కలులేని రూ.10 లక్షల నగదును చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు సీజ్‌చేసినట్లు సిఐ జానకీరామ్ తెలిపారు. వ్యక్తిపై కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# హిందూపురం, కుప్పంలో వైఎస్సార్సీ గెలవబోతోంది

### ఇక్కడ ఎన్నికలను నేనే పర్యవేక్షిస్తా: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**హిందూపురం, జనవరి 10 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే, ఎంపి స్థానాలతో పాటు కుప్పంలో కూడా వైసిపి తొలిసారి గెలిచి బోణీ కొట్టనుందని రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి, ఆ పార్టీ రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హిందూపురం నియోజకవర్గంలో 6 రోజుల పంచాయతీ సమీక్షల పర్యటనలో భాగంగా మూడవ రోజు లేపాక్షి మండలం మానెంపల్లిలో బుధవారం మీడియా



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్రంలో అభ్యర్థులు, దీపిక, శాంత

సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ పాల్గొన్నారు. మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి తొలిసారి ఇద్దరు బిసి మహిళలను ఇక్కడ బరిలోకి దించి తద్వారా మహిళలకు పెద్దపీట వేశారన్నారు. వీరి గెలుపు కోసం తాను పర్యటిస్తూ గ్రామాల్లో ఏవైనా సమస్యలు వుంటే తెలుసుకుంటూ వీలైతే ఎన్నికలలోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అలాకానిది ఎన్నికల తరువాత పూర్తి చేస్తామన్నారు. ఏపిలో పేదలందరికి లబ్ది, సమన్యాయం జరుగుతోందన్నారు. హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ చంద్రబాబు బంధువు కనుక ఏదో అభివృద్ధి చేస్తాడని చెప్పి నమ్మి రెండుమార్లు ప్రజలు గెలిపిస్తే వారికి నిరాశే మిగిలిందన్నారు. మానెంపల్లి గ్రామంలో కూడా 18.90 కోట్లతో సంక్షేమపాలన లబ్ది చేకూర్చామన్నారు. హిందూపురంలో 6 రోజుల పాటు మూడు మండలాల పంచాయతీల్లో తిరుగుతున్నానని రెండవ విడత మున్సిపాలిటీలో పర్యటిస్తానన్నారు. ఎన్నికల హామీల్లో 99.5 శాతం పూర్తి చేసిన మేము ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతామని టిడిపికి ఆ పరిస్థితి లేదన్నారు. కుప్పం, హిందూపురం స్థానాల్లో గెలుపు కోసం ప్రత్యేక ప్లాన్ ఏమిలేదన్నారు. అన్ని స్థానాలు మాదిరిగే ఇక్కడ కూడా పనిచేస్తున్నామన్నారు. కుప్పంలో సర్వే ప్రకారంలో వైసిపి గెలవబోతోందని చెప్పారు. అందుకే చంద్రబాబు రెండవ చోట పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అదే జరిగితే అతను ఓటమిని ఒప్పుకున్నట్లేనన్నారు. ప్రస్తుతం వైసిపి టికెట్ల కేటాయింపులో గందరగోళం పరిస్థితులపై స్పందించిన మంత్రి అధికారపార్టీకి ఆ డిమాండ్ మామూలేనన్నారు. చంద్రబాబును తాను మీడియా ముఖంగా ప్రశ్నిస్తున్నానని..ఎందుకు మీరు అభ్యర్థులను ప్రకటించలేదు మీ అజెండా ఏమిటన్నారు. జనసేనలో ఆ పార్టీకి పవన్‌కళ్యాణ్ తప్పా పోటీ చేసేవారు ఎవరు వున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరికతో బలం పుంజుకుంటుందా అన్న ప్రశ్నకు ఏపిలో కాంగ్రెస్ ఎక్కడ వుందని మంత్రి పెద్దిరెడ్డి ఎదురు ప్రశ్న వేశారు. ఒకటి రెండు చోట్ల మా పార్టీ టికెట్లు రానివారు, అసమ్మతివారు ఆ పార్టీలో చేరి వుండవచ్చన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రాలేదని కనీసం పది, పదిహేనేళ్ల ఆ పార్టీ పుంజుకునేందుకు సమయం పట్టవచ్చన్నారు. గతంలో తాను కూడా కాంగ్రెస్‌లో ప్రధాన పదవుల్లో పనిచేశానని తిరుపతిలో సోనియాగాంధీ సభ తన ఆధ్వర్యంలో జరిగిందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ బలంపై ప్రచారం చంద్రబాబు కుట్రలో భాగమేనన్నారు. విజయవాడ ఎంపి కేసినేని వ్యవహారంపై నో కామెంట్ అన్నారు. సీమలో వైసిపి గతంలో మాదిరే అత్యధిక స్థానాల్లో గెలుస్తుందన్నారు. ఆళ్లగడ్డ సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాయలసీమ ద్రోహి జగన్ అనడాన్ని ఊటంకిస్తూ ఉప్పుకారం తినేవాళ్లు ఎవరైనా అలాంటి మాటలు చెబుతారా అన్నారు. కుప్పంలో ఏడుమార్లు గెలిచి అక్కడ హంద్రీనీవా నీరు కూడా ఇవ్వలేదని సిఎం జగన్ ఇచ్చారన్నారు. మున్సిపాలిటీని సైతం రెవెన్యూ డివిజన్, పోలీసు సబ్‌డివిజన్లను తమ ప్రభుత్వమే చేసిందన్నారు. తనను ఎన్నుకున్న కుప్పంనే అభివృద్ధి చేయని చంద్రబాబు రాష్ట్రానికి ఏమి చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో వుందన్నారు. కుప్పం, హిందూపురం కంచుకోటలు కాదు అడి డొళ్ల అని అభివర్ణించారు. శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తాజా వివాదంపై మాట్లాడుతూ హంద్రీనీవా నీటి కేటాయింపుల్లో ఉమ్మడి జిల్లాలు అనంత, చిత్తూరు, కడపకు వున్నప్పటికి అనంతలో దుర్భిక్షపరిస్థితుల వల్ల తాము ఏనాడు అభ్యంతరం చెప్పలేదన్నారు. అంతేకాకుండా కుప్పంలో హంద్రీనీవా పనులు చంద్రబాబు తన హయాంలో చేయకపోతే సిఎం జగన్ చేశారని అందుకే నెలరోజుల్లో నీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ఎమ్మెల్యే ఎందుకు అలా మాట్లాడిందో అర్థం కావడంలేదన్నారు. హిందూపురం వైసిపిలో విభేదాలపై మాట్లాడుతూ అలాంటివి ఏమి లేవన్నారు. పోలీసు అధికారి అయిన ఇక్బాల్‌ను ఇక్కడ పార్టీని పికప్ చేస్తాడనుకున్నామని కాని అలా జరగకపోవడంతో అందుకే కొత్త అభ్యర్థిని బరిలోకి దించామన్నారు. వాస్తవానికి ఇక్బాల్ హిందూపురంకు చెందిన వాడుకాదని కర్నూల్‌కు చెందిన వాడని మేమే ఇక్కడ తెచ్చిపెట్టామని గత ఎన్నికల్లో 8 వేల ఓట్లు అదనంగా తెచ్చుకుని వుంటే ఆయన గెలిచి వుండేవాడన్నారు. నవీన్‌నిశ్చల్ పర్యటనకు దూరంగా వుండడంపై మాట్లాడుతూ నిన్నటి రోజు తనను వచ్చి కలిశాడని తనకు పర్సనల్ కారణం వున్నదన్నారు.

# రాముడి పేరుతో రాజకీయ డ్రామా చేస్తున్న బిజెపి! ఆరెస్సెస్ చెప్పు చేతల్లో కేంద్ర ప్రభుత్వం

### - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బేబి విమర్శ

**ప్రభాతవార్త-ఏలూరు** మూడు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాముడి పేరుతో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడతోందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి తీవ్రంగ విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఆర్‌ఎస్ఎస్ అదుపు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు అస్పష్టంగా వున్నాయని, అందువల్ల జరగబోయే ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఎవరితో కలిసి వెళ్ళేది త్వరలోనే చెబుతామని పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బిజెపి మతోన్మాధ శక్తులతో పోరాడుతుందని, అటువంటి వారితోనే తమ ప్రయాణం సాగుతుందన్నారు. అంగన్‌వాడీల అణచివేత ధోరణి వల్ల వైసిపి ప్రభుత్వం అధికారం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. బుధవారం నుండి రెండు రోజుల పాటు ఏలూరులో జరుగుతునన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బివి.రాఘవులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేబి మాట్లాడుతూ పార్లమెంట్‌లో భద్రత కల్పించాలని ప్రతిపక్షాలు మాట్లాడుతుండగా కేంద్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నియంత్రృత్వంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధానమంత్రి మోడీగాని, హోం మంత్రి అమిత్ షా గాని పార్లమెంట్ భద్రతపై నోరు మెదపకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే సాగదీస్తే రాజకీయంగా వైసిపి ప్రభుత్వం పతనం ఖాయమని, అధికారాన్ని పళ్ళెంలో పెట్టి ప్రతిపక్షాలను అప్పగించడమేనని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హెచ్చరించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తరహాలోనే రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణచివేసే చర్యలు చేపడుతూ ముందుకు సాగుతోందని విమర్శించారు. అంగన్‌వాడీల సమ్మె ప్రారంభమై 26 రోజులు తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్మా చట్టం గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ బెదిరింపులకు దిగుతూ ఎస్మా ప్రయోగించడానికి సిద్దపడిందన్నారు. తొలుత అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలకొట్టారని, తర్వాత సచివాలయ సిబ్బందితో నడపాలని చూసారన్నారు.




ఏలూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బివి.రాఘవులు

# సర్ ఆర్థర్ కాటన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## - కామన్ వెల్త్ సెక్రటరీ పెట్రీషియా స్కాట్లాండ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 10, (ప్రభాతవార్త):** డెల్టా రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్‌ను నేటి యువ ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకుని ఉన్నత ఆలోచనలు గల ఇంజనీర్లుగా ఎదగాలని కామన్‌వెల్త్ నేషనల్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్లాండ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజీ, కాటన్ మ్యూజియంను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజానగరం గైట్ కళాశాలలో బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కేవిపీ సత్యనారాయణ రాజు చైతన్యరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెట్రీషియా స్కాట్లా ండ్‌కు గైట్ కళాశాల నుంచి సర్ ఆర్థర్ కాటన్ ఇన్నోవేషన్ అవార్డు 2023ను చైర్మన్ చైతన్యరాజు గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె శశి కిరణ్ వర్మ అందజేశారు. అనంతరం ఆమె మాటా ్లడుతూ కామన్‌వెల్త్ నేషనల్‌లో 30 సంవత్సరాల లోపు యువకులు అధికంగా ఉన్నారని, మాకు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని చెప్పారు. యువత దక్షతతో కేంద్రీకృతమైన ఆలోచనలు నైపుణ్యంతో కష్టించి పనిచేస్తే ప్రస్తుతం ఎదుర్కొంటున్న భవిష్యత్తులో ఎదురయ్యే అనేక జటిల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యువత పాజిటివ్ ఆలోచనలతో ముందుకు పయనించాలని కోరారు. కామన్‌వెల్త్ నేషన్స్ 2023-24 సంవత్సరంలో కామన్‌వెల్త్ యువత సంవత్సరంగా పరిగణించిందని చెప్పారు. ప్రతీ ఒక్కరిలోనూ విలువలు నైపుణ్యాలు ఉండాలని కోరారు. చైతన్య విద్యా సంస్థల ద్వారా ప్రతీ ఏటా 100 కామన్‌వెల్త్ స్కాలర్‌షిప్ ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు గైట్ మానిటరింగ్ డైరెక్టర్ కె శశి కిరణ్ వర్మ సమావేశంలో ప్రకటించారు. దీనిద్వారా కామన్‌వెల్త్‌లోని

56 దేశాలకు చెందిన తెలివైన విద్యార్థులు చైతన్య విద్యా సంస్థలలో విద్య అభ్యసించ వచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాటన్ మేనకోడలు కామన్‌వెల్త్ సెక్రటరీ మైకేల్ గ్రేస్, ఎస్‌జి ఆఫీసు అధికారులు, ప్రొఫెసర్ ప్రజాపతి సునీల్ చంద్రరామ్, సాల్మన్ డార్విన్, మేఘాలయ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి సంపత్‌కుమార్, బెంగళూరు క్రిస్టియన్ యూనవర్సిటీ ప్రొఫెసర్ సాజీ వర్గీస్, వైఎస్ మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు

**ఇంద్రకీలాద్రి, జనవరి 10, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దర్శించుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటాలు కూడా వారితో దుర్గమ్మను దర్శించుకున్నారు. కేంద్ర సీనియర్ డిప్యూటి ఎలక్షన్ కమీషనర్స్ అనూప్ చంద్రపాండే, అరుణ్‌గాయల్ లు దుర్గమ్మ దర్శనానికి ఆలయానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న విఐపిలు :**

దుర్గమ్మను బుధవారం రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, గుడివాడ ఎమ్మెల్యే కొడాలినాని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం స్వామీజి అనుగ్రహభాషణం చేశారు.



కేంద్ర ఎలక్షన్ కమిషన్ అధికారులకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- దుర్గమ్మ సేవలో కృష్ణధర్మ పరిరక్షణ సమితి :**

దుర్గమ్మ ఆలయంలో బుధవారం పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన దేవదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ మరియు 650 మంది హరిదాసులు సనాతన హిందూ ధర్మ ప్రచారం చేస్తూ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ చేసుకుని రాగా, వారికి స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ ఆలయానికి విరాళం:**

దుర్గమ్మ ఆలయంలో నిత్యం జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష, శివాలయ పునఃనిర్మాణాభివృద్ధి పనుల నిమిత్తం రు.1లక్ష, గోశాలకు రు.1లక్ష విరాళంగా విజయవాడకు చెందిన నిమ్మగడ్డ రాజేంద్ర, రూపలతలు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు

# రెండు సీట్లకు పట్టుబడుతున్న పరిటాల కుటుంబం

## రాప్తాడు, ధర్మవరం స్థానాలపై కన్ను - ధర్మవరం స్థానంఎవరికి దక్కేనో?



**అనంతపురం, జనవరి 10, ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు శాసన సభ స్థానంతో పాటు ధర్మవరం శాసన సభస్థానాన్ని కూడా మాజీమంత్రి పరిటాల సునీత కుటుంబీకులు సీట్లు దక్కించుకోవాలని గట్టిగా సన్నాహాలు చేస్తున్నారు. రాప్తాడు నుండి మాజీమంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఉండి యువనాయకుడు పరిటాలశ్రీరామ్‌లు టిడిపి టికెట్ దక్కించుకొని వచ్చే ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఉవ్విళ్ళూరుతున్నారు. ఆ రెండు స్థానాల్లో సీట్లు దక్కించుకునేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. రాప్తాడు స్థానంతో పాటు ధర్మవరం స్థానానికి కూడా పరిటాల కుటుంబానికి తెలుగుదేశం అధిష్టానం సీట్లు కేటాయిస్తుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే తెలుగుదేశం జనసేనతో పొత్తు పెట్టుకుంది. బిజెపితో పొత్తు ఉంటుందా? లేదా? అన్నది ఇంకా తెలియరావడం లేదు. పొత్తుల్లో భాగంగా ధర్మవరం స్థానాన్ని జనసేన లేదా బిజెపికి ఏమైనా కేటాయిస్తారా? ఆ పార్టీలకు కోస్తా జిల్లాల్లో ఇచ్చి ధర్మవరాన్ని తెలుగుదేశం అభ్యర్థే బరిలో ఉంటారా? అన్నది సస్పెన్స్‌గా ఉంది. తెలుగుదేశం అభ్యర్థే ధర్మవరం స్థానం నుండి బరిలోకి దించాలనుకుంటే ప్రస్తుతం ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు సీటు ఇస్తారా? లేక ధర్మవరం మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు ఇస్తారా? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. రాప్తాడు శాసన సభ స్థానం నుండి 2014 ఎన్నికల్లో తెలుగుదేశం తరఫున మాజీమంత్రి పరిటాల సునీత వైసిపి అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై గెలుపొంది, టిడిపి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేసింది. 2019 ఎన్నికల్లో రాప్తాడు స్థానం నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన పరిటాల శ్రీరామ్‌పై విజయం సాధించి సంచలనం సృష్టించారు. పరిటాల కుటుంబాన్ని ఓడించడంతో వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా అవకాశం వస్తుందని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆశించినా ఫలితం దక్కలేదు. ఈ నేపథ్యంలో 2019 ఎన్నికల్లో ధర్మవరం శాసన సభ స్థానంలో వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతిలో టిడిపి అభ్యర్థి గోనుగుంట్ల సూర్యనారాయణ ఓటమి పాలయ్యారు. ఎన్నికలు పూర్తయినా కొద్ది కాలానికి కొందరు టిడిపిలో ఉన్న సుజాన చౌదరి, సి.ఎం.రామేష్ లాంటి ముఖ్యులు బిజెపిలో చేరారు. వైసిపి ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందనే కారణంతో వారుఅప్పట్లో టిడిపి నుండి బిజెపిలోకి వెళ్ళినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# దేశాభివృద్ధే జై మహాభారత్ పార్టీ లక్ష్యం : అధ్యక్షుడు అనంతవిష్ణు

**విజయవాడ(గన్నవరం), జనవరి 10, ప్రభాతవార్త :** దేశాభివృద్ధే లక్ష్యంగా జైమహాభారత్‌పార్టీ పనిచేస్తుందని ఆపార్టీ వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు భగవాన్ అనంతవిష్ణు తెలిపారు. విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియాసమావేశంలో తమపార్టీ లక్ష్యాలను ఆయన వివరించారు. దేశంలో బిజెపి. కాంగ్రెస్‌లు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శించారు. ప్రజలసంక్షేమం దేశాభివృద్ధి లక్ష్యంగా తమపార్టీ ముందుకు వెళుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో దేశంలోని అన్ని యంపి స్థానాలకు తమ పార్టీ పోటీచేస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లోనూ 25 పార్లమెంట్ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాల్లోనూ తమపార్టీ పోటీచేస్తుందన్నారు. తమపార్టీ అధికారంలోకి వస్తే దేశంలో మద్యపాననిషేధం విదిస్తామని, అర్హులైన పేదమహిళలకు 100 గజాల ఇంటిస్థలం ఉచితంగా ఇస్తామని తెలిపారు. మహిళలకు పావలావడ్డీకి రుణాలు ఇవ్వటంతోపాటు, రాయితీపై సోలార్ స్టవ్‌లు అందిస్తామని హామీ ఇచ్చారు. దేశం మొత్తం ఉచితవిద్యను అమలు చేసి, విద్యార్థులందరికీ ఉపకారవేతనాలు ఇస్తామని, రోగులకు ఉచితంగా మందులు అందచేస్తామని హామీల వర్షం కురిపించారు. అవినీతి రహిత దేశంగా మన దేశాన్ని మారుస్తామని ప్రకటించారు.

# జగన్ ఓ అప్పుల అప్పారావు

## టిడిపి అధినేత చంద్రబాబు

**విజయనగరం, జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** సైకో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. రాష్ట్ర ప్రజలను జగన్ రాతియుగం వైపు నడిపిస్తున్నాడని నిప్పులు చెరిగారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే స్వర్ణయుగం వస్తుందన్నారు. బుధవారం బొబ్బిలిలో జరిగిన రా...కదలిరా...కార్యక్రమంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనను దుయ్యబట్టారు. జగన్ రాతియుగం పాలన కావాలా... లేక స్వర్ణయుగం పాలన కావాలా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. రా కదలిరా.. సభలను చూసి తాడేపల్లి పిల్లి భయపడుతోందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వాన్ని రద్దుల ప్రభుత్వంగా చంద్రబాబు అభివర్ణించారు. జగన్ అధికారంలోకి వచ్చాక తొమ్మిదిసార్లు కరెంటు చార్జీలను పెంచారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్‌ను తెస్తానన్న జగన్ ఆ ఊసే ఎత్తడం లేదని, డీఎస్సీ మాటే ఎత్తడం లేదని విమర్శించారు. మద్య నిషేధం తెస్తానని చెప్పి రోజుకో రకం మందు తెస్తూ మందుబాబుల రక్తం జలగలా పీలుస్తున్నాడని జగన్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే యువగళం ద్వారా యువతను ఆదుకుంటామని, 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా వర్క్ ఫ్రమ్ అవకాశం కూడా కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోయాక జగన్ పారిపోతాడని అపహాస్యం చేశారు. ఉత్తరా ంధ్రాకి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని ఆయన ఈ సభ ద్వారా హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు 40 వేల కోట్లు కొట్టేశారని చంద్రబాబు ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే భూ రక్షణ తెస్తామని హామీ ఇచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, గిరిజన యూనివర్సిటీ, భావనపాడు ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తి కాలేదని డబ్బులకి కక్కుర్తి పడుతూ జాప్యం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. విశాఖను క్రైం క్యాపిటల్‌గా, గంజాయి క్యాపిటల్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల పేరుతో అసలు రాజధానే లేకుండా చేశారని జగన్ మీద నిప్పులు చెరిగారు. జగన్ సినిమా అయిపోయిందని అపహాస్యం చేశారు. జగన్ ఓడిపోతే రాష్ట్రం గెలుస్తుందని, రాష్ట్రం గెలవాలా లేక సైకో జగన్ గెలవాలో తేల్చుకోవాలని ఆయన ఈ సభ ద్వారా పిలుపునిచ్చారు. ఓడిపోతాననే భయంతోనే జగన్ ఎమ్మెల్యేలను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాడని ఆక్షేపించారు. రాష్ట్రంలో జరుగుతున్న దొంగనోట్ల విషయంలో ఎన్నికల కమిషన్ అధికారులే ఆశ్చర్యపోయారన్నారు.



# తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో జెసి పవన్‌రెడ్డి భేటీ

**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** .రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారిగా మాజీ ఎంపి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి రేవంత్‌రెడ్డిని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి రావలసిన నీటి వాటాల గురించి రాయలసీమ జిల్లాల్లో ఐటి రంగ అభివృద్ధికి సంబంధించి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కుంటుపడిందని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇరు రాష్ట్రాలు సమన్వయంతో అభివృద్ధి చెందనున్నాయని ఆయన తెలిపారు.

# ఎన్నికల వేళ జిల్లాలో కీలక మార్పులు

**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం మున్సిపాలిటీ కమిషనర్, జడ్పి సిఈఓలుగా ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అనంతపురం మున్సిపల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి మేఘస్వరూప్, అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓగా ఐఏఎస్ అధికారి నదియాదేవిని నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో జిల్లా పరిషత్‌కు, మున్సిపల్‌కార్పోరేషన్‌కు ఐఏఎస్ అధికారులను నియమించడం చర్చనీయాంశంగా మారింది.

# 20వేలు లంచం తీసుకుంటు ఎసిబికి పట్టుబడ్డ విఆర్ఒ,విఆర్ఎ



**యర్రగొండపాలెం, జనవరి 10, ప్రభాతవార్త** పొలం మ్యూటేషన్, పట్టాదారు పాస్ పుస్తకంలో ఉన్న తప్పులు సరిదిద్దటానికి యర్రగొండపాలెం మండలంలోని గంగపాలెం వీఆర్వో కుమార్‌నాయక్, గురిజేపల్లి వీఆర్ఏ షేక్.జానిబాష, వారి అనుచరుడు చింతలచెరువు వెంకటేశ్వరరెడ్డి రైతు నుంచి రూ. 20వేలు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. బుధవారం యర్రగొండపాలెం తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన ఈ సంఘటనపై ఎసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ త్రిపురాంతకం మండలంలోని రామసముద్రంకు చెందిన నాగిరెడ్డి నాగిరెడ్డి అనే రైతు యర్రగొండపాలెం మండలంలోని రామచంద్రాపురం ఇలాకాలో తన తల్లి పేరుతో ఉన్న 1.45 ఎకరాల పొలాన్ని తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆ పొలానికి సంబంధించిన మ్యూటేషన్, పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నప్పటికి అందులో ఉన్న తప్పులను సరిదిద్దటానికి అర్జీ పెట్టుకున్నాడని ఆయన తెలిపారు. అందుకు వీఆర్వో కుమార్‌నాయక్ రూ.25వేలు లంచం అడిగి రూ.20వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడని, రైతు నాగిరెడ్డి లంచం ఇవ్వటానికి ఇష్టపడక.. ఈనెల 1వ తేదిన ఏసీబి అధికారులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు తమ 6వ తేదిన యర్రగొండపాలెం వచ్చి విచారించామని రైతు ఇచ్చిన ఫిర్యాదు సరయినదని నిర్ధారించుకొని బుధవారం దాడులు చేశామని ఏసిబి అధికారులు తెలిపారు. వీఆర్వో నేరుగా డబ్బులు తీసుకోకుండా వీఆర్ఏకు చెప్పాడని, వీఆర్ఏ వెంటఉండే చింతలచెరువు వెంకటేశ్వరరెడ్డికి నాగిరెడ్డి నుంచి డబ్బులు తీసుకోవాలని చెప్పాడంతో..అతను డబ్బులు తీసుకుంటున్న సమయంలో దాడులు జరపడం జరిగిందన్నారు. పశ్చిమ ప్రకాశంలో అవినీతికి పాల్పడేవారిపై 14400నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదుచేయాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో సీఐలు ఎన్ఎస్ఎస్ అపర్ణ, సీహెచ్ శేషు, ఎస్సై జెబిఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎపిలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి తుది గడువు పొడిగింపు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన దరఖాస్తుల సమర్పణకు తుది గడువును పొడిగించారు.అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని దరఖాస్తు గడువు వారం రోజుల పాటు పంచినట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ ప్రకటించింది.అభ్యర్థులు జనవరి17వ తేది అర్ధరాత్రి 11,59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేసింది.ఫిబ్రవరి 25న జరిగే ప్రిలిమినరీ పరీక్ష తేదిలో మాత్రం ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది.గ్రూప్ 2 పోస్టులకు దరఖాస్తు చేసేటప్పుడు సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి.వాటిని సరిచేయాలని అభ్యర్థులు ఏపీపీఎస్సీకి విజ్ఞప్తి చేస్తూ వచ్చారు.ఈ క్రమంలో వాటిని సరిచేసిన ఏపీపీఎస్సీ అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు గడువును పెంచింది.గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్రంలో మొత్తం 897 పోస్టుల భర్తీకి గ్రూప్-2లో నోటిఫికేషన్ విడుదల చేసారు.ఇందులో 331 ఎగ్జిక్యూటివ్, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి.డిసెంబరు21 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించడం ప్రారంభించారు. వాస్తవానికి నోటిఫికేషన్‌ను అనుసరించి తుది గడువు నేడు ముగియవలసి వుంది.అభ్యర్థులకు దరఖాస్తుల సమర్పణలో సాంకేతికంగా సమస్యలు తలెత్తిన నేపథ్యంలో తుది గడువును ఈ నెల 17 వరకు పెంచారు.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ప్రారంభించకుండా ఎందుకు అడ్డుకున్నారు?

## - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆక్రోశం



**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** స్వాతంత్ర్య సమరయోధుడు, రాయలసీమకు చెందిన ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని అనంతపురం నగరంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించకుండా అధికారులు అడ్డుకోవడాన్ని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తప్పు పట్టారు. దేశం కోసం మన కోసం పోరాడినందుకు ఉయ్యాల వాడ నరసింహారెడ్డిని కర్నూల్‌లోని కొండారెడ్డి బురుజు వద్ద ఉ రి తీశారు. బ్రిటీష్ వాళ్లకు ప్రాణాలకు ఎదురొడ్డి పోరాడిన తెలుగు వీరుడుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి గుర్తింపు ఉ ందని అలాంటి వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుటే అధికారులు అడ్డుకోవడం ఏంటని ఆయన ఆక్రోశం వెలిబుచ్చారు. అనంతపురంలోని కోవూరు నగర్‌లో తన స్వగృహంలో పాత్రికేయులతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించి ప్రత్యేక విందు ఈ కార్యక్రమంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహం గురించి ప్రస్తావించారు. అనంతపురంలో గనుల శాఖ కార్యాలయం వైపు వెళ్తూ ఆర్ట్స్ కాలేజీ వద్ద ఓ విగ్రహానికి తొడిగినదానికి గమనించి వివరాలు తెలుసుకుంటే ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహం ప్రారంభం మధ్యలో ఆగిపోయిందని తెలిసిందన్నారు. పర్మిషన్ లేదనే కారణంతోనే విగ్రహం ఏర్పాటును నిలుపుదల చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. తాను ఒక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మాట్లాడలేదని, స్వాతంత్ర్య సమయంలో బ్రిటీష్ వాళ్లతో పోరాడి ఉయ్యాల వాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన వ్యక్తి అన్నారు. అలాంటి గుర్తింపు ఉన్న ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏదో అనుమతులు లేవని కారణంతో ప్రారంభోత్సవం చేయకుండా అడ్డుకున్నారని, పచ్చ గుడ్డ కప్పి మిన్నకుండె పోయారని జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిబ్బంది కృషితోనే రైల్వే డివిజన్ అభివృద్ధి

## రైల్వే వారోత్సవాల్లో డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, జనవరి 10 ప్రభాతవార్త** దక్షిణ మ ధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ అభివృద్ధిలో అంకిత భావంతో పనిచేసే సిబ్బంది కృషి అత్యుత్తమ పనితీరుకు నిదర్శనమని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ ప్రశంసించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ 68వ రైల్వే వారోత్సవ వేడుకలు బుధవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం నూతన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన డివిజన్ పరిధిలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న సుధీర్‌కుమార్, ఆర్.రామస్వామి, బి.రెడ్డినాయక్ అధికారులతోపాటు ఆయా విభాగాల్లో పనిచేస్తున్న మరో 47 మంది రైల్వే సిబ్బందికి ఉత్తమ రైల్ సేవ పురస్కారాలను, డిఆర్ఎం వ్యక్తిగత అవార్డులను అందజేశారు. విభాగాల వారీగా డిఆర్ఎం అవార్డులకు ఎ ంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అకౌంట్స్ విభాగంలో-02, కమర్షియల్-03, విద్యుత్ నిర్వహణ-02, విద్యుత్ పవర్ ట్రాక్షన్-03, విద్యుత్ టిఆర్‌డి వింగ్-02, ఇంజినీరింగ్-06, జనరల్ బ్రాంచి-02, మెకానికల్ సి అండ్ డబులు్య-02, మెకానికల్-డీజిల్ షెడ్ గుంతకల్లు-02, గుత్తి-02, మెడికల్-02, మెకానికల్ పర్యవరణం, గృహ సంరక్షణ-01, ఆపరేటింగ్-05, పర్సనల్-03, ఎస్ అం డ్ టి-05, సేఫ్టీ-02, సెక్యూరిటీ-02, క్రీడలు, సాంస్కృతిక-01 చొప్పున మొత్తం 18 విభాగాలలో 47 మంది సిబ్బందికి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో రైల్వే అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ సుధాకర్, సిఎంఎస్ డాక్టర్‌ప్రభావతి గజలక్ష్మి, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సోమశేఖర్‌నాయుడు, శ్రావణ్‌కుమార్, అక్కిరెడ్డి, గంగరాజు, సుధర్శన్‌రెడ్డి, వీరయ్య, మంగాచార్యులు, ఆర్.నాగేశ్వరరావు, శృతల్ బన్సల్, టి.మురళీకృష్ణ, అనిల్‌కుమార్, వైపి సింగ్, చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ..



2022-23 ఆర్థిక సంవత్సరంలో రైల్వే జోన్‌లోనే ముఖ్యమైన డివిజన్‌గా కొత్త మైలురాళ్లను సాధించి, వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పిందని పేర్కొంటూ డివిజన్‌సాధజంచిన పురోగతిని వివరిస్తూ.. గుంతకల్ డివిజన్‌కు సంబంధించి స్టేషన్ పరిశుభ్రతకుగాను జీఎం షీల్డ్ ఉత్తమ డీజిల్/ఎలక్ట్రిక్ లోకో షెడ్(జాయింట్‌గా) ట్రాక్ యంత్రాల ఉత్తమ వినియోగంకుగాను (జాయింట్‌గా) ఉత్తమ ట్రాక్ షీల్డ్ (జాయింట్‌గా), ఉత్తమంగా నిర్వహించబడే సుదూర రైలు, ఉత్తమంగా నిర్వహించబడే ఏఆర్‌టి షీల్డ్‌లను గుంతకల్లు డివిజన్ ఎంపిక కావడం, రైల్వే వారోత్సవాల సందర్భంగా గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న సీనియర్ డిఇఇ/ట్రాక్షన్‌గా పనిచేస్తున్న కె.సుదర్శన్‌రెడ్డితోపాటు మరో పది మంది జనరల్ మేనేజర్ అవార్డులకు ఎంపిక కావడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంధన శక్తి పొదుపు సంరక్షణ అవార్డులను గుంతకల్లు డివిజన్‌కైవసం చేసుకోవడం ఆనందదాయకమన్నారు.

# డిఎస్సీ నిర్వహించాలని విద్యార్ధి, యువజనసంఘాల ఆందోళన

## సిఎం కార్యాలయ ముట్టడికి ప్రయత్నించిన నాయకులు అరెస్ట్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీని వెంటనే నిర్వహించాలని విద్యార్ధి.,యువజన సంఘాలు పిలుపు మేరకు నిరుద్యోగ ఉపాధ్యాయులు నిర్వహించ తలపెట్టిను చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి” కార్యక్రమ ఉద్రిక్తతకు దారి తీసింది.సీఎం జగన్ కార్యాలయ ముట్టడికి తరలి వెళ్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు,కార్యకర్తలను పోలీసులు అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు.వారందరిని సమీప పోలీసు స్టేషన్లుకు తరలించారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విజయవాడ రాఘవయ్య పార్కు నుంచి తాడేపల్లికి వెళ్ళాలని తొలుత నిరుద్యోగులు నిర్ణయించారు.ముందస్తు సమాచారం ఉన్న పోలీసులు భారీ అక్కడ మోహరించారు.దాంతో ఆందోళన కారులు బెంచి సర్కిల్ నుంచి సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రదర్శనగా బయలుదేరారు.వారిని నేతాజీ వంతెన దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. నిరుద్యోగులు పోలీసు చర్యలను ప్రతిఘటించారు.పోలీసులతో వాగ్వాదంకు దిగారు.ఒక దశలో పోలీసులను తోసుకుని



ఆందోళన చేస్తున్న విద్యార్ధియువజన సంఘాల నాయకులను బలవంతంగా వాహనాల్లో తరలిస్తున్న పోలీసులు

ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించారు.వారిని పోలీసులు బలవంతంగా ఈడ్చుకుని వెళ్ళి వాహనాల్లో ఎక్కించారు.వారందరిని తీవ్ర ప్రతిఘటన నడుమ సమీప పోలీసు స్టేషన్లుకు తరలించారు.. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఉండగా వాటిని భర్తీ చేయడంలో గత నాలుగున్నర ఏళ్ళగా ప్రభుత్వం తాత్సర్యం చేసిందని విద్యార్ధి,యువజన సంఘాల నాయకులు ఆరోపించారు..న్యాయమైన డిమాండ్‌పై తాము ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం ఇందుకు తగిన రీతిలో మూల్యం చెల్లిస్తోందని వారు హెచ్చరించారు.

# గంజాయి చాక్లెట్లు పట్టివేత -ప్రభుత్వ పాఠశాల పరిధిలో కలకలం..ముగ్గురి అరెస్ట్

**కొత్తూర్, జనవరి 10, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల పరిధిలో గంజాయి చాక్లెట్లు విక్రయం కలకలం సృష్టిస్తోంది. కొత్తూర్ పురపాలిక కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ప్రవర్తనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంగోర్ నాయక్ అనుమా నాస్పద మార్పును గమనించి సమస్య తీవ్రత దృష్ట్యా జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సమస్యపై దృష్టి సారించి నిఘా పెట్టిన ఎస్‌వోటి పోలీసులు కొత్తూర్‌లోని కిరాణాషాపుల్లో, డబ్బాలలో చాక్లెట్లు విక్రయం జరుగుతుందన్న విశ్వసనీయమైన పూర్తి సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో చార్మినార్ గోల్డ్ పేరిట పసుపు, బంగారు వర్ణంలో గల సుమారు 8కేజీల గం జాయి చాక్లెట్ ప్యాకెట్లు పట్టుబడ్డాయి. చాక్లెట్లను విక్రయిస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గంజాయితో తయారు చేసిన మత్తు చాక్లెట్లను విక్రయిస్తున్న ముఠాను కొత్తూర్ పోలీసులు రట్టు చేశారు. వారి నుంచి 8కేజీల గంజాయి చాక్లెట్లు, మూడు సెల్‌పోన్లు స్వాదీనం చేసుకుని ముగ్గురిని రిమాండ్‌కు తరలిచారు. కొత్తూర్ సీఐ నరసిం హ్మారావు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న సంతోష్ కిరాణా అండ్ జనరల్ స్టోర్‌లో విక్రయించడానికి సిద్ధంగా ఉన్న 8కేజీల మత్తు చాక్లెట్లను మూడు సెల్ పోన్లు స్వాదీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే ఒడిశాకు చెందిన వీరేంద్ర బెహార, సోమనాథ్ బెహార, సురిజ్యమిని సాహూ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వారు ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఆలోచనతో వారి సొంత రాష్ట్రంలోని జైపూర్ జిల్లా కొరియన్ తాసిల్‌లోని మంగళపూర్ గ్రామం నుంచి గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను రూ.9లకు తెచ్చి రూ.25కు కొత్తూర్‌లో విక్రయించాలని నిర్ణయించుకుని తమ కార్యచరణను అమల్లో పెట్టి మత్తుమందుల విక్రయాన్ని ప్రారంభించారు.




# అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు భారత్ రెడీ

## ఐసిసి టెస్టు ర్యాంకుల్లో స్టార్ క్రికెటర్ల జోరు

**దుబాయి:** ఐసిసి టెస్టు ర్యాంకుల్లో భారత స్టార్ ఆటగాళ్లు విరాట్‌కోహ్లి, రోహిత్‌శర్మలు దూసుకొచ్చారు. కేప్‌టౌన్‌లో సఫారీలను ఆటాడేసుకున్న బౌలర్లు జస్‌ప్రీత్‌బుమ్రా, సిరాజ్‌లు కూడా మెరుగైన స్థానాలు సాధించారు. గతవారం విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లి రెండేళ్ల తర్వాత టాప్ పదిలోకి వచ్చాడు. ఇపుడు మరో మూడు ర్యాంకులను మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో కొనసాగాడు. కేప్‌టౌన్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 46 పరుగులుచేసాడు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ చాలా రోజుల తర్వాత టాప్ పదిస్థానాల్లోకి వచ్చాడు. నాలుగు స్థానాలు ఎగబాకి పదోర్యాంకుకు చేరాడు. ఇదే టెస్టులో సెంచరీ సాధించిన ఐడెన్ మార్‌క్రమ్ ఏకంగా తొమ్మిదిస్థానాలు ఎగబాకి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటింగ్‌లో కేన్ విలియమ్స్ 864 పాయింట్లుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో భారత ఆటగాళ్ల హవా కొనసాగిస్తున్నారు. టాప్ పదిలో ముగ్గురు టీమిండియా పేసర్లు ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ 863 పాయింట్లుతో అగ్రస్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికాపై అదరగొట్టిన జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం మెరుగుపడి నాలుగోర్యాంక్‌సాధించాడు. రవీంద్ర జడేజా ఒకస్థానం కిందకువెళ్లి ఐదోర్యాంకులో ఉన్నాడు. రెండో టెస్టులో అదరగొట్టిన సిరాజ్ ఏకంగా 13 స్థానాలు మెరుగుపడి 17వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 434 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ 341 పాయింట్లతో తొలిరెండుస్థానాల్లో ఉన్నాడు.

## నేడు మొహాలిలో తొలి టి20 మ్యాచ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనను విజయంతోముగించిన టీమిండియా స్వదేశంలో మరో పోరుకు సిద్ధం అయింది. ఆఫ్ఘనిస్తాన్‌తో గురువారం ప్రారంభం అవుతున్న మూడు టి20ల సిరీస్‌తో టీమిండియా పట్టుసాధించేలక్ష్యంతో ఉంది. మొహాలి వేదికగా జరిగే తొలి టి20తో ఈ సిరీస్‌ప్రారంభం అవుతుంది. ఈఏడాదిజూన్‌లో జరిగే టి20 ప్రపంచకప్ 2024 ముందు టీమిండియా ఆడుతున్న ఏకైక టి20 సిరీస్ ఇదే కావడంతో అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వన్డేప్రపంచకప్ నేపథ్యంలోనే 14నెలలుగా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉన్న రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లి, ఈసీరిస్‌తో టి20 ఫార్మాట్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నారు. అయితే తొలి టి20కి కోహ్లి దూరం అయ్యాడు. 16 మందితో కూడి జట్టును సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. కెఎల్‌రాహుల్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి రెస్ట్ ఇచ్చారు. గాయాలబారినపడిన సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్ పాండ్యా, రుతురాజ్‌గైక్వాడ్, మహ్మద్‌షమీలు ఈసిరీస్‌కు ఎంపికకాలేదు. మానసిక సమస్యలతో బ్రేక్‌తీసుకున్న ఇషాన్‌కిషన్‌కు కూడా ఈసిరీస్‌కు ఛాన్స్‌రాలేదు. ఆతనిప్లేస్‌లో సంజుశాంసన్‌ను తీసుకున్నారు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు బరిలోకి వస్తారు. గిల్‌కు బదులు యశస్వికే ఛాన్స్ ఇచ్చారు. ఇక శుభ్‌మన్ గిల్ ఫస్ట్‌డౌన్‌లో బానయటింగ్‌కు వస్తాడు. ఆతనికి తిలక్‌వర్మనుంచి పోటీ ఉంది. ఇద్దరిలో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు. వికెట్‌కీపర్‌గా సంజూ శాంసన్ బరిలోకి వస్తుంటే ఆరోస్థానంలో రింకూసింగ్, ఏడోప్లేస్‌లో ఆల్‌రౌండర్‌శివమ్‌దూబేలు వస్తున్నారు.

స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌పటేల్; స్పెషలిస్టు స్పినర్ కుల్దీప్‌యాదవ్‌లు ఉన్నారు. పేసర్లుగా అర్ష్‌దీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లకు ఛాన్స్ వచినచంది. శుబ్‌మన్‌గిల్, తిలక్‌వర్మకు ప్రాధాన్యత ఇస్తే యశస్వితోపాటు శివమ్‌దూబే బెంచ్‌కేపరిమితం అవుతాడు. భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లి, తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేశ్‌శర్మ, సంజూశాంసన్, శివమ్‌దూబే, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, రవిబిష్ణోయ్, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లుంటారు.





## అఫ్ఘాన్‌తో తొలి టి20కి కింగ్ కోహ్లి దూరం

**ముంబయి:** టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లి తన ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు. ఆఫ్ఘనిస్థాన్‌తోజరిగే తొలి టి20కి ఆతడు దూరం అవుతున్నాడని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ చెప్పాడు. టి20 ప్రపంచకప్ 2022 తర్వాత పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా తరపున కోహ్లి ఒక్క మ్యాచ్‌కూడా ఆడలేదు. ఆ టోర్నిలో భారత్ సెమీస్‌లోనే నిష్క్రమించిన నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మతో కలిసి టి20 జట్టుకు దూరంగా ఉన్నాడు. ఐపిఎల్‌తో టి20ల్లో టచ్‌లోనే ఉన్నా టీమిండియా తరపున సిరీస్ ఆడలేదు. కోహ్లి ప్లేస్‌లో యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్ వంటి ఐపిఎల్ ఆటగాళ్లు అరంగేట్రంచేసారు. టి20 ప్రపంచకప్ జట్టులో చేరే లక్షనయంగా ముందుకు సాగుతున్నారు. స్వదేశంలో ఆఫ్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కు ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండానయ, నంబర్‌వన్ బానయటర్ సూర్యకుమార్ యాదవ్ గాయాలకారణంగా దూరం కావడంతో సెలక్టర్లు రోహిత్ కోహ్లితోచర్చలుజరిపారు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రంగంలోకి దిగి వీరిద్దరి పునరాగమనానికి ఒప్పించాడు. అందుకు తగినట్లుగానే ఆఫ్ఘన్‌తో సిరీస్‌కు ప్రకటించిన జట్టులో రోహిత్, కోహ్లిపేర్లుకనిపించాయి. వీరి రీ ఎంట్రీని కొందరు సమర్థిస్తుంటే మరికొందరు విమర్శిస్తున్నారు. గురువారం నుంచి ఈ సిరీస్ మొదలవుతోంది. అయితే వ్యక్తిగత కారణాలతో కోహ్లి తొలిమ్యాచ్‌కు దూరం అవుతున్నట్లు తేలింది. చివరి రెండు టి20లకు అందుబాటులోకి వస్తాడని తెలిపాడు. రోహిత్‌శర్మ మాత్రం ఆదినుంచే ఈసిరీస్‌లో భాగస్వామి అవుతాడని ద్రవిడ్‌వెల్లడించాడు.

## ఆటలోనే పోటీ.. శత్రువులం కాదు..

### -ఆసీస్ కెప్టెన్ ఆలీసా హీలీ



**మెల్‌బోర్న్:** భారత్‌లో ఆస్ట్రేలియా మహిళాజట్టుపరనయటన ముగిసింది. ఏకైక టెస్టులో టీమిండియా విజయం సాధిస్తే వన్డేలు, టి20లత సిరీస్‌లను ఆసీస్‌కైవసంచేసుకంది. కంగారూల జట్టుమూడో టి20మ్యాచ్‌లో గెలిచి సిరీస్ దకినకంచుకున్నది. ఈక్రమంలోనే కెప్టెన్ ఆలీసా హీలీ భారత మహిళల క్రికెట్‌జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌పై ఆసక్తికరంగా మాట్లాడింది. మైదానంలో తనపై హర్మన్‌ప్రీత్ విసిరిన బంతిపై మీడియా ప్రశ్నలకు హీలీ సన్పదిస్తూక్రికెట్ అంటే పోటీ ఉండే గేమ్. మైదానంలో మా ఇద్దరిపాత్రలువేరు. మాదేశాలు గెలిపించేందుకు కెప్టెన్లుగా మేం చేయాల్సింది చేస్తాం. ఇదంతా అకనకడివరకే. మైదానం వెలుపలికి వచ్చామంటే మా మధ్య ఏమీ ఉండదు. అందరూ అనుకుంటున్నట్లు మేం శతృవులం కాదని నవ్వుతూ జవాబిచ్చింది. మూడు టి20ల సిరీస్‌లో భాగంగా చివరిమ్యాచ్‌లో భారత్‌పై ఏడు వికెట్ల తేడాతో ఆసీస్ విజయం సాధించింది. టెస్టులో బ్యాటింగ్‌చేస్తున్న హీలీని రనౌట్‌చేసే లక్ష్యంతో హర్మన్‌ప్రీత్ బంతిని విసిరింది. బంతి హీలీ తలను తాకుటుండగా ఆమె బ్యాట్‌తో అడ్డుకుంది. దీనితో హీలీని ఔట్‌గా పరిగణించాలని హర్మన్ అప్పీలుచేసింది. ఫీల్డ్ అంపైర్ తిరసనకరించారు. ఈ తీరుతో హర్మన్, హీలీలమధ్య శతృత్వం ఉన్నట్లు వార్తలు వచ్చేసాయి.

## ఉప్పల్ స్టేడియంలో బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుక

**న్యూఢిల్లీ:** బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుకలను ఈసారి హైదరాబాద్‌లో ఏర్పా టుచేస్తోంది. ఈనెల 23న హైదరాబాద్‌లో ఈ వేడుక నిర్వహించాలని బిసిసిఐ కౌన్సిల్ నిర్ణయించింది. టీమిండియాతోపాటు ఇంగ్లండ్ జట్టు ఆటగాళ్లు కూడా వస్తారు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఈనెల 25నుంచి ఉప్పల్‌వేదికగా భారత్ ఇంగ్లండ్‌మధ్య తొలిటెస్టు జరుగుతుంది. అవార్డుల వేడుక సమయానికి ఇంగ్లండ్ ఆటగాళ్లు హైదరాబాద్‌లోనే ఉంటారు. అందుకే వారినికూడా ఆహ్వానిస్తున్నారు. బోర్డు కార్యదర్శిజైషా అపెక్స్ కౌన్సిల్ సభ్యులకు లేఖలు రాసారు. ఈప్రతిష్టాత్మక కార్యక్రమం దేశంలోని అత్యుత్తమ క్రికెటర్ల విజయాలను గుర్తించి వారిని గౌరవించే వేదిక. బిసిసిఐ వార్షిక అవార్డులు మాకు ఎప్పటికీ ప్రత్యేకస్థానమే. అద్భుతమైన క్రికెట్‌పట్ల శ్రేష్ఠత, అంకితభావం, అభిరుచికి ప్రతీకగా నిలుస్తాయి. క్రికెట్ హీరోలను అందించడంలో మీరుచేసిన సహకారానికి ధన్యవాదాలు అని జైషా పేర్కొంటూ అవార్డుల వేడుక అంశాన్ని బహిరంగపరిచారు.

## నేపాల్‌క్రికెటర్‌కు ఎనిమిదేళ్ల జైలు



**ఖాట్మండు:** మైనర్‌పై అత్యాచారం కేసులో నేపాల్ జాతీయ క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ సందీప్ లామిచానేకు ఎనిమిదేళ్ల జైలుశిక్ష పడింది. ఈ కేసులో ఆతడిని గత డిసెంబరులో దోషిగా తేల్చిన ఖాట్మండు జిల్లాకోర్టు తీర్పు వెలువరించింది. 2022 ఆగస్టులో ఖాట్మండులోని ఒక హోటల్‌లో సందీప్ తనపై అత్యాచారంచేసాడని ఓమైనర్ బాలికకోర్టును ఆశ్రయించింది. దీనితోపోలీసులు ఆతడిపై కేసులునమోదుచేసారు. అరెస్టు అయిన సందీప్ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తాజాగా ఎనిమిదేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పింది. లెగ్‌స్పిన్నర్ లామిచానే నేపాల్‌జాతీయ జట్టులోస్టార్‌క్రికెటర్‌గా ఎదిగాడు. కెప్టెన్‌గా బాధ్యతలునిర్వహించాడు. మైనర్‌పై అత్యాచార ఆరోపణలు రావడంతో ఆతడిపై నేపాల్‌క్రికెట్ అసోసియేషన్ సస్పెండ్‌చేసింది. ఆతడు మొత్తం 51 వన్డేలు ఆడి 112 వికెట్లు, 52 టి20ల్లో 98 వికెట్లు తీసాడు. ఐపిఎల్‌లో ఆడిన తొలి నేపాలి క్రికెటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2018, 2019లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడి 13 వికెట్లు తీసాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14